అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 30-12-2023

సంపుటి : 9 | సంచిక : 359 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల: 6.50

ఖర్చుకు సాగుకు

పొంతనలేదు..

97 వేల ఎకరాల ఆయకట్టుకు రూ.లక్ష కోట్లు

వివరాలు 3లో..

- మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం

"కమీషన్ల కోసం ప్రాణహిత చేవెళ్లకు పాతరేశారు. తిరిగి ఆ ప్రాజెక్టును తుమ్మిడి హట్టి వద్ద నిర్మిస్తాం. నిపుణుల కమిటీ అభిప్రాయాలను తీసుకుంటాం. గత ప్రభుత్వం నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. అధికారులూ తప్పులు చేశారు. ఎంతటి వారినైనా వదిలిపెట్టబోం. క్యాబినెట్‌లో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటాం"

- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



మేడిగడ్డ ఓ మేడిపండు..

అన్నారం సుందిళ్లదీ అదే దారి

- రాష్ట్రానికి మోయలేని భారంగా మారిన వైనం
- కాళేశ్వరం ప్రాజెక్టులో 50 వేల కోట్ల అవినీతి

వివరాలు 3లో..

మత ఉద్రిక్తత సృష్టించేందుకే

రాజకీయ ప్రాజెక్టుగా రామ మందిర ప్రారంభోత్సవం

- ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగి తీరుపై ఏచూరి
- కేంద్రం తీరు రాజ్యాంగానికి, లౌకికవాద స్ఫూర్తికి, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని వ్యాఖ్య



తిరువనంతపురం : యూపీలోని అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తప్పుబట్టారు. మత ఉద్రిక్తతను సృష్టించేందుకే రామ మందిర ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు రాజకీయ కార్యక్రమంగా మార్చారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం మోహరించటం ద్వారా కేంద్రం రాజ్యాంగానికి, లౌకికవాద స్ఫూర్తికి, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని తెలిపారు. "మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే, రామమందిర ప్రారంభోత్సవాన్ని ప్రధాని, యూపీ ముఖ్యమంత్రి చేయాలనుకుంటే, ఇందుకు మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగిస్తే.. దానర్థం రాష్ట్రాన్ని ఒక నిర్దిష్ట మతంతో గుర్తిస్తున్నారు. అది భారత రాజ్యాంగానికి, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం" అని ఆయన అన్నారు.

కేరళలోని కాసర్‌గోడ్‌లో గల చెంగాల గ్రామ పంచాయతీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలస్తీనా సంఘీభావ సభను ప్రారంభించిన అనంతరం ఏచూరి మాట్లాడారు. వచ్చే ఏడాది ...3లో

బొగ్గు బ్లాకుల వేలంపై ఏం చేశారు?

బయ్యారం స్టీల్‌ప్లాంట్ ఏమైంది...

- నైనీబ్లాక్ ఉత్పత్తి ఆలస్యం ఎందుకు? : మంత్రి 'భట్టి' ప్రశ్నలకు సింగరేణి అధికారులు ఉక్కిరిబిక్కిరి
- సింగరేణి వ్యవహారాలపై ప్రజల్లో అనేక అనుమానాలు
- సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను నిలుపుదల చేయడానికి ఏం చర్యలు తీసుకున్నారు? రాష్ట్ర విభజన చట్టంలోని బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాల్ని గుర్తించారా? సింగరేణికి కేటాయించిన ఒడిస్సా నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? అంటూ వరుస ప్రశ్నలతో ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఉక్కిరి బిక్కిరి చేశారు. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, సూటిగా చెప్పాలనీ, తప్పించుకునే పద్ధతి వద్దని హితవు పలికారు. సింగరేణి వ్యవహారాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయనీ, వాటన్నింటినీ నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని



స్పష్టం చేశారు. శుక్రవారంనాడాయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కాలరీస్‌లోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో పూర్తిస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌పై ...13లో



ప్రజా పాలనలో రెండో రోజు 8,12,862 దరఖాస్తులు

సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మొత్తం 8,12,862 దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీతో కలుపుకుని 4,89,000 అందాయని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి 3,23,862 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. రెండో రోజు కార్యక్రమ నిర్వహణపై ఆమె జిల్లా కలెక్టర్లతో శుక్రవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదటి రోజు ప్రజా సదస్సులలో ఎదురైన సమస్యలను పునరావృత్తం కాకుండా అధికారులు ...5లో

శ్వేతపత్రాలు, న్యాయ విచారణలు స్వాగతిస్తున్నాం

హామీలు అమలు చేయలేకనే కాంగ్రెస్ ప్రభుత్వ డ్రామాలు : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శ్వేతపత్రాలు, న్యాయ విచారణలను స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణంలో గల బీఆర్ఎస్ఎల్పీలో మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ఆయనతో పాటు ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ..ఇచ్చిన హామీలకు నిధులు సమీకరించలేక కాంగ్రెస్ నేతలు డ్రామాలాడుతున్నారని ...3లో





నేడు 80 బస్సులకు పచ్చజెండా

మార్చి నాటికి 1,050 కొత్త బస్సులు

- టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)లో రూ.400 కోట్ల వ్యయంతో 1,050 కొత్త డీజిల్ బస్సుల్ని ప్రవేశపెట్టనున్నట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వీటిలో 400 ఎక్స్‌ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరీ స్లీపర్ కమ్ సీటర్, 56 ఏసీ రాజధాని బస్సులు ఉన్నాయని వివరించారు. వాటితో పాటు హైదరాబాద్ నగరంలో 540, జిల్లాలకు 500 ఎలక్ట్రిక్ బస్సులను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 'మహాలక్ష్మి' మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకంలో భాగంగా రద్దీ పెరిగిందనీ, కొత్త బస్సుల రాకతో దాన్ని నియంత్రించగలుగుతామని అభిప్రాయపడ్డారు. దీనిలో భాగంగానే శనివారం ఉదయం 10 గంటలకు 80 డీజిల్ కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతున్నామనీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నెక్లెస్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీటిని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ బస్సుల్లో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరీ స్లీపర్ కమ్ సీటర్(నాన్ ఏసీ) బస్సులు ఉన్నాయని వివరించారు.

హైదరాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి ఐదో ర్యాంకు 13లో..


7.85 లక్షల మందికిపైగా పాస్ పోర్టులు

సబ్సిడీలకు తూట్లు...

కేటాయింపుల్లో కత్తెరింపులు దశాబ్దపు కనిష్టానికి వ్యయాలు

- మూలధన పెట్టుబడులకు ప్రాధాన్యత
- బీజేపీ పాలనలో సామాన్యులకు ఎగనామం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమానికి తూట్లు పొడుస్తోంది. సంక్షేమ పథకాలకు కేటాయింపులు, వ్యయాలను భారీగా తగ్గిస్తూ వస్తోంది. మరోవైపు ఇతర మూలధన పెట్టుబడులకు మాత్రం విపరీత ప్రాధాన్యతను ఇస్తోంది. గత 20 ఏండ్ల బడ్జెట్‌ను విశ్లేషిస్తే.. మోడీ ప్రభుత్వ హయాంలోని 10 సంవత్సరాల కాలంలో మొత్తం ప్రభుత్వ వ్యయంలో వాస్తవ మూలధన వ్యయం యొక్క వాటా చరిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు సబ్సిడీల వాటా దశాబ్దపు కనిష్టానికి పడిపోయింది. వ్యయాల్లో యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ), బీజేపీ ప్రభుత్వాల వ్యయాల్లో స్పష్టమైన తేడా కనబడుతోంది. మోడీ ప్రభుత్వ హయాంలో సబ్సిడీల వ్యయాలు పదేండ్ల కనిష్టానికి పడిపోగా.. మూలధన వ్యయాలు నూతన గరిష్ట స్థాయిలకు చేరాయని యూనియన్ బడ్జెట్ డాక్యుమెంట్ల ఆధారంగా ది ప్రింట్ ఓ కథనం ప్రచురించింది. ప్రభుత్వ వ్యయంలో మూలధన వ్యయం అనేది భవనాలు, రోడ్లు, వంతెనలు మొదలైన స్థిర ఆస్తులను సృష్టించటం, స్వాధీనం చేసుకోవటంపై ప్రభుత్వం చేసే ఖర్చు. మౌలిక వసతులు, ఇన్నోవేషన్, భవనాలు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, జాతీయ రహదారులు, రైల్వేలు, రక్షణ తదితర ఎంపిక చేసిన మంత్రిత్వ శాఖలకు మూలధన వ్యయాలను అమాంతం పెంచింది.




మరోవైపు సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసింది. గ్యాస్, పెట్రోల్, విద్యుత్, ఎరువులపై ఇచ్చే సబ్సిడీలకు మంగళం పాడగా.. అనేక సంక్షేమ కార్యక్రమాలకు కోతలు పెట్టింది. అదే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సబ్సిడీలు, సంక్షేమానికి రెట్టింపు కేటాయింపులు జరిగాయి.

యూపీఏతో పోల్చితే అంతా రివర్స్..

కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పాలనను నిందిస్తూ ఎప్పుడూ ...13లో

కోవిడ్‌లో రూ. 40 వేల కోట్ల స్కామ్

యడ్యూరప్పపై బీజేపీ ఎమ్మెల్యే ఆరోపణలు



బెంగళూరు : కోవిడ్ మహమ్మారి సమయంలో వైరస్‌ను ఎదుర్కొనే పేరుతో అప్పటి ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప రూ. 40 వేల కోట్ల స్కామ్‌కు పాల్పడ్డారని బీజేపీకే చెందిన ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ తాజాగా ఆరోపించారు. ' కోవిడ్ సమయంలో ఎన్ని వేల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందో మీకు తెలుసా.? కోవిడ్ పేరు చెప్పి రూ 40 వేల కోట్లు కొల్లగొట్టారు' అని యత్నాల్ శుక్రవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. 'రూ. 45 ఖరీదు ఉండే మాస్కును కోవిడ్ సమయంలో రూ.485 ఖరీదుతో అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసింది' అని విజయపుర నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ఎన్నికైన యత్నాల్ ఆరోపించారు. అలాగే, బెంగళూరులో 10 వేల పడకలతో ఆస్పత్రి ఏర్పాటు చేశామని అప్పటి బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ పడకలు (బెడ్లు) అన్ని అద్దెకు తీసుకొన్నవే. ఒక పడకను అద్దెకు ...13లో

డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై ఉక్కుపాదం...

ఈ ఏడాది పండుగలు, ఎన్నికల నిర్వహణ ప్రశాంతం

- గతేడాదితో పోలిస్తే 9 శాతం పెరిగిన నేరాలు
- 18 శాతం పెరిగిన సైబర్ నేరాలు
- మహిళలపై నేరాల్లో 5.19 శాతం పెరుగుదల : 2023 వార్షిక నేర నివేదిక విడుదల చేసిన డీజీపీ రవిగుప్తా

వివరాలు 5లో..



ఇంటర్ పరీక్షల ఫీజు గడువు 3 వరకు పొడిగింపు

రూ.2,500 ఆలస్య రుసుంతో చెల్లింపునకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు హాజరయ్యేందుకు ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.2,500 ఆలస్య రుసుంతో వచ్చేనెల మూడో తేదీ వరకు ఫీజు చెల్లింపునకు అవకాశముందని తెలిపారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను



నిర్వహిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె ...13లో

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, హైదరాబాద్ సర్కిల్ తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా హాస్పిటల్ ప్రెమిసెస్,
కింగ్ కోఠి, హైదరాబాద్-500 001. ఫోన్: 040-35174292

షార్ట్ టెండర్ నోటీసు నెం.18/ఎస్ఇ/టిఎస్ఎంఎస్ఐడిసి/హెచ్‌వైడి సర్కిల్/2023-24/ తేది:29-12-2023
దిగువ పేర్కొన్న "ఎస్‌హెచ్‌ఎస్ఆర్‌సి ఎస్టాబ్లిష్‌మెంట్ కోల్డ్ చైన్ బిల్డింగ్ 2వ అంతస్తు, కోటి, హైదరాబాద్" పనిని ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నాం. ఇతర పూర్తి వివరాల కోసం దయచేసి www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.
సం/-
DIPR R.O.No.9029-PP/CL/ADVT/1/2023-24, Dt:29.12.2023 సూపరింటెండింగ్ ఇంజనీర్

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

ఏదైతే, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొన్నట్లుగా వారి సంబంధిత పేరుకు ఎదురుగా పేర్కొన్న మొత్తాలను వర్తించు రేట్లతో దానిపై వడ్డీతోపాటు, చెల్లించు తేది మరియు/లేదా రియలైజేషన్ వరకు వర్తించబడు తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

క్ర. సం.	రుణ ఖాతా నెం./సెల్లింగ్ బ్యాంక్ పేరు/ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు	మొత్తం బాకీపడినవి (రూ.లో)/ బకాయి తేది	స్వాధీనతా తేది & రకం
1	SHLHHYDE0001229 / శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ శ్రీ.రామారావు పిల్లి/ శ్రీ.అంజలి పిల్లి	02-05-2023 & రూ॥ 54,60,324/- 30-04-2023 నాటికి	26-12-2023 & లాంఛనప్రాయ స్వాధీనతా
అస్తుల యొక్క వివరణ: మల్లంపేట్ గ్రామం మరియు గ్రామపంచాయతీ, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వద్దగల 1872 చ.అ.ల (మొదటి మరియు రెండవ అంతస్తుల) నిర్మితమైన ప్లింత్ ఏరియాతో సర్వే నెం.173, (పట్టేదార్ పాస్‌బుక్ సర్వే నెం.173/8/A/AA/E/U/UU), సర్వే నెం.175 (పట్టేదార్ పాస్‌బుక్ సర్వే నెం.175/A/AA/E/U/UU), సర్వే నెం.176 (పట్టేదార్ పాస్‌బుక్ సర్వే నెం.176/A/AA/E/U/UU) & సర్వే నెం.181 (పట్టేదార్ పాస్‌బుక్ సర్వే నెం.181/6/A/AA/E/U/UU)లోని 360చ.గ.లకుగాను 172చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.160/పార్ట్ (ఈస్టర్న్ పార్ట్)లని అసంపూర్తి ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.159, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.161 & 162, పడమర: ప్లాట్ నెం.160 (వెస్టర్న్ పార్ట్).			
2	H400HHL0227745 / H400HLT0237166 / బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిహెచ్ఎఫ్ఎల్)/ శ్రీ.గోగుల వీర వెంకట క్రిష్ణ	18-11-2021 & రూ॥ 33,34,817.68/- 18-11-2021 నాటికి	26-12-2023 & లాంఛనప్రాయ స్వాధీనతా
అస్తుల యొక్క వివరణ: నిజాంపేట్ గ్రామం & గ్రామపంచాయతీ, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.లు 184(పి), 185(పి), 186, 188 & 189, ప్లాట్ నెం.1& 2పై నిర్మిస్తున్న "కంఫోర్ట్ ప్లాటినం"గా తెలిసిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లో 557.0చ.గ.లకుగాను 24.0చ.ల విస్తీర్ణపు స్థలం [illegible]			
3	H400HHL0243663 / H400HLT0253244 / బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిహెచ్ఎఫ్ఎల్)/ [illegible]	19-11-2021 & రూ॥ 31,87,716.72/- 19-11-2021 నాటికి	26-12-2023 & లాంఛనప్రాయ స్వాధీనతా
అస్తుల యొక్క వివరణ: [illegible]			

[illegible]

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 30-12-2023 అసెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
Arcil
రిజిస్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: +91 2266581300. www.arcil.co.in
బ్రాంచి చిరునామా: ప్లాట్‌నెం.207, భువన టవర్స్, మంజు థియేటర్ ప్రక్కన, ప్యాట్నీ, సికింద్రాబాద్- 500003. తెలంగాణ. CIN-U65999MH2002PLC134884
Tel: 040-66028010/11/12/13/14, Mob: 9642490456.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్", సి54& సి55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ ఆఫీసు: 102, మొదటి అంతస్తు, మందనా టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-16.

(రూల్ 8(1))స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను దిగువ వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీత లను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత దిగువ కాలమ్ (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన ఆస్తులను **స్వాధీనంలోకి తీసుకున్నారు.**
ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కాలమ్ (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ& ఇతర చార్జీలతోసహా కాలమ్(డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుటచే సెక్యూర్డు అసెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు & చిరునామా & రుణ ఖాతా నెంబరు [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బకాయి ఉన్న మొత్తం [D]	స్వాధీనత తేది [E]
1	రుణ ఖాతా నెం. X0HEHYD00002507859 & X0HEHYD00003347109 :- శ్రీనివాస్ కొత్తపల్లి (దరఖాస్తుదారు), ఇంటి నెం.1-8-215/38/ఎ, పిజి రోడ్డు, లాల్‌బహదూర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500003. అర్పిత కొత్తపల్లి(సహ-దరఖాస్తుదారు) ఇంటి నెం.1-8-215/38/ఎ, పిజి రోడ్డు, లాల్‌బహదూర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- ఎస్-500003.దిమ్మ పాన్ ప్యాలెస్ (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.1-8-57, ప్రెండర్‌ఘాస్ట్ రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500003.	09-10-2023	09-10-2023 నాటికి రూ. 1,42,50,016/- మరియు దానిపై వడ్డీ.	28-12-2023

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి నెం.1: ఆస్తికి సంబంధించి రెండో అంతస్తు మరియు మూడో అంతస్తు, ఇంటి నెం.1-8-215/38/బి, ప్లాట్ నెం.2 యొక్క భాగం, బంగ్లా నెం.142 యొక్క భాగం, దీని యొక్క ప్లింత్ ఏరియా 1724.84చ.అ.స్థలం యొక్క విస్తీర్ణం 77.78చ.గ. మొత్తం విస్తీర్ణం 155.55చ.గ. ప్రెండర్‌ఘాస్ట్ రోడ్డు, సికింద్రాబాద్, మరియు హద్దులు: ఉత్తరం:30'వెడల్పు రోడ్డు, దక్షిణం:ఇంటి నెం.1-18-215/39, తూర్పు:ప్లాట్ నెం.3, పడమర: ప్లాట్ నెం.1 ఆస్తి నెం.2: షెడ్యూల్-ఎ యొక్క ఆస్తి: ఆస్తికి సంబంధించి ముల్గి నెం.2 తూర్పు భాగం నుంచి (మున్సిపల్ నెం.1-8-57/1)(గ్రౌండ్ ఫ్లోర్ బహుళఅంతస్తుల భవనం కోష్లి కోకల అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నెం.1-8-57/1, ప్లాట్ నెం.54, నిర్మిత విస్తీర్ణం 563.93చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 15చ.గ. ప్రెండర్‌ఘాస్ట్ రోడ్డు, సికింద్రాబాద్, మరియు హద్దులు: ఉత్తరం:పియాల్, పార్కింగ్ స్థలం మరియు ప్రెండర్‌ఘాస్ట్ రోడ్డు, దక్షిణం: అంతర్గత మార్గం, తూర్పు: ఇతర ముల్గి నెం.1(మున్సిపల్ నెం.1-8-57), శ్రీ కె.నాగరాజుకు కేటాయించబడింది, పడమర: ముల్గి నెం.3, శ్రీ సుధాకర్‌కు చెందిన కోష్లి కోకల అపార్ట్‌మెంట్.
షెడ్యూల్-బి ఆస్తి: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, కోకల అపార్ట్‌మెంట్, నిర్మిత విస్తీర్ణం 1620చ.అ. కామన్ ఏరియాస్ కలుపుకొని గ్యారేజ్ నెం.101, స్టిల్ట్ ఫ్లోర్ 100చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 50చ.గ. మొత్తం విస్తీర్ణం 807చ.గ (ప్రెమిసెస్ యొక్క మున్సిపల్ నెం.1-8-57, ప్లాట్ నెం.54, జవహర్ నగర్ కాలనీ, ప్రెండర్‌ఘాస్ట్ రోడ్డు, సికింద్రాబాద్ మరియు హద్దులు: ఉత్తరం: ప్రెండర్‌ఘాస్ట్ రోడ్డు, దక్షిణం: పొరుగువారి యొక్క ప్లాట్ నెం.53, తూర్పు:30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.102.

తేది:30-12-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఇ-వేలం ప్రకటన

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా వరద నీటి ద్వారా దెబ్బతిన్న డిస్పోజ్ చేయబడిన భిన్న వేరియంట్లతో ఉన్న 24 న్యూ మారుతీ కార్లను (పేపర్ లేకుండా) "ఎక్కడ ఎలా ఉందో అదే విధంగా" విధానం ద్వారా ఇ-వేలం ద్వారా విక్రయం నిర్వహించేందుకు అవసరమైన దరఖాస్తులను పొందాల్సిందిగా మెసర్స్ ఆదర్శ ఆటోమొబైల్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. [illegible]
www.thesalvagebids.com [illegible]
[illegible] 91 8510801000, 9306911655, 91 7015209970
ద సాల్వేజ్ బిడ్స్, 273, [illegible] ఢిల్లీ-110009

నిమ్స్‌కు ఐపీసీ ప్రశంస

- ఔషధ భద్రత కృషికి సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్ ప్రదానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పలు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంటున్న ప్రతిష్టాత్మక నిమ్స్ ఆస్పత్రి మరోసారి ప్రశంసలందుకుంది. నిమ్స్ క్లినికల్ ఫార్మకాలజీ అండ్ థెరప్యూటిక్స్ విభాగంలో ఉన్న అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ మానిటరింగ్ సెంటర్ సేవలను ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ) ప్రశంసించింది. నేషనల్ కో-ఆర్డినేషన్ సెంటర్-ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిమ్స్‌లో నిర్వహిస్తున్న ప్రాంతీయ శిక్షణా కేంద్రం ఔషధ భద్రతకు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని పేర్కొంది. క్లినికల్ ఫార్మకాలజీ అండ్ థెరప్యూటిక్స్ విభాగాధిపతి, డాక్టర్ పి.ఉషా రాణి నాయకత్వంలో ఔషధ భద్రతను ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలకుగాను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన ఐపీసీ "సర్టిఫికెట్ ఆఫ్ అప్రిషియేషన్"ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. బీరప్ప ఈ విజయానికి, కోఆర్డినేటర్ డాక్టర్ పి.ఉషా రాణి, డిప్యూటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం పద్మజ, ఆ విభాగం అధ్యాపకులు, రెసిడెంట్ డాక్టర్లను అభినందించారు. ఔషధ భద్రతపై ప్రజలకు, రోగులకు అవగాహనా కార్యక్రమాలను, ఆరోగ్య సిబ్బందికి విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

సర్టిఫికేట్ ప్రదానం సందర్భంగా శుక్రవారం నిమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా ఆఫీసర్ ఇన్ ఛార్జి డాక్టర్ జై ప్రకాష్ అధ్యక్షత వహించారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్ సీఓ)కు చెందిన డాక్టర్ సోమనాథ్ బసు తదితరులు పాల్గొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దేశ నలుమూలల నుంచి వైద్యులు, ఫార్మాకోవిజిలెన్స్ అసోసియేట్స్, ఫార్మా పరిశ్రమ నిపుణులు, డ్రగ్ రెగ్యులేటరీ అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సీఈఆర్టీలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎల్‌సీజీటీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యా, పరిశోధన శిక్షణా మండలి (ఎస్‌సీఈఆర్టీ)లో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసి వారిని వెంటనే రిలీవ్ చేయాలని లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్‌సీజీటీఏ) డిమాండ్ చేసింది. ఈమేరకు విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడోజు వీరాచారి, సలహాదారుడు సానా సురేందర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. డైట్ కాలేజీలు, డీఈవో కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దు చేసి వారి పాఠశాలలకు పంపించాలని సూచించారు. కోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులందరినీ జిల్లా పరిషత్ స్కూళ్ల నుంచి రీప్యాట్రియేషన్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా (ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022) పేరు పొందినది, కంపెనీల చట్టం, 2013 క్రింద కంపెనీగా రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు ఆర్‌బిఐతో కూడా రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవల్2), భవనం నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జనరల్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **28 డిసెంబర్, 2023** తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) **సొకర్ కాకర్ల విజయ్ చౌదరి, తండ్రి సొకర్ శ్రీనివాస్ రావు,** వయస్సు సుమారు 55 సం॥లు, వృత్తి: విజయ్ ఎంటర్‌ప్రైజెస్, ఆఫీస్ ఆఫ్ ది ఇ.నెం.4-10-44/5/ఎ/1, జెబీనగర్, అత్తాపూర్, హైదరాబాద్ జిల్లా.-500048, ఫోన్: 9495527939. 2) **సొకర్ కాకర్ల లలిత, భర్త సొకర్ కాకర్ల విజయచౌదరి,** వయస్సు సుమారు 43 సం॥లు, వృత్తి: విజయ్ ఎంటర్‌ప్రైజెస్, ఆఫీస్ ఆఫ్ ది [illegible] ......రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు	రూ.1,24,99,944/- (రూపాయలు ఒకకోటి ఇరవైనాలుగు లక్షల [illegible])
AMRPTTF1803300001- [illegible]	

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, **ఎస్ఎఫ్ఎల్** యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత **ఎస్ఎఫ్ఎల్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: అత్తాపూర్, రంగారెడ్డి సం/- అధీకృత అధికారి,
తేది: 28-12-2023 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2) బిల్డింగ్ నం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచేసుకొని **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్** అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనమైన, మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము అనేక పర్యాయాలు ఆర్థిక సహాయంవారు పొందారని సూచించాము, రుణగ్రహీతలు/ హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ& అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టిగావింపబడినారు. అందుకుగాను **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలతో అనుసరించి ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారును కోరబడినది.
రుణగ్రహీతల వారి యొక్క గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి కాని అవి వారికి బట్వాడా కానందున, దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించగలరు.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది
1	1) **కిరణ్ కుమారి పెద్దమల్లు, తండ్రి చంద్ర శేఖర్ రెడ్డి,** వయస్సు సుమారు 51 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఆఫీస్ అఫ్‌ది: మెసర్స్ శ్రీ సాయి అలోకితా హ్యాండ్లూమ్స్, ప్లాట్ నెం. 29 &30, షాప్ నెం.2, శ్రీనివాస నగర్, రత్నగిరి, నిజాంపేట్, హైదరాబాద్. నివాసం: ప్లాట్.నెం.104, బి-బ్లాక్, శ్రీ లక్ష్మి గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500090, ఫోన్: 9247218033. 2వ చిరునామా: 46, డాలర్ హిల్స్, జెఎన్‌టియు ఎదురుగా, ప్రగతి నగర్, నిజాంపేట్, కె.వి.రంగారెడ్డి-500090. 3వ చిరునామా: పెద్దకూడల గ్రామం, లింగాల మండలం, యస్.ఆర్.జిల్లా-516396. 2) **పెద్దమల్లు చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి సాంబశివ రెడ్డి,** వయస్సు సుమారు 52 సం॥లు, నివాసం: ప్లాట్.నెం.104, బి-బ్లాక్, శ్రీ లక్ష్మి గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500090, ఫోన్: 9581243489. 2వ చిరునామా: 46, డాలర్ హిల్స్, జెఎన్‌టియు ఎదురుగా, ప్రగతి నగర్, నిజాంపేట్, కె.వి.రంగారెడ్డి-500090. 3వ చిరునామా: పెద్దకూడల గ్రామం, లింగాల మండలం, యస్.ఆర్.జిల్లా-516396. 3) **పెద్దమల్లు గాయత్రి తండ్రి చంద్ర శేఖర్ రెడ్డి** వయస్సు సుమారు 25 సం॥లు, నివాసం: ప్లాట్.నెం.104, బి-బ్లాక్, శ్రీ లక్ష్మి గ్రాండ్ అపార్ట్‌మెంట్లు, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500090, ఫోన్:8977722266. 2వ చిరునామా: 46, డాలర్ హిల్స్, జెఎన్‌టియు ఎదురుగా, ప్రగతి నగర్, నిజాంపేట్, కె.వి.రంగారెడ్డి-500090. 2వ చిరునామా: పెద్దకూడల గ్రామం, లింగాల మండలం, యస్.ఆర్.జిల్లా-516396. **అలాగే ఇక్కడ: పెద్దమల్లు గాయత్రి తండ్రి చంద్ర శేఖర్ రెడ్డి,** ప్లాట్ నెం.33, 267 చ.గజాలు, ప్లాట్ నెం.34, 267 చ.గజాలు, ప్లాట్ నెం.35, 400 చ.గజాలు, ప్లాట్ నెం.36, 400 చ.గజాలు, ప్లాట్ నెం.37, 267చ.గ.లు, ప్లాట్ నెం.38, 267 చ.గజాలు, ఆ విధంగా దావూద్‌గూడ హామ్లెట్, ఫులిమామిడి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కందుకూరు మండల్, రంగారెడ్డి జిల్లా వద్దగల ఆదిమోత L.P.No.01/LO/HMDA/Plg/SHZ/2011, తేది.18.01.2011 ఆధారంగా సర్వే నెం.93/2ఇ, 93/2/ఎఫ్, 93/2/సి, 93/2/సి, 93/2/హెచ్ మరియు 93/2/డిహెచ్‌లోని 1868 చ.గ.లు లేదా 1561.64 చ.మీ.లకు సమానమైన పూర్తి విస్తీర్ణం. **రేణుబాబు పాములపాటి తండ్రి శివయ్య,** వయస్సు సుమారు 41 సం॥లు, నివాసం: ప్లాట్ నెం.410, డి-బ్లాక్, వెర్టెక్స్ ప్లెసెంట్, బృంధావన్ కాలనీ, హైదర్‌నగర్, తిరుమలగిరి, హైదరాబాద్-500072, ఫోన్: 7207820727. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టపరమైన వారసులు	08-02-2020 రుణ మొత్తాలు: రూ. 25,00,000/-	15-12-2023 బకాయి మొత్తాలు: Rs.49,50,857/-

SECU5TF1706150008- స్థిరాస్తి యొక్క వివరణ-267 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.33, 267 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.34, 400చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.35, 400చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.36, 267చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.37, 267చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.38 ఆ విధంగా దావూద్‌గూడ హామ్లెట్, ఫులిమామిడి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కందుకూరు మండల్, రంగారెడ్డి జిల్లా వద్దగల ఆదిమోత L.P.No.01/LO/HMDA/Plg/SHZ/2011, తేది.18.01.2011 ఆధారంగా సర్వే నెం.93/2ఇ, 93/2/ఎఫ్, 93/2/సి, 93/2/సి, 93/2/హెచ్ మరియు 93/2/డిహెచ్‌లోని 1868 చ.గ.లు లేదా 1561.64 చ.మీ.లకు సమానమైన పూర్తి విస్తీర్ణం. సరిహద్దులు దిగువ విధంగా కలవు: ఉత్తరం: ప్లాట్ నెం.32& 39, దక్షిణం: ప్రతిపాదిత 40 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్రతిపాదిత 40 వెడల్పు రోడ్డు, పడమర: ప్రతిపాదిత 40 వెడల్పు రోడ్డు.

పై చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించున తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారులు యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతో సెక్యూర్డ్ అసెట్ పై ఈ ప్రకటన తేది యొక్క 60 రోజులు ముగిసిన తరువాత ఏదైతే తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, నోటీసు పై పేర్కొన్న అటువంటి సెక్యూర్డ్ అసెట్స్ ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా రుణగ్రహీత బదిలీచేయలేరు.

తేది: 29-12-2023, ప్రదేశం: కూకట్‌పల్లి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2) బిల్డింగ్ నం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచేసుకొని **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్** అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనమైన, మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము అనేక పర్యాయాలు ఆర్థిక సహాయంవారు పొందారని సూచించాము, రుణగ్రహీతలు/ హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ& అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టిగావింపబడినారు. అందుకుగాను **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలలో అనుసరించి ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారును కోరబడినది.
రుణగ్రహీతల వారి యొక్క గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి కాని అవి వారికి బట్వాడా కానందున, దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించగలరు.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది
1	1) **శేఖర్ గౌడ్ పెదిరిపాటి, తండ్రి బాల కిష్టయ్య,** సుమారు 52 సం॥లు, వృత్తి: మేనేజింగ్ డైరెక్టర్, ఆఫీస్ ఆఫ్ ది: ఫ్లాట్ నెం.ఎస్2 2వ అంతస్తు, విజయ ప్రియా అపార్ట్‌మెంట్స్, ప్రియా కాలనీ, సాయి బాబా ఆలయం ఎదురుగా ,గుడిమల్కాపూర్, మెహదీపట్నం, హైదరాబాద్-500028, నివాసం: 3-105/1, ప్లాట్ నెం.16, సాయి ఎన్‌క్లేవ్, తండుపల్లి, శంషాబాద్, హైదరాబాద్-509325, ఫోన్: 7842577909 ,8099449909. 2) **పెదిరిపాటి సరిత భర్త శేఖర్ గౌడ్,** వయస్సు సుమారు 39 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం.3-105/1 ప్లాట్ నెం.16, సాయి ఎన్‌క్లేవ్, తండుపల్లి, శంషాబాద్, హైదరాబాద్-509325, ఫోన్: 8309667348. 3) **వై.అంజయ్య, తండ్రి తెలియదు,** వయసు మేజర్, నివాసం:ఇ.నెం.1-129, బొల్లారెడ్డి గ్రామం, శంషాబాద్, హైదరాబాద్-501218, ఫోన్: 9052555409. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టపరమైన వారసులు	13-10-2012 రుణ మొత్తాలు: రూ. 20,00,000/-	19-12-2023 బకాయి మొత్తాలు: Rs.1,27,60,160/-

SECU5TF09270001- స్థిరాస్తి యొక్క వివరణ-సాయి ఎన్‌క్లేవ్, కొండపల్లిగ్రామపంచాయతీ & గ్రామ సరిహద్దు, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, [illegible]

పై చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించున తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారులు యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతో సెక్యూర్డ్ అసెట్ పై ఈ ప్రకటన తేది యొక్క 60 రోజులు ముగిసిన తరువాత ఏదైతే తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, నోటీసు పై పేర్కొన్న అటువంటి సెక్యూర్డ్ అసెట్స్ ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా రుణగ్రహీత బదిలీచేయలేరు.

తేది: 29-12-2023, ప్రదేశం: శంషాబాద్ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2) బిల్డింగ్ నం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచేసుకొని **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్** అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనమైన, మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము అనేక పర్యాయాలు ఆర్థిక సహాయంవారు పొందారని సూచించాము, రుణగ్రహీతలు/ హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ& అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టిగావింపబడినారు. అందుకుగాను **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలతో అనుసరించి ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారును కోరబడినది.
రుణగ్రహీతల వారి యొక్క గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి కాని అవి వారికి బట్వాడా కానందున, దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించగలరు.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది
1	1) **శోభా రాణి వడుకల భర్త రమేష్,** వయస్సు సుమారు 51 సం॥లు, వృత్తి: వ్యాపారం, మెసర్స్ శోభా ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ నెం.537, భూపేష్ గుప్తా నగర్, హస్తినాపురం, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500079, నివాసం: ఇ.నెం.1-7-152/ఓ/5/సి, ప్లాట్.నం.30, న్యూ గంజ్, కొత్తచెరువురోడ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా-509001, ఫోన్ :9959312303. రెండవ చిరునామా: ప్లాట్ నెం.8, హెచ్.నెం.8-3-96/5/8, శ్రీ రమణ కాలనీ, ఫేజ్-1, రాజీవ్ శెట్టి నగర్, కర్మన్‌ఘాట్, కె.వి.రంగా రెడ్డి జిల్లా-500079. 2) **వాడుకుల రమేష్ తండ్రి బుచ్చయ్య,** వయస్సు సుమారు 56 సం॥లు, వృత్తి: ఉద్యోగి, ఆఫీస్ ఆఫ్‌ది: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మేడిపల్లి, నివాసం: ఇ.నెం.2-41, హనుమాన్ దేవాలయం దగ్గర, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా-507158. నివాసం: ఇ.నెం.1-7-152/ఓ/5/సి, ప్లాట్.నం.30, న్యూ గంజ్, కొత్తచెరువురోడ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా-509001, ఫోన్:7036188597, 8328674121. 2వ చిరునామా: ప్లాట్ నెం.8, ఇ.నం.8-3-96/5/8, శ్రీ రమణ కాలనీ, ఫేజ్-1, రాజీవ్ శెట్టి నగర్, కర్మన్‌ఘాట్, కె.వి.రంగా రెడ్డి జిల్లా-500079. 3) **కె మోహన్ రాజా తండ్రి బస్వ రాజు,** వయస్సు సుమారు 44 సం॥లు, వృత్తి: వ్యాపారం, మెసర్స్ జంబో వాటర్ సర్వీసింగ్ యూనిట్, ఇ.నెం.1-7-152/ఓ/5/సి, ప్లాట్.నం.30, న్యూ గంజ్, కొత్తచెరువురోడ్, మహబూబ్ నగర్ టౌన్ &జిల్లా-509001, నివాసం: ఇ.నం.1-9-1/1, సంజయ్ నగర్, న్యూ గంజ్, మహబూబ్ నగర్ టౌన్ & జిల్లా-509001, ఫోన్: 8142406376 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టపరమైన వారసులు	08-06-2017 రుణ మొత్తాలు: రూ. 20,00,000/-	19-12-2023 బకాయి మొత్తాలు: Rs.92,45,094/-

HBSGDTF1612290001- [illegible]

పై చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించున తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారులు యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతో సెక్యూర్డ్ అసెట్ పై ఈ ప్రకటన తేది యొక్క 60 రోజులు ముగిసిన తరువాత ఏదైతే తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, నోటీసు పై పేర్కొన్న అటువంటి సెక్యూర్డ్ అసెట్స్ ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా రుణగ్రహీత బదిలీచేయలేరు.

తేది: 29-12-2023, ప్రదేశం: మహబూబ్‌నగర్ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బెంగళూరు
నెం.11/90, మూడో అంతస్తు,ట్రస్ట్ వెల్ ఆస్పత్రి ఎదురుగా, జెసి రోడ్డు, బెంగళూర్-560002.
టెలిఫోన్: 25943678, 25943663, ఇ-మెయిల్ ఐడి: sbi.05173@sbi.co.in

స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) ప్రకారం (స్థిరాస్తి కోసం)

A/c No: TL 37556048243, TL 39432147933, HL 64214144423

ఏదైతే, దిగువ పేర్కొన్న **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బెంగళూర్** యొక్క సంతకందారైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3 ప్రకారం (నెం. 3 ఆఫ్ 2002) సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయి తిరిగి చెల్లించాలని కోరుతూ **రుణగ్రహీత:**మెసర్స్ మోజోల్యాండ్ ఇండియా లిమిటెడ్ మరియు హామీదారులు: (1) శ్రీ గోదాడ సుబ్బారావు, తండ్రి:శ్రీ నారాయణ, (2)శ్రీమతి లక్ష్మి తపతి మండవ, భర్త: శ్రీ ఎం.వెంకటేశ్వర రావు (3) శ్రీ వాసు బత్రా, తండ్రి: శ్రీ రామ్‌గోపాల్ బత్రా, (4) శ్రీ శ్రీహర్ష మండవ, తండ్రి:శ్రీ ఎం.వెంకటేశ్వర రావు, (5)శ్రీ సుజిత్ సాగర్ పచ్చిపులుసు, తండ్రి: శ్రీ విద్యాసాగర్ పచ్చిపులుసు. (6)శ్రీ పచ్చిపులుసు విద్యాసాగర్, తండ్రి: శ్రీ శంకరనారాయణ (7)కుమారి స్నేహ మండవ, తండ్రి: ఎం.వెంకటేశ్వర రావు మరియు కార్పొరేట్ డెటార్ మెసర్స్ ఏస్ సిండికేట్ ఎల్‌ఎల్‌పి వారికి నోటీసులో పేర్కొన్న విధంగా **తేది:09-07-2023 నాటికి బకాయి ఉన్న రూ.8,01,50,952/- (రూపాయలు ఎనిమిది కోట్ల ఒక లక్ష యాభై వేల తొమ్మిది వందల యాభై రెండు మాత్రమే)** భవిష్య వడ్డీ రేటుతో పాటుగా పైన పేర్కొన్న మొత్తానికి 10-07-2023 నుంచి ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్ మరియు చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి/ నోటీసు ప్రకటన తేదీ నుంచి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **14-07-2023 తేదీన డిమాండ్ నోటీసు** పంపించడం జరిగింది మరియు దీనితో పాటుగా దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రకటన రూపంలో 'ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' మరియు 'కన్నడప్రభ' పత్రికల్లో బెంగళూర్ ఎడిషన్‌లో, 'బిజినెస్ స్టాండర్డ్' న్యూఢిల్లీ ఎడిషన్‌లో (హిందీ& ఇంగ్లీష్), 'ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' మరియు 'ప్రజాశక్తి' పత్రికల్లో విజయవాడ ఎడిషన్‌లో మరియు 'ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' మరియు 'నవ తెలంగాణ' దినపత్రికల్లో హైదరాబాద్ ఎడిషన్‌లలో బకాయిలను చెల్లించాలని కోరుతూ 08-08-2023 తేదీన ప్రకటన ద్వారా కోరడమైనది.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బెంగళూర్ యొక్క సంతకందారైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3 ప్రకారం 14-07-2023 తేదీన డిమాండ్ నోటీసు ప్రచురించడం [illegible] **తేది:11-12-2023 నాటికి బకాయి ఉన్న రూ.8,59,61,535/-** [illegible] **తేది:12-12-2023 నాటికి బకాయి ఉన్న రూ.8,92,89,662/-** [illegible] **26-12-2023 తేదీన** [illegible]

స్థిరాస్తి వివరాలు:

షెడ్యూల్-ఎ ఆస్తి: **ఐటెమ్ నెం.1:** [illegible]
ఐటెమ్ నెం.2: [illegible]
ఐటెమ్ నెం.3: [illegible]
ఐటెమ్ నెం.4: [illegible]
ఐటెమ్ నెం.5: [illegible]
షెడ్యూల్-బి ఆస్తి: [illegible]
షెడ్యూల్-సి ఆస్తి: [illegible]

తేది:26-12-2023 సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
ప్రదేశం: బెంగళూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బెంగళూర్)

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు జారీ చేయడమైనది (దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కు దిగువ పేర్కొన్న పూల్ ద్వారా అసైన్ చేయబడింది) దీనితో పాటు ఎన్‌ఫోర్స్ చేయబడిన సెక్యూరిటీలకు సంబంధించి గృహ సంబంధిత రుణాల మంజూరు విషయంలో డిహెచ్ఎఫ్ఎల్ మరియు రుణగ్రహీత/లకు మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి పొందిన అసలు మరియు వడ్డీకి సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించకపోయిన కారణంగా వారి యొక్క రుణ ఖాతాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్(ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసు పంపడం జరిగింది, అవి బట్వాడా కాకుండా, తిరిగి వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ (డిహెచ్ఎఫ్ఎల్ పాత	ఎల్ఏఎన్& ఐసిఐసిఐ కొత్త ఎల్ఏఎన్) & చిరునామా సెక్యూర్డ్ అస్సెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేది/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	సుధాగోపి సి/ గోపి సి/ ఇంటి నెం.7-6-65, లక్ష్మి నిలయం, [illegible] QZHYD00005025887	షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి ఆస్తి యొక్క మొదటి షెడ్యూల్: ప్లాట్ నెం.114, విస్తీర్ణం 450.0చ.గ. లేదా 376.2 చ.మీ. సర్వే నెంబర్లు 100,101& 105, బ్లాక్ నెం.49 ద్వారా [illegible]	30.08.2023 Rs. 17,24,446.00/-	08/11/ 2022

[illegible]

తేది: 30 డిసెంబర్, 2023 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్



ఖర్చుకు సాగుకు పొంతన లేదు

- 97 వేల ఎకరాల ఆయకట్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు
- కమీషన్ల కోసం ప్రాణహిత చేవెళ్లకు పాతరేశారు
- తిరిగి ఆ ప్రాజెక్టును తుమ్మిడి హట్టి వద్ద నిర్మిస్తాం
- నిపుణుల కమిటీ అభిప్రాయాలను తీసుకుంటాం
- గత ప్రభుత్వం నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది
- అధికారులూ తప్పులు చేశారు
- ఎంతటి వారినైనా వదిలిపెట్టబోం
- క్యాబినెట్‌లో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటాం : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ప్రపంచం అబ్బురపడే రీతిలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని గత ప్రభుత్వం చేసిన ప్రచారం తప్పని తేలింది. రూ.38 వేల కోట్లతో 16 లక్షల ఎకరాలకు నీరందించే ప్రాణహిత ప్రాజెక్టును పక్కన పెట్టి రూ.లక్ష కోట్ల భారీ వ్యయంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. తద్వారా 18 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందిస్తామంటూ డాంబికాలు పలికింది. కానీ కేవలం 97 వేల ఎకరాలకు మాత్రమే నీరందించగలిగింది...'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవ విషయాలను ప్రజలకు తెలిపేందుకు ఉత్తమ్‌తోపాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కూడిన బృందం శుక్రవారం భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించింది.

హెలికాప్టర్ ద్వారా ప్రాజెక్టును విహంగ వీక్షణం చేసిన అనంతరం వారికి సాగునీటి పారుదల ఈఎన్‌సీ మురళీధర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... ఇంత భారీ వ్యయం చేసి నిర్మించిన ప్రాజెక్టులో ఈ యేడాది అక్టోబర్ 21న మేడిగడ్డ వద్ద ఏడో బ్లాక్‌లో 20వ పిల్లర్ కుంగిపోయిందని చెప్పారు. దీంతో దానికి ఇరువైపులా ఉన్న మరో రెండు పిల్లర్లకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ రకంగా పెద్ద ఎత్తున నష్టం జరిగినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. బీఆర్ఎస్ సర్కార్ కమీషన్ల కోసం కక్కుర్తి పడి అడ్డగోలు నిర్మాణాలు చేపట్టిందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల అభిప్రాయాలను తీసుకుని ముఖ్యమంత్రితో చర్చించిన తర్వాత క్యాబినెట్‌లో తగు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందులో అధికారుల తప్పిదాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. చట్ట ప్రకారం వారిపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

ముంపు సమస్యను పరిష్కరించాలి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురైన చెన్నూరు ప్రాంత ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ముంపు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కోసం కరకట్టలు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారు : మంత్రి పొంగులేటి

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టు నాణ్యత, రక్షణ చర్యలు, నిర్వహణ తదితరాంశాలను గత ప్రభుత్వం గాలికొదిలేసిందని అన్నారు. ఫలితంగా మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లు సైతం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యారేజీ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్‌లను నాణ్యతగా కట్టి ఉంటే ప్రమాదం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు. టెండర్లపై చూపిన ఆసక్తి నాణ్యతలోగానీ, మరమ్మతుల్లోగానీ ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. వరదలు వచ్చినప్పుడు స్టాప్ లాక్ గేట్లు ఎందుకు పనిచేయలేదో చెప్పాలంటూ ఇంజినీర్లను మంత్రి నిలదీశారు. మేడిగడ్డ నుంచి 50 టీఎంసీల నీరు లిఫ్ట్ చేశారు..మూడో బ్యారేజ్ వద్ద 41 టీఎంసీలను లిఫ్ట్ చేశారు, అలాంటప్పుడు 9 టీఎంసీల నీడిని ఎక్కడ వాడారంటూ ప్రశ్నించారు.

అధికారులు అసలు విషయాలను దాస్తున్నారు : మంత్రి కోమటిరెడ్డి

ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను, అసలు విషయాలను అధికారులు దాస్తున్నారంటూ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సాంకేతికంగా తప్పుడు డిజైన్లు ఇస్తే వాటిని సరిదిద్దాల్సిన అధికారులు సర్కారుకు వంతపాడారంటూ విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్ట్ కట్టి ఉంటే తెలంగాణకు గ్రావిటీ ద్వారా సాగునీరు వచ్చి ఎంతో లాభం జరిగేదని చెప్పారు. పంపు హౌస్‌ల్లో నాణ్యత లేని మోటర్లను బిగించారని ఆయన ఆరోపించారు. పిల్లర్ కుంగిపోవటానికి సంబంధించి ప్రాజెక్టు పొంగడం, విద్రోహ చర్యల్లాంటి కబుర్లన్నీ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించటానికి చెబుతున్నవేనని ఎద్దేవా చేశారు. వీటిపై బీఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కాళేశ్వరం వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు అధికారులపై కూడా ఉందని వ్యాఖ్యానించారు.

విచారణలో అన్నీ తేలతాయి : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పులు చేసిన అధికారులనే అడిగితే వాస్తవాలు ఎలా బయటకు వస్తాయని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన థర్డ్ పార్టీ ఏజెన్సీతో విచారణ జరిపిస్తే అప్పుడు అన్నీ తేలతాయని ఆయన చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు సమయంలో ఖర్చు చేసిన రూ.11 వేల కోట్లలో ఎల్లంపల్లి ఎగువన ఎంత ఖర్చు చేశారని ఆయన ఈఎన్‌సీని ఈ సందర్భంగా నిలదీశారు. ఈ ప్రాజెక్టులో రూ.50 వేల కోట్ల భారీ అవినీతి జరిగిందనీ, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలంటూ మంత్రులను కోరారు.

తప్పుల తడక : పొన్నం

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైనంతా తప్పుల తడకని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎన్ని నీళ్లు ఇచ్చారు?.ఎన్ని ఎకరాలు పారింది?. ఎంత కరెంట్ బిల్లు వచ్చిందంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వల్ల ముంపునకు గురవుతున్న ప్రాంతాల ప్రజలకు నష్టపరిహారం అందించాలని ఈ సందర్భంగా ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కోరారు.

వ్యయానికి, సాగుకు భారీ వ్యత్యాసం : శ్రీధర్ బాబు

కాళేశ్వరం ఖరీదైన ప్రాజెక్టని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు వ్యయానికి, సాగుకు, ఆయకట్టుకు భారీ వ్యత్యాసముందని అన్నారు. ఎకరా భూమిని సాగులోకి తెచ్చేందుకు రూ.46 వేలు ఖర్చవుతుండగా, ఆదాయం మాత్రం అందులో సగం కూడా రావటం లేదన్నారు. ప్రాజెక్టును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలంటే 14,344 మెగా వాట్ల విద్యుత్ అవసరమవుతుందని చెప్పారు. తెలంగాణ ఉత్పత్తి చేసే మొత్తం విద్యుత్తులో 90శాతం ఈ ప్రాజెక్టుకే వినియోగించాల్సి ఉంటుందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

స్టేషన్లలో రైళ్లను ఆపండి

ప్రయాణీకుల సౌకర్యాలు మెరుగుపర్చండి

రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వివిధ స్టేషన్లలో రైళ్ల స్టాపుల సంఖ్యను పెంచాలని హైదరాబాద్ డివిజన్ 69వ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం అధికారులకు విజ్ఞప్తి చేసింది. రైలు ప్రయాణీకుల సౌకర్యార్థం గతంలో పలు స్టేషన్లలో ఆగే రైళ్లను కోవిడ్ తర్వాత వేగవంతమైన ప్రయాణం పేరుతో నిలపకుండా తీసుకెళ్తున్నారనీ, దీనివల్ల ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. హైదరాబాద్‌లో ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను తరచూ రద్దు చేయడం వల్ల రైలు ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారనీ, పలుమార్లు ఈ విషయాన్ని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావట్లేదని ఆక్షేపించారు. శుక్రవారంనాడిక్కడి హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం హైదరాబాద్ భవన్ నుంచి వర్చువల్ మోడ్‌లో రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. దీనికి డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ అధ్యక్షత వహించారు. కమిటీలోని 19 మంది నామినేటెడ్ సభ్యుల్లో 13 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే ప్రయాణీకులకు సంబంధించిన పలు అంశాలను వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రైళ్లకు అదనపు స్టాప్‌ల ఏర్పాటు, ప్రయాణీకుల సౌకర్యాలు, లిఫ్టులు, ఎస్కలేటర్ల ఏర్పాటు, రైళ్ల సమయపాలన, స్టేషన్లు, రైళ్లలో పరిశుభ్రత వంటి అంశాలను కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ విష్ణోయ్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబర్ నెల వరకు డివిజన్ సాధించిన విజయాలను సభ్యులకు వివరించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) కింద ఎంపిక చేసిన స్టేషన్‌లలో పనుల పురోగతిని తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యాలు, వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి గురించి చెప్పారు. కమిటీ సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) ఎమ్ కోటేశ్వరరావు, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఎమ్‌ఏ రెహమాన్, సెక్రటరీ అండ్ సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ వై బాలాజీకిరణ్, సీనియర్ డిఈఎన్ (కో-ఆర్డినేషన్) కే ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్వేతపత్రాలు, న్యాయ విచారణలు


స్వాగతిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. రూ.93 వేల కోట్ల వ్యయంతో కట్టిన ప్రాజెక్టులో లక్షల కోట్ల అవినీతి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టు కింద ఒక ఎకరం కూడా పారలేదని ఎన్నికల సమయంలో అసత్యప్రచారం చేశారని విమర్శించారు. ఇప్పుడు వారిచ్చిన నివేదికలోనే 90 వేల ఎకరాల ఆయకట్టు వచ్చిందని చెప్పారన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర తిరిగి ప్రాజెక్టు కడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారన్నారు. అక్కడ నీటి లభ్యత లేదని గతంలోనే జలవనరుల శాఖ లేఖ రాసిందని గుర్తుచేశారు. 152 మీటర్ల దగ్గర ప్రాజెక్టును ఒప్పుకునేదే లేదని ఆనాటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చవాన్ స్పష్టం చేశారని తెలిపారు. ఈపీసీ పద్ధతిలో రూ.6వేల కోట్ల దాకా ఆనాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల కింద కాంట్రాక్టర్లకు చెల్లించారన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత 11 రకాల అనుమతులతోనే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కట్టించారని తెలిపారు. 140 టీఎంసీల మేర సామర్థ్యమున్న రిజర్వాయర్లు కాళేశ్వరం కింద నిర్మించుకున్నాం గనుకనే వ్యయం పెరిగిందన్నారు. మేడిగడ్డ ఫిల్లర్లు కుంగిపోవడం దురదృష్టకరమన్నారు. న్యాయ విచారణను ప్రభావితం చేసేలా మంత్రుల వ్యాఖ్యలున్నాయని విమర్శించారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ఇవ్వాలని కేసీఆర్ కేంద్రాన్ని అడగలేదని చెప్పడం శుద్ధ అబద్ధమన్నారు. కాళేశ్వరం కింద ఆయకట్టు పెరగకపోతే ఇన్ని కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి ఎలా సాధ్యమైందని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు మాని అభయహస్తం హామీల గురించి ఆలోచించాలని సూచించారు. కేసీఆర్ ల్యాండ్ క్రూసర్ వాహనాలు ఏమైనా సొంతం కోసం కొన్నారా? ఆ వాహనాల్లో ఇప్పటి సీఎం, మంత్రులు, అధికారులు తిరుగరా? అని ప్రశ్నించారు. సచివాలయంలో లంకెబిందెలుంటాయా? డబ్బులుంటాయా? అని నిలదీశారు.

మత ఉద్రిక్తత సృష్టించేందుకే : ఏచూరి

(మొదటి పేజీ తరువాయి)



జనవరి 22న జరిగే అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తమ ప్రతినిధులను పంపేది లేదని సీపీఐ(ఎం) ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేసింది. గత వారం అయోధ్య ఆలయ నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను అప్పగించిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం న్యూఢిల్లీలోని సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయానికి వచ్చినట్టు ఏచూరి తెలిపారు. "నిర్మాణ కమిటీ అధినేత వెంట వీహెచ్‌పీ నేత ఉన్నారు. వారు నాకు ఆహ్వానం ఇచ్చారు. అప్పుడు నన్ను హాజరవుతారా.! అని అడిగారు. నేను లేదని చెప్పాను" అని ఏచూరి అనటంతో సభ చప్పట్లతో మార్మోగింది.ఆలయ ప్రారంభోత్సవాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చారని రామమందిరం ట్రస్టు నేతలకు చెప్పినట్టు ఆయన తెలిపారు.రాష్ట్రం ఏదైనా నిర్దిష్ట మతాన్ని ప్రకటించదు, పోషించదు అని ఏచూరి అన్నారు. హిందూత్వ పటిష్టత కోసం మత వర్గాల మధ్య వైషమ్యాలు పెంచే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏచూరి జియోనిజాన్ని హిందూత్వతో పోల్చారు. "తమ లక్ష్యాన్ని సాధించటానికి జియోనిజం, హిందుత్వ రెండూ చరిత్రను మళ్లీ రాస్తాయి. అవి మన చారిత్రక పరిణామాన్ని నాశనం చేస్తాయి. పాఠ్యపుస్తకాలు మారాయి. కొత్త చరిత్ర కనుగొనబడింది. అది మైనారిటీలపై ద్వేషాన్ని వ్యాప్తి చేయటంపై ఆధారపడింది" అని ఏచూరి చెప్పారు. జియోనిజం, హిందూత్వ మధ్య ఉన్న సైద్ధాంతిక సాన్నిహిత్యం అనేది అక్టోబర్ 7 దాడి తర్వాత ప్రధాని మోడీ ఇజ్రాయెల్‌కు తక్షణ మద్దతును అందించడానికి దారి తీసిందని తెలిపారు. పాలస్తీనా ఆందోళనకు భారత్ సాంప్రదాయిక మద్దతును పునరుద్ఘాటించడానికి రెండు వారాల కంటే ఎక్కువ సమయం పట్టిందన్నారు. గత పదేండ్లుగా మోడీ ప్రభుత్వం తన స్వంత హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లటానికి అమెరికా, ఇజ్రాయెల్, భారత్ మధ్య బంధాన్ని బలోపేతం చేస్తున్నదని ఆయన అన్నారు.

లోక్‌సభపోరుపై

గులాబీ పార్టీ గురి

- జనవరి 3 నుంచి పార్లమెంట్ స్థానాల వారీగా సమావేశాలు
- తెలంగాణ భవన్ వేదికగా ముఖ్యనేతలతో వరుస భేటీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల పోరుపై గులాబీ పార్టీ గురిపెట్టింది. పార్లమెంట్ ఎన్నికల కోసం సమాయత్తమవుతున్నది. జనవరి మూడో తేదీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహించనున్నది. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, పార్టీ సెక్రటరీ జనరల్ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితర ముఖ్యనాయకులు ఈ సమావేశాలను నిర్వహించనున్నారు. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా జనవరి 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు తెలంగాణ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు కొనసాగుతాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మధ్యలో మూడురోజుల విరామమిచ్చి, మిగిలిన నియోజకవర్గాల సన్నాహక సమావేశాలను సంక్రాంతి తర్వాత నిర్వహిస్తారు. ఈ సమావేశాలకు ఆయా పార్లమెంట్ స్థానాల పరిధిలోని ముఖ్యనేతలందర్నీ ఆహ్వానించనున్నారు. ఆయా నియోజకవర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, జడ్పీ చైర్మెన్లు, మాజీ చైర్మెన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ తాజా, మాజీ చైర్మెన్లు, కార్పొరేషన్ల చైర్మెన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ అధ్యక్షులు మొదలుకొని పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు సమావేశాలకు హాజరుకానున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనే అందులో ప్రధానంగా చర్చించబోతున్నారు. మీటింగ్ కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్ట కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ఈ సమీక్షల అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహించేందుకు కూడా పార్టీ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

జనవరి 3న ఆదిలాబాద్, నాలుగో తేదీన కరీంనగర్, ఐదో తేదీన చేవెళ్ల, ఆరోతేదీన పెద్దపల్లి, ఏడో తేదీన నిజామాబాద్, తొమ్మిదో తేదీన ఖమ్మం, 10న వరంగల్, 11న మహబూబాబాద్, 12న భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మూడు రోజుల పాటు సమావేశాలకు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చారు. 16న నల్లగొండ, 17న నాగర్‌కర్నూల్, 18న మహబూబ్‌నగర్, 19న మెదక్, 20న మల్కాజిగిరి, 21న సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాల సమావేశాలను నిర్వహించనున్నారు.

మేడిగడ్డ ఓ మేడిపండు..

- అన్నారం సుందిళ్లదీ అదే దారి
- రాష్ట్రానికి మోయలేని భారంగా మారిన వైనం
- కాళేశ్వరం ప్రాజెక్టులో 50 వేల కోట్ల అవినీతి

మేడిగడ్డ నుంచి ఊరగొండ మల్లేశం

కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గత ప్రభుత్వం వేల కోట్లను దుర్వినియోగం చేసిందనే అపవాదును మూటగట్టుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తుమ్మిడిహట్టి వద్ద చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కమీషన్ల కోసం కేసీఆర్ సర్కార్ పక్కన పెట్టిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 152 మీటర్ల ఎత్తుకు అభ్యంతరం చెప్పిన మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపడంలో గత ప్రభుత్వం విఫలమైందనే వాదనలూ ఉన్నాయి. సొంత ప్రయోజనాల కోసం తానే పెద్ద ఇంజినీర్‌గా అవతారమెత్తి కేసీఆర్ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు మోయలేని భారంగా మారిందంటూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఆ ప్రాజెక్టుకు గుండెకాయ అయిన మేడిగడ్డ బ్యారేజీ కుంగింది. అన్నారం బ్యారేజీకి బుంగలు పడగా, సుందిళ్ల ప్రాజెక్టు భద్రతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రకంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరిపై నిర్మించిన మూడు బ్యారేజీల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ప్రాజెక్టు వాస్తవ పరిస్థితిని తెలంగాణ సమాజానికి తెలియజేయాలని కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగా శనివారం భూపాలపల్లి జిల్లా మేడిగడ్డను పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, మీడియా ప్రతినిధుల బృందం సందర్శించింది. ఆ సందర్భంగా పరిశీలనకు వచ్చిన అంశాలు ఎన్నో కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

ప్రాజెక్టు భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ ఆందోళన

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక ప్రకారం మేడిగడ్డ ప్రాజెక్టును పూర్తిగా తొలగించి మళ్లీ నిర్మించాల్సి ఉంటుంది. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు సైతం నాణ్యత లోపంతో ఉన్నాయని ఆ నివేదిక పేర్కొంది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యంతో బ్యారేజ్ కుంగిందని రిపోర్టులో పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణ నిర్వహణపై వాస్తవాలను దాచిపెట్టిందని నివేదిక తెలిపింది. ఇన్‌స్ట్రుమెంటేషన్, వర్షాకాలం ముందు, ఆ తర్వాత తనిఖీ రిపోర్టులు, కంప్రెషన్, క్వాలిటీ, థర్డ్ మానిటరింగ్ రిపోర్టులతోపాటు భౌగోళిక సమాచారం అందించలేదని విశదీకరించింది.

'పునరుద్ధరణ'పై చేతులెత్తేసిన సీడీవో

మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ, రీడిజైన్‌పై తెలంగాణ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) చేతులెత్తేసింది. ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ సంస్థ అందుకోలేదనీ, మేడిగడ్డ పునరుద్ధరణ డిజైన్‌ను చేపట్టలేమని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతోగానీ, మరేదైనా ఇతర ప్రతిష్టాత్మక సంస్థతోగానీ డిజైన్ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీడీవో సూచించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంతోపాటు రాష్ట్రంలోని పలు భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల డిజైన్లను రూపకల్పన చేసిన ఈ సంస్థ తాజాగా పునరుద్ధరణ తమతో కాదంటూ తెలపడం వివాదాస్పదంగా మారింది. ప్రాజెక్టుల డిజైన్ తర్వాత మోడల్ స్టడీస్ నిర్వహిస్తారు. దాని పూర్తి ఫలితాలు వచ్చిన తర్వాతే ఏ ప్రాజెక్టు నిర్మాణాన్ని అయినా చేపడతారు.

అయితే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్ విషయాల్లో అలాంటి నిబంధనలు పాటించలేదని తెలిసింది. గత ప్రభుత్వం ఒత్తిడితో ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో మోడల్ స్టడీస్ పూర్తికాకుండానే డిజైన్లను తీసుకుని గుత్తేదారులతో సంబంధిత ఇంజినీర్లు పనులు చేయించారని తెలిసింది. ఫలితంగా నాణ్యత లోపించి బ్యారేజ్ కుంగడానికి కారణమైందని ఎన్‌డీఎస్‌ఏ నివేదికనిచ్చింది. దీంతో సీడీవో పునరుద్ధరణపై చేతులెత్తేసిందని సమాచారం.



నిర్మాణ బాధ్యత ఎవరిది..?

నాణ్యత లోపంతో ఈ యేడాది అక్టోబరు 23న కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ పునర్నిర్మాణం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. డిఫెక్ట్ లైయబులిటీ పీరియడ్ అనేది 29.06.2022న పూర్తయింది. అందువల్ల పునర్నిర్మాణ బాధ్యత తమది కాదంటూ ఎల్‌అండ్‌టి కంపెనీ చేతులెత్తేసింది. ప్రమాదం సంభవించిన ప్రాంతంలో సమాంతరంగా కాఫర్ డ్యాం నిర్మాణానికి రూ.55 కోట్లు, పునర్నిర్మాణానికి రూ. 500 కోట్లు ఖర్చు అవుతాయని ఆ సంస్థ తెలిపింది. ఆ డబ్బును చెల్లిస్తే తాము పనులు చేపడతామంటూ తేల్చి చెప్పింది. దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సంబంధిత డీఈలు నిర్మాణ లోపాలపై గత ఏప్రిల్‌లో ఇచ్చిన నివేదికను బీఆర్ఎస్ ప్రభుత్వం తొక్కి పట్టిందనీ, అందువల్ల ఎల్‌అండ్‌టీ పనులు చేయాల్సిందేనంటూ హుకూం జారీ చేసింది. కాంట్రాక్టర్లు, ప్రభుత్వానికి మధ్య విభేదాలెలా ఉన్నా... రాబోయే జూన్ నాటికి పునరుద్ధరణ పనులు పూర్తి చేయకుంటే నీటి నిల్వ సాధ్యం కాదని నిపుణులు అభిప్రాయపడుతుండటం గమనార్హం.

కంట్రోల్ యూనిట్లు ఎందుకు మునిగాయి..?

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రధాన రిజర్వాయర్లయిన మేడిగడ్డ, అన్నారం కంట్రోల్ యూనిట్లు 2022లో వచ్చిన వరదల్లో మునిగిపోయాయి. ఫలితంగా ప్రాజెక్టు నిర్వహణపై తీవ్ర ప్రభావం పడడంతోపాటు ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. మేడిగడ్డ ప్రాజెక్టు కంట్రోల్ యూనిట్‌ను 126 మీటర్ల ఎత్తులో ఏర్పాటు చేయాలంటూ డిజైన్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వ 120 మీటర్ల ఎత్తులోనే ఏర్పాటు చేయటం గమనార్హం. అలాగే అన్నారం ప్రాజెక్టు కంట్రోల్ యూనిట్‌ను 131 మీటర్ల ఎత్తులో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను తోసిరాజని 125 మీటర్లలోనే దాన్ని ఏర్పాటు చేశారు. ఫలితంగా 2022లో కురిసిన భారీ వర్షాల వల్ల ప్రవాహం ఎక్కువై రెండు ప్రాజెక్టుల కంట్రోల్ యూనిట్లు నీట మునిగాయి. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే గత బీఆర్ఎస్ సర్కార్ ఇలాంటి నిర్ణయాలు తీసుకుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సంపాదకీయం

మనుష్యుల్ని చూడండి! ఓటర్లను కాదు..

"ప్రజాపాలన"కు విశేష స్పందన లభిస్తోంది. తొలి రోజే 7,46,414 అర్జీలు రావడం ఆరు గ్యారెంటీల కోసం ప్రజలు ఎంత ఆశగా ఎదురుచూస్తున్నారో తెలియజేస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ గెలుపులో ఈ వాగ్దానం ఎంతటి కీలకపాత్ర పోషించిందో కూడా రుజువు చేస్తోంది. ఎన్నికలనగానే రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలు ప్రకటించడం, వాటిలో అనేక హామీలివ్వడం సాధారణం. కానీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడమే ప్రజాతీర్పుకు నిజమైన గౌరవం. ఇది ఎన్నికైన కొత్త ప్రభుత్వం గుర్తించాలి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తొలి సంతకాన్ని ఆరు గ్యారంటీల హామీపైనే చేయడం ఈ దిశగా వేసిన మొదటి అడుగని చెప్పుకోవచ్చు. తద్వారా ఆయన ఆరు గ్యారెంటీలే కాదు, వాటి అమలు కూడా గ్యారెంటీ అనే నమ్మకాన్ని ప్రజలకిచ్చారు. అంతేకాదు ఇచ్చిన హామీల్లో రెండు వచ్చిన వారంలోపే అమలు చేయడం ఈ నమ్మకాన్ని రెట్టింపు చేసింది.

> ఇప్పుడు ఈ హామీల అమలే ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. ఎందుకంటే... ఒకవైపు ప్రజలు హామీల అమలు పట్ల ఆశగా, ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఇప్పుడిప్పుడే ఓటమిని అతికష్టంగా జీర్ణించుకుంటున్న విపక్షం అప్పుడే అధికారపక్షం ప్రజల విశ్వాసాన్ని కోల్పోవాలని ఆత్రుత పడుతోంది. ఆరు నెలల పాటు వేచి చూస్తామన్న వాళ్లు, ప్రభుత్వం పడిపోవడం గురించి, వాగ్దానాలను నెరవేర్చకపోవడం గురించి తీవ్రంగానే మాట్లాడడం మొదలుపెట్టారు. ప్రభుత్వం ఇది గుర్తెరిగి నడుచుకోవాలి.

మరి ఈ నమ్మకాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందా? అన్న అనుమానాలు కొన్ని అక్కడక్కడా లేకపోలేదు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన వరుస సమీక్షలు, వెల్లడించిన శ్వేతపత్రాల నేపథ్యంలో... ఒక వైపు వెక్కిరిస్తున్న ఖాళీ ఖజానా, మరో వైపు హెచ్చరిస్తున్న అప్పుల భారాల మధ్య వీటి ఆచరణ సాధ్యమేనా? అన్న ఈ సందేహాలు మరికొంత బలపడ్డాయి. అసలీ ఆరు గ్యారెంటీలను అటకెక్కించడానికే ఈ సమీక్షలూ శ్వేతపత్రాలనే విపక్షాల విమర్శల సంగతి చెప్పక్కర్లేదు. అయితే... ఇదంతా ప్రజలకు నిజాలు తెలియాలనే తప్ప, ఇచ్చిన హామీల నుండి తప్పుకునే ఉద్దేశ్యం తమకు లేదనీ, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేసి తీరుతామని ప్రభుత్వ పెద్దలు చెప్పడం, అందుకు తగ్గట్టుగానే "ప్రజాపాలన" ద్వారా ఆచరణకు పూనుకోవడం అభినందనీయం.



ఇదిలా ఉండగా, ఉచితాలన్నీ అనుచితమైనవేననీ, ఆర్థిక వ్యవస్థకు పెనుభారమనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ వాదనలేమీ కొత్తవి కాదుగానీ ఈ సందర్భంగా మరోసారి చర్చకొస్తున్నాయి. ఓట్ల కోసం ఒకవైపు పథకాల మీద పథకాలనేకం ప్రకటిస్తూనే మరో వైపు వీటిపై ఉచితాలంటూ అనుచిత వ్యాఖ్యలు చేసే "మహానుభావులు" మనకు కేంద్ర ప్రభుత్వంలోనే కావాల్సినంత మంది ఉండగా ఇలాంటి చర్చలేమీ ఆశ్చర్యం కలిగించవు. కానీ, పేదలకిచ్చే సంక్షేమ పథకాలను ఉచితాలుగా హేళన చేసే మన కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఈ పదేండ్లలో కార్పొరేట్ గద్దలకు రద్దు చేసిన బాకీలు అక్షరాల పద్నాలుగు లక్షల యాభయ్యారువేల కోట్లు. అంతేనా ఇచ్చిన రాయితీలు, అప్పనంగా అప్పగిస్తున్న ఆస్తులు అంతకు రెట్టింపు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అభివృద్ధి పేరుతో బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్న భూములు, ఇస్తున్న సబ్సిడీలు, కల్పిస్తున్న సదుపాయాలు తక్కువేమీ కావు? విచిత్రమేమిటంటే పై వాదనలు చేసే పెద్దమనుషులెవ్వరూ వీటి గురించి మాట్లాడరు. ఇవి ఆర్థిక వ్యవస్థకు భారమని గుర్తించరు. కానీ ప్రజలకిచ్చే ఈ కాస్త సంక్షేమాన్ని మాత్రం ఉచితాలంటూ తక్కువ చేసి మాట్లాడుతారు!!

నిజానికి కేవలం సంక్షేమ పథకాలే సమస్యలకు పరిష్కారం కాదుగానీ, ఈ అసమానతల సమాజంలో ప్రజలకు అవి అతిపెద్ద ఊరట. అందువల్ల ఏ ప్రభుత్వానికైనా ప్రజల సంక్షేమమే మొదటి ప్రాధాన్యత కావాలి. ఈ ప్రాధాన్యతను గుర్తించడం, పథకాలకు రూపకల్పన చేయడమే కాదు, వాటి ఆచరణకు, వనరుల సమీకరణకు సహేతుకమైన ప్రణాళికలు ఉండాలి. మన ప్రభుత్వాల ఆదాయ వ్యయాల్లో సమతూకం, అవినీతి అనవసర ఖర్చులపై నియంత్రణ, సంపద సృష్టికీ పంపిణీకీ తగిన ప్రజానుకూల విధానాలను అవలంబిస్తే ఇది కష్టమేమీకాదు. కానీ ఇదే భారమని భావిస్తే ఇక ఆ ప్రభుత్వాలు ఎందుకు? ప్రజాప్రయోజనమే ప్రభుత్వాల ఏకైక లక్ష్యమై ఉండాలి. అదే సమయంలో ఏ పథకానికైనా అర్హులైన ప్రజలే లబ్దిదారులుగా ఉండాలి. ఏది ఎవరికి అవసరమో వారికే అందాలి. దురదృష్టవశాత్తు మన ఏలికల్లో ఈ దృష్టే కొరవడుతోంది! ఎందుకంటే వారు ప్రజల్లో కేవలం ఓటర్లనే తప్ప మనుషుల్ని చూడలేకపోతున్నారు! ఫలితంగా సంక్షేమం దుర్వినియోగం అవుతుంది. కొత్త ప్రభుత్వం ఇందుకు మినహాయింపు కావాలి.

ఇప్పుడు ఈ హామీల అమలే ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. ఎందుకంటే... ఒకవైపు ప్రజలు హామీల అమలు పట్ల ఆశగా, ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఇప్పుడిప్పుడే ఓటమిని అతికష్టంగా జీర్ణించుకుంటున్న విపక్షం అప్పుడే అధికారపక్షం ప్రజల విశ్వాసాన్ని కోల్పోవాలని ఆత్రుత పడుతోంది. ఆరు నెలల పాటు వేచి చూస్తామన్న వాళ్లు, ప్రభుత్వం పడిపోవడం గురించి, వాగ్దానాలను నెరవేర్చకపోవడం గురించి తీవ్రంగానే మాట్లాడడం మొదలుపెట్టారు. ప్రభుత్వం ఇది గుర్తెరిగి నడుచుకోవాలి. ప్రస్తుతానికైతే ఇది గుర్తించిన సూచనలే కనిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ప్రభుత్వం చర్యలను, వాటి ఫలితాలను సమీక్షించడం మొదలు పెట్టిన కొత్త ప్రభుత్వం... తన హామీలు, ఆలోచనల అమలుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇది హర్షించదగినదేగానీ... ఆరంభ శూరత్వంగా మిగిలిపోకూడదని ఆశిద్దాం.

లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ జిమ్మిక్కులు



ఎస్. వినయ కుమార్
9989718311

లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ చేస్తున్న విన్యాసంలో భాగంగా అయోధ్యలో జనవరి 22న ఆకాశమంత పందిరి వేసి భూదేవి అంత అరుగు వేసి అన్నంత ఆర్భాటంగా శ్రీరామ మూర్తికి "ప్రాణ ప్రతిష్ట" జరగనుంది. ఆ కార్యక్రమానికి తాము వెళ్లడం లేదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రకటించారు. మతం వ్యక్తిగతం. మత కార్యక్రమాలకు ప్రభుత్వం దూరంగా ఉండాలని ఆయన చెప్పారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా మతాన్ని ప్రభుత్వాన్ని కలగాపులగం చేయడాన్ని వ్యతిరేకించారు.ప్రతి ఎన్నికలకు ముందు బీజేపీ మతం కార్డును ప్రయోగిస్తోందన్నారు ఆమె. నిర్దిష్టంగా చెప్పకపోయినా, ప్రకటన ఆమె వెళ్లడం లేదనే ధ్వనిస్తోంది. ఆహ్వానం అందుకొన్న మిగతా పార్టీలు, వాటి నాయకులు ఏమి చేస్తారో చూడాలి. ఈ సందర్భంగా ఒక విషయం గుర్తు చేసుకోవడం అవసరం. గుజరాత్‌లోని సోమనాథ్ మందిరం మరమ్మతుల తర్వాత తిరిగి ప్రారంభించే కార్యక్రమానికి తాను అధికార హోదాలో వెళ్లాలని అప్పటి రాష్ట్రపతి డా.రాజేంద్ర ప్రసాద్ భావించారు. కాని అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆయన కోరికను నిరాకరించారు. ఒక మతానికి చెందిన కార్యక్రమంలో అధికారికంగా రాష్ట్రపతి వెళ్లడం కుదరదని స్పష్టం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ఏమి చేయనుందో? రాజ్యాంగం బోధించే లౌకిక విలువలను తన రాజకీయాల కోసం ధ్వంసం చేస్తున్న ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం "ప్రాణ ప్రతిష్ట" కార్యక్రమానికి అట్టహాసంగా బయలుదేరనున్నారు. ఆయనతోపాటు ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ కూడా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

> విదేశీ విరాళాల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం అయోధ్య ట్రస్టును విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) కింద రిజిస్టర్ చేసింది. అయితే దాని బ్యాంక్ అకౌంట్ ఢిల్లీలో ఉంది కనుక అందులో ఎంత డబ్బు పడిందో తమకు ఇంకా తెలియదని ట్రస్టు ప్రతినిధి అయోధ్యలో చెప్పారు. 2021 జనవరి 15నుండి 44 రోజుల పాటు దేశమంతటా విరాళాల సేకరణ కోసం శ్రీరామ జన్మభూమి రామ మందిర నిధి సమర్పణ్ అభియాన్‌ను ప్రారంభించారు. రామమందిర నిర్మాణానికి రూ.18వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా. అవి కాకుండా లెక్కకురాని ఖర్చులు కూడా ఉంటాయి.

మతపరంగా భారతీయులను విభజించి పాలించడానికి బ్రిటిష్ పాలకులు రగిల్చిన మత విద్వేషాల మంట ఇంకా మండుతూనే ఉంది. ఎంతోమంది భారతీయులు ఆ మంటకు బలయ్యారు. అవుతూనే ఉన్నారు. అయినా ఆ మంట ఆరిపోకుండా మతతత్వ రాజకీయ పార్టీలు, సంస్థలు ఎగదోస్తూనే ఉన్నాయి. ముస్లింలపై, క్రైస్తవులపై లౌకిక ప్రజాస్వామ్య వాదులపై దాడులు జరుగుతున్నాయి. అవి భౌతిక దాడులు కావచ్చు. లేదా డీప్ ఫేక్ దాడులూ గావచ్చు. ముస్లిం మతోన్మాద పార్టీలుసంస్థలు అదే పని చేస్తున్నాయి.

ప్రధానితో పాటు పదివేల మంది ప్రముఖులు 'ప్రాణ ప్రతిష్ట'లో పాల్గొనున్నట్లు అయోధ్య ట్రస్టు వెల్లడించింది. వారితో పాటు ప్రభుత్వ సిబ్బంది కోసం అయోధ్య పట్టణంలోని హోటళ్ల రూములను, సత్రాలను బుక్ చేస్తున్నారు ఇప్పటికే చేసుకొన్న బుకింగ్‌లను యూపీ ప్రభుత్వం రద్దు చేసింది. జనవరి 22న ట్రస్టు నుండి ఆహ్వానం అందుకొన్న వారు, విధులు నిర్వహణకు నియమించిన ప్రభుత్వ సిబ్బందిని మాత్రమే అయోధ్య పట్టణంలోకి అనుమతిస్తారు. వారు తమ ఆహ్వాన పత్రాలను, అధికారిక ఉత్తర్వు లను చూపెట్టాలి. అయోధ్యలో కొత్తగా ప్రారంభమైన విమానాశ్రయంలోకి దేశం నలుమూలల నుండి వంద విమానాలు ఆ రోజు వాలుతాయట. ఈ నెల చివరి నాటి కల్లా అయోధ్య విమానాశ్రం మొదటి దశ సిద్ధమవుతుంది. డిసెంబర్ 30న ప్రధాని మోడీ ఢిల్లీ అయోధ్యల మధ్య నడిచే మొదటి విమానాన్ని ప్రారంభిస్తారు. జనవరి 16 నుండి ఎయిర్ ఇండియా జనవరి 6 నుండి ఇండిగో అయోధ్యకు తమ విమాన సర్వీసులను ప్రారంబిస్తాయి. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో మొదటి దశపైనే కేంద్రం రూ.1,450 కోట్లు ఖర్చు చేసింది.


డిసెంబర్ 30నే ఆధునీకరించిన అయోధ్య రైల్వే స్టేషన్‌నూ ప్రధాని ప్రారంభిస్తారు. అలాగే అమృత్ భారత్ సూపర్ పాస్టు ఎక్స్‌ప్రెస్‌కు, మరో రెండు రైళ్లకు పచ్చ జెండా ఊపుతారు. పట్టణంలో మరో 11వేల కోట్లతో చేపట్టే పనులనూ ఆయనే ప్రారంభిస్తారు. అనంతరం అయోధ్యలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్రారంభాలు, ప్రసంగాల్లో బీజేపీ రాజకీయాల మర్కెటింగ్ హెడ్ మోడీదే అసలు పాత్ర. దేశ వ్యాప్తంగా ఐదు లక్షల గ్రామాల్లో జనవరి 1 నుండి 15వ తేదీ వరకు తాత్కాలిక రామ విగ్రహం ముందు ఉంచి పూజించిన అక్షింతలను పంచుతారట. మందిర నిర్మాణానికి 2020 ఫిబ్రవరి నుండి 2023 మార్చి 31 వరకు రూ.90 కోట్లు ఖర్చుచేసినట్లు, అవిపోగా మరో 3 వేల కోట్లు తమ దగ్గర నిలువ ఉన్నట్లు ట్రస్టు వెల్లడించింది. రామమందిర నిర్మాణంలో ఇది రెండో దశ మాత్రమే. మందిర నిర్మాణం 2025 జనవరి నాటికల్లా పూర్తవుతుందట. నిర్మాణం పూర్తి కాకుండానే ఇంత తొందరెందుకంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం అన్నది స్పష్టం.

తాత్కాలిక గుడిలో భక్తులు సమర్పించుకొంటున్న కానుకలు రోజురోజుకి పెరిగిపోతూనే ఉన్నాయి. సెప్టెంబర్ నెలలో అక్కడి దానపాత్ర(హుండీ) ఆదాయం రూ.60 లక్షలు కాగా అక్టోబర్‌లో రూ.64 లక్షలు. ఆ రాబడి నెలకు కోటి రూపాయల వరకు పెరగొచ్చని ట్రస్టు అంచనా. మొదట్లో నెలకు రూ.10లక్షలు రూ.15 లక్షలు మాత్రమే హుండీ ఆదాయం ఉండేది. విదేశీ విరాళాల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం అయోధ్య ట్రస్టును విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) కింద రిజిస్టర్ చేసింది. అయితే దాని బ్యాంక్ అకౌంట్ ఢిల్లీలో ఉంది కనుక అందులో ఎంత డబ్బు పడిందో తమకు ఇంకా తెలియదని ట్రస్టు ప్రతినిధి అయోధ్యలో చెప్పారు. 2021 జనవరి 15నుండి 44 రోజుల పాటు దేశమంతటా విరాళాల సేకరణ కోసం శ్రీరామ జన్మభూమి రామ మందిర నిధి సమర్పణ్ అభియాన్‌ను ప్రారంభించారు. రామమందిర నిర్మాణానికి రూ.18 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా. అవి కాకుండా లెక్కకురాని ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఏడాది ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మందిర నిర్మాణానికి రూ.500 కోట్లు బడ్జెట్ నుండి కేటాయించింది. అయోధ్య పర్యాటక స్థలంగా మారనుంది.కనుక మరో రూ.95 కోట్లు తులసీ స్మారక భవనం పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం కేటాయించింది.

తామొకటి తలిస్తే దైవమొక్కటి తలిచాడు అన్నట్లు అయోధ్య పట్టణంలో చిన్న వ్యాపారులు ఒకటనుకొంటే మోడీ, యోగీలు మరొకటి చేస్తున్నారు. 1980లో భారతీయ జనతా పార్టీ ప్రారంభమైన నాటినుండి అక్కడి వ్యాపారులు బీజేపీ మద్దతుదార్లు. అయోధ్యలో రామమందిరం నిర్మించాలని పట్టుదలతో ఉన్నారు. బాబ్రీ మసీదు విధ్వంసంలో కరసేవకులకు సహకరించారు కూడా. 2020 ఆగస్టు 5న మోడీ మందిర నిర్మాణానికి పునాదిరాయి వేయడంతో వారు ఉప్పొంగిపోయారు. కాని ఆ రాయి తమకే వచ్చి బలంగా తగులుతుందని ఊహించలేని అమాయకులు. వారణాసిలో రోడ్లు వెడల్పు చేసి "కాశీ విశ్వనాద్ కారిడార్" ను నిర్మించిన తరహాలో అయోధ్య పట్టణంలోనూ రోడ్లు వెడల్పు చేస్తున్నారు. పట్టణంలో 13 కి.మీల ట్రంకు రోడ్డు నిర్మాణానికి రూ.797.68కోట్లు యూపీ ప్రభుత్వం కేటాయించింది. ఈ పనిని రెండేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించింది. రోడ్డు వెడల్పు చిన్న వ్యాపారుల నోటికాడి ముద్దను లాగేసుకొంది. పట్టణంలో బుల్‌డోజర్ల రొద నిర్విరామంగా వినిపిస్తోంది. ఆ రొద విన్పిస్తే చాలు చిన్న వ్యాపారుల పైప్రాణాలు పైనే పోతున్నాయి. అంగళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని యోగి ఏడాది క్రితం ప్రకటించారు. కాని ఆ న్యాయం దరిదాపుల్లో కన్పించడం లేదు. రాజ్‌కుమార్ సైని అనే అతను 30ఏళ్లుగా హనుమాన్ గృహ గుడి ముందు చిన్న అంగడిలో పూలు అమ్మేవాడు. రోడ్డు వెడల్పులో ఆ షాపును కూల్చేశారు. ఇప్పుడు రోడ్డుమీద సైని పూలు అమ్ముతున్నాడు. అతని రోజువారి ఆదాయం దాదాపు మూడింట ఒక వంతుకు పడిపోయింది. కుటుంబం కష్టాల పాలైంది.

రోడ్డు వెడల్పులో బ్రిజ్ కిషోర్ పాండే అంగడి, ఇల్లూ రెండూ పోయాయి. ప్రభుత్వం తమ దుస్థితిని గమనిస్తోందో లేదో అర్థం కావడంలేదని పాండే చెప్పారు. మూడు తరాలుగా మేము మా అంగడిలో పూజా సామగ్రి అమ్మేవారం. మోడీజీకి, యోగీజీకి మద్దతు ఇస్తూ వచ్చాం. కాని బుల్‌డోజర్ నా ఇంటి ముందుకే యోగి వస్తుందని నేను ఎప్పుడూ ఊహించలేదని వాపోయాడు. అంగడిని, ఇంటిని కూల్చి రెండు నెలలయింది. ప్రభుత్వం నుండి అందిన నష్ట పరిహారం లక్ష రూపాయలు మాత్రమే. ప్రధానమంత్రి ముద్రయోజన కింద వ్యాపారం కోసం నాలుగేళ్ల క్రితం అతను అప్పు తీసుకొన్నాడు. ప్రతి నెలా వాయిదా డబ్బు కడుతున్నాడు. అప్పు ఇంకా ఉంది. అది ఎలా తీర్చాలని బ్రిజ్ బేలగా ప్రశ్నించారు. మా సమస్యల్ని ప్రభుత్వం ఎలా పరిష్కరించనుందో అర్థం కావడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


> అయోధ్యలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్రారంభాలు, ప్రసంగాల్లో బీజేపీ రాజకీయాల మర్కెటింగ్ హెడ్ మోడీదే అసలు పాత్ర. దేశ వ్యాప్తంగా ఐదు లక్షల గ్రామాల్లో జనవరి 1నుండి 15వ తేదీ వరకు తాత్కాలిక రామ విగ్రహం ముందు ఉంచి పూజించిన అక్షింతలను పంచుతారట. మందిర నిర్మాణానికి 2020 ఫిబ్రవరి నుండి 2023 మార్చి 31 వరకు రూ.90 కోట్లు ఖర్చుచేసినట్లు, అవిపోగా మరో 3వేల కోట్లు తమ దగ్గర నిలువ ఉన్నట్లు ట్రస్టు వెల్లడించింది. రామమందిర నిర్మాణంలో ఇది రెండో దశ మాత్రమే. మందిర నిర్మాణం 2025 జనవరి నాటికల్లా పూర్తవుతుందట. నిర్మాణం పూర్తి కాకుండానే ఇంత తొందరెందుకంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం అన్నది స్పష్టం.



లక్ష్మీకాంత్ తివారి తన షాపులో మత సంబంధమైన పుస్తకాలు అమ్మేవాడు. విస్తరణలో అతని అంగడిలో కొద్ది భాగమే మిగిలింది. ఇప్పుడు పుస్తకాల వ్యాపారం మానేసి పొగాకు వ్యాపారం చేస్తున్నాడు. ప్రతిరోజు రూ. వేయి నుండి రూ.1500 వరకు అతనికి ఆదాయం ఉండేది. ఇప్పుడు ఆ ఆదాయం పోయింది. ఇలాగే ఉంటే మేము భిక్షమెత్తుకొని బతకాల్సిందేనని ఆయన అన్నారు. గతంలో వ్యాపారులు షాపు యజమానుల 25 శాతం అద్దె పెంపుతో ఐదేళ్లకు ఒప్పందం తిరిగి రాసుకొనే వారు. ఇప్పుడు ఐదేళ్లకు బదులు 11 నెలల లీజు ఒప్పందమే చేసుకొంటామని షాపు యజమానులు భీష్మించారు. అంటే ప్రతి 11 నెలలకు అద్దె పెంచుతారన్న మాట. తమ షరతులపై ఒప్పందం పునరుద్ధరించుకోని వారిపై ట్రెస్ పాసర్ కింద వివిధ సెక్షన్లు మోపి కేసులు పెడ్తున్నారు. ముప్పయి నలభై ఏళ్ల క్రితం తమ పేరుపై అంగడిని లీజుకు తీసుకొన్న వృద్ధ తరం నేడు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

బ్రిటిష్ కాలంలోనే బాబ్రీ మసీదుపై వివాదాలు మొదల య్యాయి. 1853లో నిర్మోహీ అనే హిందూతెగ బాబర్ గుడిని కూల్చి మసీదు నిర్మించాడని వాదించింది. ఆ సమయంలో మొదటిసారిగా అక్కడ మత ఘర్షణలు జరిగాయి. ఆ తర్వాత ఆరేళ్లకు బాబ్రీ మసీదును దాని ప్రాంగణాన్ని బ్రిటిష్ పాలకులు రెండుగా చేసి మసీదు ఉన్న భాగాన్ని ముస్లింల ప్రార్థనకు, వెలుపలి భాగాన్ని హిందు వులకు అప్పగించారు. 1990లో బీజేపీ నాయకుడు ఎల్‌కె అద్వానీ రామమందిరంపై దేశవ్యాప్త రథయాత్ర చేశారు. ఆ తర్వాత లోక్ సభలో బీజేపి బలం రెండు స్థానాల నుండి 80 స్థానాలకు పైగా పెరిగింది. మతాన్ని రాజకీయాల్ని జోడించి ఆనాడు బీజేపీ రాజ కీయ ప్రయోజనం పొందింది. ఇప్పుడు ఏకంగా కేంద్ర ప్రభుత్వాన్ని యూపీ ప్రభుత్వం మతంతో జోడించి లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని చూస్తుంది. జనవరి 22న అర్చకుల మంత్రోచ్చారణల మధ్య మోడీ, భగవత్‌ల సమక్షంలో శ్రీరాముడి మూర్తికి ప్రాణ ప్రతిష్ట చేస్తారు. దాంతో రాతి విగ్రహానికి చేతనత్వం కలుగుతుంది. దేవుడు భక్తుల మొక్కులు తీర్చడం మొదలెడ్తాడు. మొక్కు లేని భక్తి లేదు కనుక హుండీలు నిండుతుంటాయి. అనతి కాలంలోనే భక్తులు అయోధ్య శ్రీరాముడిని కుబేరుడిని చేస్తారు. ఢిల్లీలో ప్రధాని లోక్‌సభ ఎన్నికల లోగా అదానీ, అంబానీలను మోడీమరింత అపర కుబేరుల్ని చేస్తారు. అదీ సంగతి.

లోగుట్టు - కనికట్టు



అక్కడొక పచ్చని పొలం
ఎప్పుడూ నవ్వుతూ కనిపించేది
నల్లటి తాచుపామొకటి
దారిలా మారి అమాంతం మింగేసింది

ఇక్కడొక గుట్ట
గంభీరంగా తల ఎత్తుకుని
చూస్తూ కూర్చుని వుండేది
రంగుల మేడొకటి
దాన్ని నిలువునా కబలించేసి
మెడ విరిచి మూలన కూర్చోబెట్టింది

అంతా లోగుట్టు పనితనం
ఎన్నడూ ఎరుగని
కనికట్టు వ్యవహారం

అదిగదిగో అక్కడొక చెట్టు
నిటారుగా నిలబడి
తన కొమ్మల కరచాలనంతో
మనిషిని ఎప్పుడూ పలకరిస్తుండేది
రియల్ రంగమొకటి
రంపంలా మారి కోసి పడేసింది
ఇప్పుడక్కడ
గీతలు గీసిన రంగు రాళ్ళు
పగలబడి నవ్వుతూ కూర్చున్నాయి

ఇదిగో ఇక్కడొక వరి చేను
పచ్చని మెరుపుల్ని పులుముకుని
కళ్ళను మురిపిస్తుండేది
పొగ గొట్టాల కారా?నమొకటి
పచ్చదనంపై నలుపుని చల్లేసి
ఇనుప కమ్మీలను పరిచేసింది

అంతటా లోగుట్టు పనితనం
కనికట్టు కల్లోలం

మింగుడు పడని మనసు
మింగడమెలాగో నేర్చుకున్నాక
లెక్కల్లో కూడికలకై వెంపర్లాడుతోంది
పాలన సంగతి
పాపులకే తెలుసన్నట్టు
కాలం గుర్రంపై స్వారీ చేస్తోంది

- నరెద్దుల రాజారెడ్డి
9666016636

పాలస్తీనా ప్రతిఘటనకు ప్రజాదరణ

- డాక్టర్ కొల్లా రాజమోహన్

2023 అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయిల్‌పై దాడి చేసిన తరువాత గాజాపై ఇజ్రాయిల్ ప్రతీకార బాంబు దాడులతో యుద్ధం మరింత వికృతరూపం ధరించింది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కార్పెట్ బాంబుదాడులను సాగిస్తోంది. కొరియా, వియత్నాం యుద్ధాలలో ఒక్క అంగుళం కూడా వదలకుండా కార్పెట్ బాంబు దాడులను చేసి అమెరికా మారణహోమాన్ని సృష్టించింది. అదే చరిత్రను పునరావృతం చేస్తూ, ఇజ్రాయిల్ సైన్యం నాన్‌స్టాప్ బాంబు దాడులు చేస్తూ, గాజాలో ఇండ్లను భూమట్టం చేస్తూ శ్మశానానందాన్ని పొందుతుంది. తనపై దాడి చేసిన హమాస్ వారిని పట్టుకోలేక, 21 వేలమందికి పైగా సామాన్య అమాయక ప్రజలను హతమార్చింది. ఇందులో 70 శాతం మంది చిన్న పిల్లలు, మహిళలతో పాటుగా జర్నలిస్టులు, డాక్టర్లు కూడా వున్నారు. తీవ్ర అననుకూల పరిస్థితులలో వార్తలను సేకరిస్తూ, సంఘర్షణలను, బాంబుదాడులను చిత్రీకరిస్తూ 90 మంది జర్నలిస్టులు తమ ప్రాణాలనర్పించారు. హ్యూమన్ రైట్స్ వాచ్ గత వారం ఇజ్రాయిల్ ప్రభుత్వం యుద్ధ నేరానికి పాల్పడిందని ఆరోపించింది. ప్రజలకు ఆహారం, నీరు అందకుండా కృత్రిమ కరువును సృష్టించి ప్రజల ప్రాణాలను తీస్తున్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూని ఈ నాటి హిట్లర్ అని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ అన్నారు. అంతేకాకుండా 'గాజాపై ఈ పిచ్చి దాడులను ఆపేయాలి. ఇజ్రాయిల్ వెంటనే ఈ మాడ్నెస్‌ని, దాడులను ఆపాలి.' అన్నారు. పాలస్తీనా ప్రజలకు అండగా తామున్నామంటూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా ప్రదర్శను ఇస్తాంబుల్ పట్టణంలో నిర్వహించారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీమ్, మలేసియా ఒక స్వతంత్ర సార్వభౌమ దేశమని, అమెరికా ఒత్తిడులకు లొంగమన్నారు. తమ హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న పాలస్తీనియన్లకు పూర్తి సహకారమందిస్తామని పెద్ద ప్రజా ప్రదర్శనను నిర్వహించారు. కొలంబియా అధ్యక్షుడు పెట్రో. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫాస్, అమెరికా, జర్మనీ, బ్రిటన్, ప్రపంచ ప్రజలు గాజా ప్రజలకు అండగా వుంటామన్నారు.

మానవ కల్పిత కరువు

గాజాలోని పాలస్తీనియన్లకు అవసరమయిన ఆహారంలో కేవలం పది శాతం మాత్రమే అందుతున్నదని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. UN ఏజెన్సీలు, NGOలు, సహాయసంస్థల భాగస్వామ్యం అయిన ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ ప్రచురించిన ఒక నివేదికలో, గాజాలో ఉన్న కుటుంబాలు, ఆకలి సంక్షోభంలో తీవ్రమైన ఆహార అభద్రతతో బాధపడుతున్నట్లు పేర్కొంది. గాజాలోని మొత్తం 23 లక్షల జనాభా అతిపెద్ద మానవ కల్పిత కరువు ప్రమాదాన్ని ఎదుర్కొంటోందని హెచ్చరించింది. తక్షణ కాల్పుల విరమణ కోసం ఐ.రా.స పిలుపునిచ్చేందుకు వీల్లేదని అమెరికా వీటోని ప్రయోగించి తన సామ్రాజ్యవాద స్వభావాన్ని మరోసారి నిరూపించుకున్నది. గాజాలో మానవతావాద పరిస్థితి మరింత భయంకరంగా మారడంతో ఇజ్రాయిల్ సైనిక చర్య సమర్థించలేనిదిగా మారడంతో, టెల్ అవీవ్ బలమైన మద్దతుదారు అయిన యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, బ్రిటన్‌లలో కూడా ప్రజలు తిరగబడుతున్నారు. ప్రభుత్వాలు ఇరుకున పడుతున్నాయి.ఎర్ర సముద్రంలోని "ఇజ్రాయెల్-లింక్డ్" నౌకలపై యెమెన్ హౌతీ మిలీషియా వారి దాడులను తీవ్రతరం చేయడంతో వివాదం మధ్యప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తోంది. ఇజ్రాయిల్-పాలస్తీనాకు పరిమితమయిన యుద్ధభూమి సముద్రానికి మారింది.

పాలస్తీనాకు మద్దతిస్తున్న హౌతీ రెబెల్స్ ఎర్రసముద్రాన్ని (రెడ్‌సీ) యుద్ధ క్షేత్రంగా మార్చుకుని ఇజ్రాయిల్‌తో సంబంధమున్న దేశాల నౌకలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులను చేస్తున్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో ముఖ్యమైన నౌకా రవాణా రంగంలో అత్యంత కీలకమైన మార్గం ఎర్రసముద్ర నౌకా మార్గం. ఈ మార్గం ద్వారానే అమెరికా, ఐరోపా దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలతో వ్యాపారం చేసి లాభాలను ఆర్జిస్తున్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగిరాకుండా ఈజిప్ట్‌లోని సూయజ్ కాలువ-ఎర్రసముద్రం మీదుగా అంతర్జాతీయ వాణిజ్యం సాగుతోంది. బాబ్ ఎల్ మండెప్ జలసంధి వద్ద మార్గం చాలా సన్నగా 29 కి.మీ. మాత్రమే వుండటం వలన సముద్ర నౌకలపై దాడులకు అనువుగా వుంది. దగ్గరలో వున్న ఎమెన్‌ను స్థావరంగా చేసుకుని హౌతీ రెబెల్స్ వాణిజ్య నౌకలపై దాడుల ద్వారా, అంతర్జాతీయ వాణిజ్య సమాజాన్ని గాజాలో మారణహోమాన్ని ఆపమని కోరుతున్నారు. ఇజ్రాయిల్, అమెరికా యూరప్‌లను హడలెత్తిస్తున్నారు. మొత్తం అంతర్జాతీయ సమాజానికి అల్టిమేటం ఇస్తున్నారు. అమెరికా నేతృత్వంలోని పది దేశాల మిలిటరీ బలగాలను ఎర్రసముద్రంలోకి దించి హౌతీలను ఎదుర్కోవాలని అమెరికా "ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్" వ్యూహాలను రచిస్తున్నది. యుద్ధనౌకల పహారాతో సముద్ర నౌకలను దాడుల నుండి రక్షించటానికి ఎర్రసముద్ర (రెడ్ సీ) సంకీర్ణ రక్షణ కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది. ఈ కూటమిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బహరైన్, సేచెలెస్, స్పెయిన్, నార్వే, నెదర్లాండ్, కెనడా, ఇటలీతో పది దేశాలున్నాయి. ప్రాంతీయ దేశాలలో బలమైన సౌదీ అరేబియా, ఈజిప్ట్ చేరలేదు. ఒక్క బహ్రైన్ దేశం ఈ కూటమిలో చేరింది. బహ్రైన్ దేశం జనాభాలోనూ, వైశాల్యంలోనూ, సైనికశక్తిలో కూడా చిన్నదేశమే. కూటమిలో చేరటానికి అన్ని నాటో దేశాలు ఉత్సాహం చూపటం లేదు.

గాజాపై దాడులు ఆపకపోతే ప్రపంచ ఇంటర్నెట్ పై కూడా దాడి చేస్తామని హౌతీలు హెచ్చరించారు. బాబ్ ఎల్ మండెప్ జలసంధికి దగ్గర సముద్ర భూగర్భజలాల నుంచి వెళ్తున్న సముద్ర కేబుల్ నెట్‌వర్క్ వైర్‌లను కత్తిరించేస్తామన్నారు. ప్రపంచంలో వున్న ఇంటర్నెట్ డేటా 99 శాతం సబ్‌మెరైన్ కేబుల్స్ ద్వారానే జరుగుతుంది. హౌతీలు కొత్తగా నౌకల పైననే కాకుండా, ప్రత్యక్షంగా అమెరికా యుద్ధనౌకలపైనా, ఇజ్రాయిల్ పోర్టల్‌లపై కూడా దాడులను మొదలెట్టారు. అమెరికా యుద్ధనౌకలు హౌతీల మిస్సైల్ దాడిని ఆపలేకపోయాయి. వందలకొలదీ నౌకలు సముద్రంలో లంగరు వేసి ఆగిపోయాయి. అతి పెద్ద, యం.ఎస్.సీ యునైటెడ్ వాణిజ్య నౌకపై డిసెంబర్ 26న హౌతీ మిలిటరీ మిస్సైల్‌తో దాడి చేసినట్లుగా వెల్లడించింది. గెలక్సీ లీడర్ అనే ఇజ్రాయిల్ వ్యాపారి నౌకను హైజాక్ చేసి 25 మంది సిబ్బందిని ఎమెన్‌లో నిర్బంధించారు. ఇజ్రాయిల్‌తో అంటకాగుతున్న ఇండియా నౌకలను కూడా వదలలేదు. ఇండియా వస్తున్న ఎం.వి.కెమ్.ఫ్లూటో నౌకపైనా, సౌదీ నుండి వస్తున్న ఎం.వి.సాయిబాబా నౌకల పైన కూడా డ్రోన్ దాడులు జరిగాయి. భారతదేశం మూడు యుద్ధనౌకలను కాపలాగా పంపించింది. అందులో "ఐ యస్ యస్ మారముగో"గైడెడ్ మిస్సైల్ విధ్వంసక నౌక కూడా వుంది.



> పాలస్తీనాకు మద్దతిస్తున్న హౌతీ రెబెల్స్ ఎర్రసముద్రాన్ని (రెడ్‌సీ) యుద్ధ క్షేత్రంగా మార్చుకుని ఇజ్రాయిల్‌తో సంబంధమున్న దేశాల నౌకలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులను చేస్తున్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో ముఖ్యమైన నౌకా రవాణా రంగంలో అత్యంత కీలకమైన మార్గం ఎర్రసముద్ర నౌకా మార్గం. ఈ మార్గం ద్వారానే అమెరికా, ఐరోపా దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలతో వ్యాపారం చేసి లాభాలను ఆర్జిస్తున్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగిరాకుండా ఈజిప్ట్‌లోని సూయజ్ కాలువ-ఎర్రసముద్రం మీదుగా అంతర్జాతీయ వాణిజ్యం సాగుతోంది. బాబ్ ఎల్ మండెప్ జలసంధి వద్ద మార్గం చాలా సన్నగా 29 కి.మీ. మాత్రమే వుండటం వలన సముద్ర నౌకలపై దాడులకు అనువుగా వుంది. దగ్గరలో వున్న ఎమెన్‌ను స్థావరంగా చేసుకుని హౌతీ రెబెల్స్ వాణిజ్య నౌకలపై దాడుల ద్వారా, అంతర్జాతీయ వాణిజ్య సమాజాన్ని గాజాలో మారణహోమాన్ని ఆపమని కోరుతున్నారు.

ప్రపంచ ప్రజలు ఉద్యమించాలి

నౌకలు రెడ్‌సీ ద్వారా రోజుకి 16 నాటికల్ మైళ్ళ వేగంతో ప్రయాణించి 25 రోజులలో యూరప్‌ని చేరగలుగుతున్నాయి. ఎర్రసముద్రాన్ని తప్పించి ఆఫ్రికా చుట్టూ తిరిగి గుడ్ హోప్ మార్గం ద్వారా ప్రయాణించటానికి 43 రోజులు పడుతుంది. వ్యయ ప్రయాసలకోర్చి రూట్ మార్చే ప్రయాణానికి తొమ్మిది రోజుల నుండి 30 రోజులు ఆలస్యమవుతుంది. 15 రోజులు ప్రయాణకాలం పెరిగితే నౌకకు ఇంధనం ఖర్చు అదనంగా 10 లక్షల డాలర్లవుతాయి. వందకుపైగా వాణిజ్య నౌకలు రూటు మార్చుకున్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగి వెళ్తున్నాయి. ఆయిల్ ధరలు మూడు శాతం పెరిగి ఒక బారల్ చమురు ధర 80 డాలర్లకు చేరింది. బీమా కంపెనీలు ప్రతి కంటైనర్ మీద 700 డాలర్ల సర్‌ఛార్జి విధిస్తున్నారు. నిత్యావసరవస్తువులన్నిటికీ ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధారపడిన అమెరికా యూరప్ దేశాలు సరుకుల రవాణా ఆలస్యాన్ని భరించలేవు. ఖర్చు పెరుగుతుంది. ఆసియా దేశాలకు చమురు సహజ వాయువు దిగుమతులు కష్టవుతాయి. ప్రపంచవ్యాపితంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణం సంభవించి ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రమాదంగా పరిణమించిన సమస్యను పరిష్కరించాలంటే గాజాపై ఇజ్రాయిల్ 83 రోజుల మానవ హననాన్ని ఆపేటట్లుగా ప్రపంచ ప్రజలు ఉద్యమించాలి.

టెక్నాలజీ, ఆయుధాలు సమస్యలన్నిటినీ పరిష్కరిస్తాయనే విశ్వాసం అన్నిసార్లూ వాస్తవం కాదని పాలస్తీనీయులు, హౌతీలు నిరూపించారు. ప్రపంచంలో అత్యంత ఆధునిక టెక్నాలజీ సహాయంతో ఏదైనా ముందే కనుక్కోగలమనే ఇంటలిజెన్స్ నెట్‌వర్క్ వున్నదనుకుని విర్రవీగే ఇజ్రాయిల్ ప్రభుత్వం, హమాస్ దాడిని ముందే పసిగట్టలేకపోయింది. హఠాత్తుగా జరిగిన అక్టోబర్ 7 దాడిని జీర్ణించుకోలేక సాగిస్తున్న విశృంఖల దాడులు హమాస్‌ని పట్టుకోవటంలో విఫలం చెంది విచక్షణారహితంగా సామాన్య ప్రజలను హతమారుస్తున్నారు. 200 డాలర్లతో తయారయ్యే డ్రోన్‌లతో, లక్షలకోట్ల డాలర్ల విలువ చేసే నౌకలను హౌతీలు హడలెత్తిస్తున్నారు. లక్షల కోట్ల అంతర్జాతీయ వాణిజ్యం సంక్షోభంలోకి జారేటట్లున్నది. వరస ఎదురుదెబ్బలు తింటూ, డాలర్ పతనం ప్రారంభమై, ఉక్రెయిన్‌లో కూడా భంగపడబోతున్న అమెరికాకు ఇజ్రాయిల్ దుశ్చర్యలను చివరకంటా బలపరచటం సాధ్యం కాదు. ప్రజలే చరిత్రను నిర్మిస్తున్నారు.

కాంగ్రెస్‌లోకి ఈటల?

ట్విట్టర్ వేదికగా జోరుగా ప్రచారం
టీపీసీసీ అధికార ప్రతినిధి కూడా ట్వీట్
బీజేపీ ఎంపీ, మాజీ ఎంపీ కూడా కాంగ్రెస్‌లోకి అంటూ..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో 'ఐక్యంగా ముందుకెళ్లండి..నేతల మధ్య ఆధిపత్యపోరు లేకుండా పనిచేస్కోండి.. తెలంగాణలో ఎక్కువ ఎంపీ స్థానాలు గెలిపించండి' అని మందలించి అమిత్‌షా ఇలా ఢిల్లీకి వెళ్లారో లేదో ఆ పార్టీలో మళ్లీ కవలవరం మొదలైంది. బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతున్నది. 'త్వరలో కాంగ్రెస్‌లోకి తెలంగాణ బీజేపీ సీఎం అభ్యర్థి!' అంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్‌రెడ్డి ట్వీట్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నది. ఎక్స్‌లో కాంగ్రెస్ ఫర్ తెలంగాణ అకౌంట్‌లోనూ 'పొలిటికల్ బ్రేకింగ్..ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన, బీజేపీ సీఎం అభ్యర్థి కాంగ్రెస్‌లోకి రాబోతున్నారు' అంటూ 6 టైమ్స్‌లో 'ఈ' అనే అక్షరాన్ని ప్రత్యేకంగా కోడ్స్ పెట్టి హైలెట్ చేయడం కూడా ఈటలనుద్దేశించే అని ప్రచారం జరుగుతున్నది. ఇది బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని, జాతీయ నాయకత్వాన్ని కలవరపడుతున్నది. ఈటలతో పాటు బీజేపీకి చెందిన ఓ ఎంపీ, మరో మాజీ ఎంపీ కూడా పువ్వు పార్టీని వీడి హస్తం గూటిలో చేరబోతున్నారని గాంధీభవన్ నుంచి లీకులు వస్తుండటంతో బీజేపీ అధిష్టానం అలర్ట్ అయ్యి వారిని బుజ్జగింపుల పర్వం మొదలుపెట్టినట్టు తెలిసింది.

మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతోనే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టాం

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఈఎన్‌సీ మురళీధర్
- పాత విషయాలనే ఏకరవు పెట్టిన వైనం

మేడిగడ్డ నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

గత ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతోనే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టామని ఈఎన్ సీ మురళీధర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రుల బృందం ముందు శనివారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆయన వివరాలను తెలిపారు. ప్రతి ఏటా గోదావరిలో 3 వేల టీఎంసీల నీరు వృధాగా పోతుందనీ, దీనిని సద్వినియోగం చేసుకునేందుకు గత ప్రభుత్వం మొదట ప్రాణహిత ప్రాజెక్టు చేపట్టినప్పటికీ 152 మీటర్ల ఎత్తులో దాన్ని ప్రతిపాదించడం వల్ల మహారాష్ట్రలో చాలా భూభాగం దెబ్బతింటుందనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని అన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పలు మార్లు జరిగిన చర్చలు విఫలం కావడంతో 148 మీటర్లకు ప్రాజెక్టును కుదించాల్సి వచ్చిందన్నారు. ఆ తర్వాత నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాజెక్టును పక్కనపెట్టి రీడిజైన్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. ఆ ప్రాజెక్టు వల్ల 19.63 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతోపాటు మరో 18 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు.. ఈ ప్రాజెక్టు వల్ల 13 జిల్లాలు లబ్ధి పొందుతాయని తెలిపారు. అయితే ప్రాజెక్టు ఇంకా పూర్తి కానందున కేవలం ఒక లక్ష ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చాయని తెలిపారు . మేడిగడ్డ డ్యామ్ ఏడో బ్లాక్ వద్ద 20వ నెంబర్ పిల్లర్ 1.256 మీటర్లు కుంగిందని తెలిపారు. అక్కడ కాపర్ డ్యాం నిర్మాణం అనంతరం మరమ్మతులు లేదా పునర్ నిర్మాణం చేయనున్నట్టు తెలిపారు. నిపుణుల సూచన మేరకు కొత్త గేట్లు అమర్చనున్నట్టు చెప్పారు. అయితే మంత్రులు ఆరోపించినట్టుగా గత ప్రభుత్వం ఒత్తిడి వల్ల గాని తప్పిదాల వల్ల గాని కాళేశ్వరం ప్రాజెక్టుకు నష్టం జరిగిందనే విషయాన్ని మాత్రం ఈఎన్‌సీ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు.

ఆర్టీసీ కార్మికులకు వనభోజనాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు వనభోజనాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) నిర్ణయించింది. ఈ మేరకు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. రెండేండ్లుగా ఆర్టీసీ కార్మికులు కష్టపడుతున్నారనీ, వారికి కాస్తంత రిలీఫ్ కల్పించేందుకు వనభోజనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. దీనికోసం నిధుల్ని కూడా కేటాయించారు. 500 మందికంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉంటే రూ.75 వేలు, 501 కంటే ఎక్కువ ఉంటే లక్ష రూపాయలు చొప్పున నిధులను కేటాయిస్తున్నట్టు తెలిపారు. జనవరి 3 నుంచి 10 తేదీ లోపు 'వనభోజనాలు' కార్యక్రమాలు పూర్తిచేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించి డిపో మేనేజర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికకు ఓటర్ల నమోదు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నిక నిర్వహణ కోసం ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని ఆదేశించింది. ఈ స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్సీ స్థానానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. దానిలో భాగంగా 2023 నవంబర్ 1వ తేదీ నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తయిన ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆదేశించింది. దీనికి సంబంధించిన పబ్లిక్ నోటీస్‌ను శనివారం విడుదల చేస్తారు. ఓటర్ల నమోదు, డ్రాఫ్ట్ జాబితా విడుదల, సవరణలు, ఫిర్యాదుల పరిష్కారం సహా తుది జాబితా విడుదల ప్రక్రియ 2024 ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి పవన్ దివాన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు లేఖ రాసారు. దాన్ని యథాతథంగా అమలు చేయాలని వికాస్‌రాజ్ రాష్ట్ర ఎన్నికల అధికారుల్ని ఆదేశించారు.

పార్లమెంట్ ఎన్నికలకు సహకరించండి : రాజకీయపార్టీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి

పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో రాజకీయపార్టీలు సహకరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారంనాడాయన తన కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఎన్నికల ఏర్పాట్లను వారికి వివరించారు. ఫిబ్రవరి 8వ తేదీ ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామన్నారు. జనవరి 6వ తేదీ ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఎలక్టోరల్స్ ముద్రించి, జనవరి 6 నుంచి 22వ తేదీ వరకు ఫిర్యాదులు, సలహాలు స్వీకరించి, పరిష్కరిస్తామని తెలిపారు. దీనికోసం జనవరి 20, 21 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఓటర్ల సంఖ్య మొత్తంగా 3 కోట్ల 28 లక్షల 44వేల 894 కాగా, వారిలో 1,64,25,784 మంది మహిళా ఓటర్లు, 2,668 ట్రాన్స్‌జెండర్లు, 15,396 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని వివరించారు. రాష్ట్రంలోని పోలింగ్ స్టేషన్లు, ఇతర వివరాలను పార్టీల ప్రతినిధులకు చెప్పారు. పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు.

నకిలీ ఔషధాల రాకెట్ గుట్టురట్టు

- పువ్వాడ లక్ష్మణ్ తదితరులు అరెస్ట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి నకిలీ ఔషధాల రాకెట్‌ను ఛేదించింది. యాంటీ బయాటిక్స్, హైపర్ టెన్షన్, కొలెస్ట్రాల్ తదితర ఔషధాలకు బ్రాండెడ్ ఫార్మా కంపెనీల లేబుళ్లను అతికించినట్టు అధికారులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ట్రాకన్ కొరియర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా వస్తున్నట్టు తెలుసుకున్నారు. దీంతో హైదరాబాద్‌లోని దిల్‌సుక్‌నగర్, ఉప్పల్‌లోని సదరు కొరియర్ కార్యాలయాలపై దాడి చేసి 14.5 కిలోలు, 13.34 కిలోల కంటైనర్లను గుర్తించారు. ఇవి ఉత్తరాఖండ్ రాంనగర్‌రోడ్‌లోని అమర్ ఫార్మాస్యూటికల్స్ నుంచి హైదరాబాద్ లోని పువ్వాడ లక్ష్మణ్ కోసం పంపించినట్టు తెలుసుకున్నారు. దీంతో పువ్వాడ లక్ష్మణ్ ఫోన్ నెంబర్ ద్వారా దిల్‌సుక్‌నగర్‌లోని శివగంగ థియేటర్ సమీపంలోని బార్ వద్ద ఉన్నట్టు తెలుసుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లకు న్యాయం జరగలేదు

- ఆర్టికల్ 370 రద్దును సమర్థించడంపై రివ్యూ పిటిషన్
- త్వరలో సుప్రీంకోర్టులో దాఖలు చేస్తాం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు యూసఫ్ తరిగామి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్టికల్ 370 రద్దును సమర్థించే నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మహమ్మద్ యూసఫ్ తరిగామి వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజంలోని భాగస్వామ్యవాదులతో కలిసి సుప్రీంకోర్టులో త్వరలో రివ్యూ పిటిషన్ వేస్తామని చెప్పారు. డిసెంబర్ 11న ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 1019 ఆగస్టు 5న జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది.

ఈ నేపథ్యంలో తరిగామి జమ్మూ కాశ్మీర్‌లో మీడియాతో మాట్లాడారు. 'తలుపులు తెరిచి ఉన్నాయి. మన కోసం తలుపులు తెరుచుకోవడం లేదని మనం ఎందుకు అనుకోవాలి. గతంలో, ఆర్టికల్ 370 రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ మేం సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పుడు, చాలా మంది నిరాశావాదులు, మమ్మల్ని నిరుత్సాహపరిచారు' అన్నారు. 'కానీ రాజకీయ నాయకుడిగా, ఈ దేశ పౌరుడిగా, రివ్యూ పిటిషన్ దాఖలు చేసే అవకాశముంది. కొందరు రిటైర్డ్ న్యాయమూర్తులూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది' అని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో తీవ్ర అన్యాయం జరిగింది. ఇది జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కులపై దాడి అని తరిగామి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించాలంటూ అప్పీలు చేస్తాం. మా చర్చలు కొనసాగుతున్నాయి. దరఖాస్తులు పరిశీలించబడుతున్నాయి' అని ఆయన అన్నారు.

'తప్పుదోవ పట్టించే కథనాలు'

జమ్మూ కాశ్మీర్‌ను పీడిస్తున్న ఉగ్రవాదం, ఇతర దుష్పరిణామాలకు ఆర్టికల్ 370 కారణమని తప్పుడు కథనంపై తరిగామి విచారం వ్యక్తం చేశారు. కేంద్రంలోని వరుస పాలనల వల్ల ఆర్టికల్ 370 క్రమంగా క్షీణించిందని, ప్రజాస్వామ్య ప్రక్రియను ఢిల్లీ ప్రభావితం చేసి, చివరికి ఆర్టికల్ 370 'బొమ్మ'గా మార్చిందని ఆయన విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థించేందుకు తప్పుదారి పట్టించే కథనాలు నిర్మించారని తరిగామి దుయ్యబట్టారు. 'జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ 2017లో జీఎస్టీని ఆమోదించడం ఇటీవలి కాలంలో అలాంటి ఉదాహం ¨ఇలలో ఒకటి. ఆర్టికల్ 370ని ఆమోదించే సమయ ంలో ఊహించని విధంగా 42 రాజ్యాంగ ఉత్తర్వులు కేంద్ర జోక్యం పరిధిని పొడిగించాయి' అని తెలిపారు.

డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై ఉక్కుపాదం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

'రాష్ట్రంలో పెరిగిపోతున్న డ్రగ్స్, సైబర్ నేరాలు మహిళలపై వేధింపులు అరికట్టడానికి పోలీసు శాఖ జీరో టాలరెన్స్‌తో వ్యవహరిస్తున్నది. పోలీసు శాఖలో పోస్టింగ్‌లు, పదోన్నతుల్లో ఎలాంటి పైరవీలకు ఆస్కారమివ్వం. మావోయిస్టులు, ఉగ్రవాదుల కార్యకలాపాలపై డేగ కన్ను వేస్తాం. పేద ప్రజలకు అండదండగా నిలుస్తాం. రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్ఠను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం' ఇది మా పోలీసు శాఖ వచ్చే ఏడాదిలో ఎంచుకున్న ప్రధాన లక్ష్యాలు అని రాష్ట్ర పోలీసు శాఖ చీఫ్ డాక్టర్ రవిగుప్తా ప్రకటించారు. రాష్ట్రంలో ఈ ఏడాది శాంతిభద్రతలు, నేరాలపై వార్షిక నివేదికను విలేకరుల సమావేశంలో రవి గుప్తా శుక్రవారం ఆవిష్కరించారు. శాంతిభద్రతలు, నేరాలకు సంబంధించి గతేడాదితో పోలుస్తూ అనేక అంశాలను వివరించారు.ప్రజావాణి, ప్రజా పాలన అన్న ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా అధికారులు రోజువారి విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశామని రవిగుప్తా తెలిపారు. పోలీసు సాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ చట్ట ప్రకారం న్యాయం చేస్తామనీ, మరీ ముఖ్యంగా అణగారిన వర్గాల ప్రజలకు మరింత చేరువవుతామని చెప్పారు. బేసిక్ పోలిసింగ్ విధానంలో ప్రజ లకు దగ్గరవుతామనీ, నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తామని తెలిపారు. 2024లో డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల జీరో టాలరెన్స్ విధానం అనుసరి స్తామని డీజీపీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీ (ఏడీసీ)లు ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్స్‌తో సంబంధమున్నవారిపై చట్టప్రకారం చర్యలుంటాయనీ, పీడీ యాక్ట్ నమోదు చేయటంతో పాటు ఆస్తులు అటాచ్ చేస్తామని హెచ్చరించారు.

గతంతో పోలిస్తే 2023లో నేరాల సంఖ్యలో స్వల్ప పెరు గుదల నమోదె ందన్న డీజీపీ.. అందుకు కారణం సైబర్ నేరాలు పెరగటమేనని చెప్పారు. ఈ ఏడాది పండు గలు, ఎన్నికలు ప్రశాం తంగా జరిగా యని తెలిపారు. బేసిక్ పోలీసింగ్ ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు. పోలీసులు డ్రగ్స్, సైబర్ నేరాలు అనే రెండు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చిందనీ, అందుకు తగ్గ వనరులు సమకూర్చి ఇటీవలే ఏడీజీ స్థాయి అధికారిని నియమించిందని తెలిపారు. మావోయిస్టు కదలికల్ని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామనీ, మావోయిస్టు ప్రభావిత మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పటిష్ట భద్రత కొనసాగిస్తున్నామని చెప్పారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని డీజీపీ తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 14 జిల్లాల్లో భరోసా కేంద్రాలు విస్తరించామన్నారు. షీ టీమ్స్‌కు 10766 ఫిర్యాదులు అందాయనీ, 850 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని చెప్పారు.

మహిళలపై పెరిగిన నేరాలు

మహిళలపై నేరాల్లో పెరుగుదల నమోదైంది. గతేడాది 18075 కేసులు నమోదు కాగా.. 2023లో ఆ సంఖ్య 19,013గా ఉన్నది. ఈ ఏడాది మహిళలపై నేరాలు 5.19 శాతం పెరిగాయి. వరకట్న వేధింపుల్లో 4.27 శాతం పెరుగుదల నమోదైంది. లైంగికదాడులు 2284, వరకట్న హత్యలు 33, వరకట్న వేధింపులతో మృతి చెందినవారు 132 మంది, వరకట్న వేధింపులు 9458, హత్యలు 213, కిడ్నాప్‌లు 884 కేసులు నమోదయ్యాయి. చిన్నారులపై లైంగిక వేధింపుల కేసుల్లో 0.24 శాతం తగ్గుదల నమోదైంది. కాగా, రాష్ట్రంలో ఐసిస్ ఉగ్రవాదుల కదలికలను మొదట ఎన్ఐఏ కనిపెట్టటంపై విలేకరులు వేసిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ ఈ విషయంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ సైతం ఎన్ఐఏతో సమన్వయమై పని చేస్తున్నదని డీజీపీ స్పష్టం చేశారు. మావోయిస్టుల కదలికల పైన సరిహద్దు రాష్ట్రాలతో సమన్వయమై రాష్ట్ర పోలీసులు పని చేస్తున్నారని ఆయన మరో ప్రశ్నకు జవాబిచ్చారు. ఓడిపోయిన తాజా మాజీ ఎమ్మెల్యేలకు సెక్యూరిటీని తగ్గించారని ఆయన దృష్టికి తీసుకురాగా.. ఆ అంశం పూర్తిగా సెక్యూరిటీ రివ్యూ కమిటీ విచారించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐపీఎస్ అధికారులు సంజయ్‌కుమార్ జైన్, షికా గోయెల్, విజయ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేరాలు, సైబర్ క్రైమ్ పెరుగుదల.. తగ్గిన శిక్షలు

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల్లో పెరుగుదల నమోదైంది. ఈ సారి నవంబర్ చివరి వరకు 41,511 కేసులు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం కేసుల్లో పెరుగుదల 9 శాతంగా ఉన్నది. ఈ ఏడాది మొత్తం ఆస్తి నష్టం రూ. 151.78 కోట్లు కాగా.. రూ. 80.81 కోట్లు రికవరీ అయ్యాయి. గతేడాది రికవరీ రేటు 50 శాతం ఉండగా.. ఈ సారి 53.82 శాతానికి పెరిగింది. సైబర్‌క్రైమ్‌లో 18 శాతం పెరుగుదల నమోదైంది. గతేడాది 13895 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 16339 కేసులు నమోదయ్యాయి. గతేడాది 168 కేసుల్లో జీవిత ఖైదు పడగా.. అది ఈ సారి 232 కేసుల్లో ఉన్నది. అన్ని కేసుల్లో శిక్షల శాతం ఈ ఏడాది 41 శాతంగా ఉన్నది. గతేడాది ఇది 43 శాతంగా ఉంటే.. ఈ సారి 2 శాతం తగ్గుదల నమోదైంది.

మహాలక్ష్మి పథకాన్ని వ్యతిరేకిస్తూ..గజ్వేల్‌లో ఆటో కార్మికుల నిరసన

- ఆర్టీసీలో ఉద్యోగం కల్పించండి

నవ తెలంగాణ -గజ్వేల్

మహాలక్ష్మి పథకాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం గజ్వేల్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. 500 ఆటోలతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ఆటో డ్రైవర్లను ఆర్టీసీలో డ్రైవర్‌గా, హెల్పర్‌గా తీసుకోవాలన్నారు. ఆటో సేవలను ప్రభుత్వ సంస్థలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లను త్వరలో ఆదుకోవాలన్నారు. లేదంటే ఆటో కార్మికులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. తమకు న్యాయం చేయాలని, లేకుంటే తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- ఐలు మహాసభలో మాజీ న్యాయమూర్తి ఎస్. మురళీధర్
- ఘనంగా ప్రారంభమైన ఐలు 14వ అఖిల భారత మహాసభ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మతోన్మాదం, మతపరమైన ధ్రువీకరణ శాంతి భద్రతలకు ముప్పు తెచ్చాయని పంజాబ్, ఒరిస్సా, హర్యానా రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎస్. మురళీధర్ అన్నారు. దేశ ప్రజలు అయోమయంలో ఉన్నారనీ, వారికి దారి చూపాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అన్నదే నేటి నినాదమని తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)14వ మహాసభ గురువారం ప్రారంభమైంది. ఈ మహాసభను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దీపక్ గుప్తా ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్ మాజీ న్యాయశాఖ మంత్రి, ఐలు సీనియర్ నాయకుడు రబిలాల్ మైత్రా పతకావిష్కరణ చేశారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఆహ్వాన సంఘం కమిటీ చైర్మెన్ జస్టిస్ ఎకె గంగూలీ స్వాగతోపన్యాసం చేశారు. ప్రారంభ సమావేశానికి ఐలు ఆలిండియా అధ్యక్షుడు బికాష్ రంజన్ భట్టాచార్య అధ్యక్షత వహించారు. ఐలు ప్రధాన కార్యదర్శి పివి సురేంద్రనాథ్ కార్యాచరణ నివేదికను సమర్పించారు.

అంతకు ముందు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎస్. మురళీధర్ మాట్లాడుతూ 'చట్టం, ప్రజాస్వామ్యం' అనే అంశంపై మాట్లాడారు. ప్రజలందరికీ న్యాయం అందాలని, అందుకోసం ఐలు పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో చట్టం చాలా కీలకమైందన్నారు. అట్టడుగు వర్గాల వారికి చట్టాలు అందుబాటులోకి రావాలని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహాసభకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఘనంగా ప్రారంభమైన ఐలు 14వ అఖిల భారత మహాసభ

ఐలు 14వ అఖిల భారత మహాసభ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హౌరా నగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అశోక్ బికాష్ మంచ్, నారా నారాయన్ గుప్తా నగర్‌లో మతోన్మాదంపై పోరాటం, సేవ్ రాజ్యాంగం, సేవ్ ప్రజాస్వామ్యం నినాదంతో ఈ మహాసభలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు తమ తమ రాష్ట్రాల్లో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే పోరాటలను వివరించారు.

నివేదికపై చర్చలు...

శుక్రవారం రెండో రోజు ప్రధాన కార్యదర్శి నివేదికపై సాధారణ చర్చలో 26 రాష్ట్రాల నుంచి 81 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చకు ఐలు ప్రధాన కార్యదర్శి పివి సురేంద్రనాథ్ శనివారం సమాధానమిస్తారు. అనంతరం అఖిల భారత కమిటీ ఎన్నికతో మహాసభ ముగుస్తుంది.

మీడియా స్వేచ్ఛపై దాడి

దేశంలో మీడియా స్వేచ్ఛపై దాడి జరుగుతుందని టెలిగ్రాఫ్ దినపత్రిక ఎడిటర్ ఆర్. రాజగోపాల్ అన్నారు. ఐలు మహాసభలో మీడియా స్వేచ్ఛ, ఆధిపత్యం అనే అంశంపై జరిగిన సెమినార్‌లో టెలిగ్రాఫ్ దినపత్రిక ఎడిటర్ ఆర్ .రాజగోపాల్ మాట్లాడారు.

మీడియాలో ఆధిపత్యం పెరిగిపోయిందని అన్నారు. కొంత మంది చేతుల్లోనే ప్రధాన మీడియా స్రవంతి ఉందని, ప్రజా సమస్యలు పక్కదారి పడుతున్నాయని అన్నారు. మీడియా రంగంలోకి కార్పొరేట్ దిగ్గజాలు ప్రవేశించి, మీడియా విలువలను దిగజార్చాయని విమర్శించారు. ప్రభుత్వాల కనుసన్నల్లో మీడియా సంస్థలు నడుస్తున్నాయని తెలిపారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళ్తే దాడులను ఎదుర్కొన్నాయని చెప్పారు. జర్నలిస్టులపై కూడా దాడులు పెరిగాయని, జర్నలిస్టులు హత్యలకు గురవుతున్నారని తెలిపారు. మీడియా రంగం సమూలంగా మారిందని, వాస్తవికతకు దూరంగా ఉందని అన్నారు.

ప్రజా సంఘాల సందేశాలు

ఎస్ఎఫ్ఐ అఖిల భారత కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, మహిళా సంఘం అఖిల భారత కార్యదర్శి కొణినికా ఘోష్, పీపుల్స్ రిలీఫ్ కమిటీ కార్యదర్శి ఫువాద్ హలీమ్ తదితరులు సౌహార్ధ సందేశాలు ఇచ్చారు.

పలు తీర్మానాలు ఆమోదం

పాలస్తీనా ఆక్రమణను ఖండిస్తూ, మహిళలు, పిల్లలపై పెరుగుతున్న హింసలపై ఆందోళన వ్యక్తం చేస్తూ మహాసభ తీర్మానం ఆమోదించింది. స్థానిక భాషలను హైకోర్టు అధికార భాషగా చేయడం, న్యాయ వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, మణిపూర్ అల్లర్లను ఖండించడం, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్‌లు అందించడం, దేశవ్యాప్త ఏకీకృత న్యాయవాద సంక్షేమాన్ని అమలు చేయడానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను సిద్ధం చేయడం వంటి తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

ప్రజా పాలనలో రెండో రోజు 8,12,862 దరఖాస్తులు

(మొదటిపేజి తరువాయి)

చర్యలు తీసుకోవడంపట్ల అభినందనలు తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ దరఖాస్తు ఫారాలు విక్రయించకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. అభయ హస్తం దరఖాస్తులు నింపడంలో ప్రజలకు సహకరించేలా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి వంద దరఖాస్తుదారులకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.పురుషులకు, మహిళలకు వేరు వేరు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. షామియానా, బారికేడింగ్, తాగునీరు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా తయారు చేసిన గ్రామ సభల షెడ్యూల్‌ను ప్రెస్, మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసెందుకు చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు జిల్లా అధికారులందరూ కృషి చేయాలని కోరారు. టెలీ కాన్ఫరెన్స్‌లో మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, సందీప్ కుమార్ సుల్తానియా, సీడీఎంఏ హరి చందన, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కమలాసన్ రెడ్డి

రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి డైరెక్టర్ జనరల్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ వీ.బీ.కమలాసన్ రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ.ఎస్.మూర్తి కూడా సీఎంను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

వర్ష భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి జూపల్లి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థినీ వర్ష భౌతికకాయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. ఫీర్జాదిగూడ శ్రీచైతన్య కాలేజీలో చదువుతున్న కొల్లాపూర్ నియోజకవర్గం వీపనగండ్ల గ్రామానికి చెందిన వర్ష గురువారం బలవన్మరణానికి పాల్పడిన విషయం విదితమే.. వర్ష భౌతికకాయాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రి హాస్పిటల్ కు వెళ్లి, మార్చురీలో వర్ష భౌతికకాయానికి నివాళులర్పించారు. వర్ష తల్లిదండ్రులు బీరయ్య - సాయిలీలను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆత్మహత్యలపై విచారణ జరపాలి

- యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఆత్మహత్యల ఘటనపై విచారణ జరపాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యావ్యాపారం చేస్తూ ఆత్మహత్యలకు నిలయాలుగా మారిన కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మేడిపల్లి పరిధిలో పీర్జాదిగూడ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో వనపర్తి జిల్లాకు చెందిన వర్ష ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారని తెలిపారు. బాత్రూమ్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ర్యాంకుల వేటలో విద్యార్థులను బలి చేస్తున్న కార్పొరేట్ కాలేజీల వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని సూచించారు. విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యావేత్తలతో కమిటీ వేయాలని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీ, ఆత్మహత్యల ఘటనకు వ్యతిరేకంగా త్వరలో రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

జేడీ(యూ) అధ్యక్షుడిగా నితీష్ కుమార్ ఎన్నిక

న్యూఢిల్లీ : బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన జేడీయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో సీనియర్ నేత లలన్ సింగ్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రకటన వెలువడిన కొన్ని నిమిషాలకే ఆయన రాజీనామాను ఆమోదించడంతో పాటు పార్టీ అధ్యక్షుడిగా నితీష్‌కుమార్ నియమితులవడం గమనార్హం. కాగా, ఇటీవల పార్టీ అధ్యక్ష బాధ్యతలు నితీష్‌కుమార్ చేపట్టనున్నారన్న ఊహాగానాలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

ఇంటర్ బోర్డు కార్యదర్శిని కలిసిన టీపీజేఎంఏ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాను శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రయివేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాల సంఘం (టీపీజేఎంఏ) అధ్యక్షులు గౌరి సతీశ్ నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటర్మీడియెట్ విద్యావ్యవస్థ, ప్రయివేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాల సమస్యలపై చర్చించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీజేఎంఏ గౌరవాధ్యక్షులు వరదారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ చౌదరి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భారీ స్పందన

- రెండో రోజూ ప్రజాపాలనలో లబ్ధిదారుల క్యూ

నవతెలంగాణ-విలేకరులు

అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం రెండో రోజూ కేంద్రాల వద్ద లబ్ధిదారులు భారీగా క్యూకట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను తీసుకున్నారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా కౌంటర్లను ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. దరఖాస్తుల కొరతా వెంటాడింది. కౌంటర్ల వద్ద కనీస సౌకర్యాలు కరవయ్యాయి. దరఖాస్తులు నింపే క్రమంలో వస్తున్న సమస్యలను అధికారులు ప్రజలకు వివరిస్తూ సహాయపడుతున్నారు. నిరక్షరాస్యుల దరఖాస్తులను వారే పూరిస్తున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని ప్రజల నుంచి ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించారు. మల్హర్‌రావు మండలం తాడిచెర్లలో పాత జిల్లా పరిషత్ పాఠశాల, గ్రామపంచాయతీ దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ల వద్ద దరఖాస్తు ఫామ్స్ కోసం తోపులాట జరిగింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2వ రోజు 74 గ్రామ పంచాయతీలు మూడు మున్సిపల్ వార్డుల్లో 34,995 గృహాల లబ్ధిదారుల నుంచి 44,711 దరఖాస్తులు స్వీకరించినట్టు కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మణుగూరు మండలంలోని తోగ్గుడెం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వీకరించారు. అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దరఖాస్తులను స్వీకరించారు. ఖమ్మం జిల్లాలో కలెక్టర్ గౌతమ్ కూసుమంచిలో పర్యటించి దరఖాస్తుల తీరును పరిశీలించారు. ఎమ్మెల్యే రాఘమయి సత్తుపల్లిలో పర్యటించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎల్బీనగర్‌లో 41,639 దరఖాస్తులు స్వీకరించగా, చార్మినార్‌లో 76,379, ఖైరతాబాద్‌లో 48,856, కూకట్‌పల్లిలో 58723, శేరిలింగంపల్లిలో 27,525, సికింద్రాబాద్‌లో 53589, కంటోన్మెంట్‌లో 6515 దరఖాస్తులు స్వీకరించారు. మొత్తంగా రెండో రోజూ 71325 దరఖాస్తులు వచ్చాయి. అలాగే పలువురు ఆశావహులు దరఖాస్తులను జిరాక్స్ సెంటర్స్, మీ సేవాల వద్ద కొనుగోలు చేస్తున్నారు. అధికారులు మాత్రం తమ సిబ్బంది ఫామ్స్ ఇస్తారని, బయట డబ్బులు పెట్టి కొనుగోలు చేయొద్దని సూచిస్తున్నారు.





పెట్టుబడి సాయానికి నిరీక్షణ

కరీంనగర్ జిల్లాలో 32శాతం మంది ఖాతాల్లోనే 'రైతుబంధు'

రూ.177.98 కోట్లకు.. విడుదలైంది రూ.13.39 కోట్లు

- అసలు సాయం అందుతుందా? లేదా? అన్న ఆందోళన

యాసంగి పెట్టుబడి సాయం కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ సీజన్‌లో పాతసాయాన్ని యథావిధిగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పినా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఖాతాల్లో పడలేదు. రైతులు ఎదురుచూస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 32శాతం మంది రైతుల ఖాతాల్లోనే రైతుబంధు సాయం పడింది. జిల్లాకు రూ.177.28 కోట్లకుగాను 13.39కోట్లు విడుదలయ్యాయి. దీంతో పెట్టుబడి సాయం పడుతుందా? లేదా? అన్న గందరగోళంలో రైతులు ఉన్నారు. అధికారులు మాత్రం పడుతుందని రైతులకు సర్దిచెబుతున్నట్టు తెలిసింది.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



ముందుగా సన్నకారు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధులు జమ చేస్తామన్న ప్రభుత్వ ప్రకటన చిన్న రైతుల్లో ఆశలు పెంచింది. అర్హులైన వారిలో 35శాతానికి మించి రైతుల ఖాతాల్లో నిధులు జమ కాలేదు. సాయం సమాచారం కోసం వ్యవసాయ అధికారుల కార్యాలయాలకు ప్రతిరోజూ వెళ్తున్నారు రైతులు. కొందరు ప్రయివేటు వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నాట్లు వేసిన వరికి, మొలక దశలో ఉన్న మొక్కజొన్నకు ఎరువులు వేయాల్సి ఉందని తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో రైతుబంధుకు అర్హులైన వారు 2,03,096 మంది ఉన్నారు. వీరందరికి ఒక్కో పంట కాలానికి ఎకరాకు రూ.5 వేల చొప్పున రూ.182 కోట్లు అవసరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యాసంగి సీజన్‌కుగాను లక్షా88వేల 518 మంది రైతుల వివరాల పరిశీలన పూర్తి చేయగా.. సర్కారు నుంచి రూ.177.98 కోట్లు విడుదల కావాల్సి ఉంది.

అయితే, మొదటి దశలో జిల్లాకు 76వేల 963 మంది రైతులకు సంబంధించి రూ.20.30కోట్లు విడుదల చేస్తున్నట్టు ఆన్‌లైన్ పోర్టల్‌లో చూపించారు. కానీ ఇంతవరకు 61వేల 800 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే రూ.13.39కోట్లు జమ అయింది.

రైతుబంధు వస్తేనే నాటు వేస్తా..!



'రైతుబంధు వస్తేనే నాటు వేస్తా సారూ..!' అంటూ గంగాధర మండలం మంగపేటకు చెందిన దళిత రైతు నర్సయ్య మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ తో గోడు వెళ్లబోసుకున్నాడు. గురువారం ఓ శుభకార్యానికి వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో గంగాధర మండల సమీపంలో ఆగారు.. ఆ సమయం లో ఆయన దగ్గరికి వెళ్లిన నర్సయ్య రైతుబంధు సాయం ఆలస్యంపై ఆవేదన వ్యక్తం చేశాడు. 'మొన్న అమ్మిన వడ్ల పైసలతోనే మళ్లీ సాగుకు పెట్టుబడి పెట్టిన. రైతుబంధు సాయంపై ఆందోళనగా ఉంది..' అని చెప్పుకొచ్చిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో రైతు గోడు

ఎన్ని ఎకరాలనే సమాచారం లేదు

రైతుబంధు నిధులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారమే విడుదల అవుతున్నాయి. రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. అయితే ఎన్ని ఎకరాలున్న రైతులకు వేస్తున్నారో తెలియదు. జిల్లాలో అర్హుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ఎన్ని ఎకరాలకు, ఎంత మంది రైతులకు సాయం అందిస్తున్నారనే సమాచారం మాకు లేదు.

వాసిరెడ్డి శ్రీధర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి


సుకన్య సమృద్ధిపై స్వల్పంగా వడ్డీ పెంపు



న్యూఢిల్లీ : బాలికలకు చెందిన పొదుపు పథకం సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌ఏ) పథకంపై కేంద్రం ఎట్టకేలకు స్వల్పంగా వడ్డీ రేట్లను పెంచింది. చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను ఆర్థిక శాఖ సవరించింది. ప్రతీ త్రైమాసికానికి ఓ సారి వడ్డీ రేట్లను సమీక్షించే విషయం తెలిసిందే. సుకన్య సమృద్ధి యోజన, మూడేండ్ల కాలవ్యవధి కలిగిన పోస్టాఫీసు టైమ్ డిపాజిట్‌లపై మాత్రమే వడ్డీ రేట్లను పెంచింది.

ఎస్ఎస్‌ఏపై ప్రస్తుతం ఉన్న 8 శాతం వడ్డీ రేటును 20 బేసిస్ పాయింట్లు పెంచి 8.2 శాతానికి చేర్చింది. పోస్టాఫీసు మూడేండ్ల టైమ్ డిపాజిట్‌పై 7 శాతంగా ఉన్న వడ్డీని 7.1 శాతానికి చేర్చింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి మార్చి 31 వరకు ఈ వడ్డీ రేట్లు వర్తించనున్నాయి. మిగిలిన పథకాలపై వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. అదే విధంగా పీపీఎఫ్‌పై 7.1 శాతం, సీనియర్ సిటిజన్ స్కీమ్ 8.2 శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర వడ్డీ రేట్లు 7.5 శాతం చొప్పున వడ్డీ రేట్లు ఇంతక్రితం స్థాయిల్లోనే అమల్లో ఉండనున్నాయి.

క్లియర్ ప్రీమియం చేతికి కెల్జాయ్ వోల్కానిక్..!



హైదరాబాద్ : కెల్జాయ్ వోల్కానిక్ వాటర్‌లో మెజారిటీ వాటాను తీసుకుంటు న్నట్టు క్లియర్ ప్రీమియం వాటర్ ప్రకటిం చింది. అగ్ని పర్వాతాల బుగ్గల నుంచి సేకరిం చిన విలక్షణ సహజ ఖనిజ జలాలకు కెల్జాయ్ వోల్కానిక్ వాటర్ ప్రసిద్ధి చెందింది. ఈ కొనుగోలు తమ సంస్థకు ముఖ్యమైన మైలు రాయిని అని క్లియర్ ప్రీమియం పేర్కొంది. ఇది తమ ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను విస్తరించడానికి, బాటిల్డ్ వాటర్ పరిశ్రమలో ఆవిష్కరణకు మార్గదర్శకంగా నిలువనుందని తెలిపింది. దీంతో తమ మార్కెట్ ఉనికి పెరగనుందని క్లియర్ ప్రీమియం వాటర్ వ్యవస్థాపకుడు, సీఈఓ నయన్ షా పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో సిగ్నిటీ ఓడీసీ విస్తరణ



హైదరాబాద్ : ప్రపంచంలోని ప్రముఖ ఏఐ, ఐపీ ఆధారిత డిజిటల్ అస్యూరెన్స్, డిజిటల్ ఇంజినీరింగ్ సేవల సంస్థ అయిన సిగ్నిటీ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ టెక్ పార్క్‌లో కొత్త ఆఫ్‌షోర్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఓడీసీ)ని ప్రారంభించింది. దీన్ని సిగ్నిటీ చైర్మెన్ సివి సుబ్రమణ్యం, సీఈఓ శ్రీకాంత్ చక్కిలం లాంచనంగా ప్రారంభించారు. ప్రస్తుత 2 లక్షల చదరపు అడుగులకు అదనంగా, దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తగా ప్రారంభించబడిన ఈ ఆఫీస్ స్పేస్‌లో 400 మంది నిపుణులు సౌకర్యవంతంగా పని చేయవచ్చని ఆ సంస్థ తెలిపింది. ఈ విస్తరణ మా సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా మా ఉద్యోగులకు ప్రపంచ స్థాయి పని వాతావరణాన్ని అందించడంలో మా నిబద్ధతను కూడా నొక్కి చెబుతుందని శ్రీకాంత్ చక్కిలం పేర్కొన్నారు.

3న టెక్నో పాప్8 స్మార్ట్‌ఫోన్ విడుదల

న్యూఢిల్లీ : టెక్నో తన స్మార్ట్‌ఫోన్ పోర్టుపోలియోను విస్తరిస్తోంది. జనవరి 3న టెక్నో పాప్8 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. ఇది మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తి అని తెలిపింది. 84జీబీ ర్యామ్, 64జీబీ ఇంటర్నల్ స్టోరేజీతో దీన్ని అందుబాటులోకి తెస్తోంది. 6.56 అంగుళాల పాండ స్క్రీన్ ప్రొటెక్షన్, 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో దీన్ని విడుదల చేస్తుంది.

ప్రతి సమస్యనూ ప్రభుత్వం పరిష్కరిస్తుంది

- ప్రజావాణి నోడల్ అధికారి హరిచందన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించనున్నట్టు ప్రజావాణి నోడల్ అధికారి హరిచందన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్ నందు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా హరిచందన మాట్లాడారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా అర్జీదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ ప్రజావాణి నిర్వహణను సమన్వయం చేశారు.

తొమ్మిదేండ్లు..ఎవ్వరికీ పట్టనోడు..

ఉద్యోగం కోసం అలుపెరుగని పోరాటం

- ఇందిరా పార్కు వద్ద కొండయ్య రిలే నిరాహారదీక్ష
- మల్లేపల్లి ఐటీఐ కళాశాలలో ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకోలు
- కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందనే ఆశ ఉంది : కొండయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిదేండ్ల పోరాటం.. సర్కారు బడ్జెట్ అలాట్‌మెంట్‌తో పోస్టును గుర్తించినా అందని వేతనం.. పట్టించుకోని అధికారగణం..అతన్ని ఉద్యోగంలోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినా విధుల్లోకి తీసుకోకుండా ప్రిన్సిపాల్ వేధింపుల పర్వం...తానెక్కడా తప్పుచేయలేదు..న్యాయం తనకే దక్కుతుందనే తొమ్మిదేండ్ల పోరాట ప్రస్థానం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దక్కని న్యాయం ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కారు హయాంలోనే దక్కుతుందనే చిన్న ఆశతో అలుపెరుగని పోరాటం చేస్తున్నాడు మల్లేపల్లి ఐటీఐ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్(ఏటీఓ) నూకతోటి పెద కొండయ్య. 'ప్రాణం పోయినా సరే..న్యాయం దక్కాల్సిందే. ఉద్యోగం ఇవ్వాల్సిందే.' అనే ఒక్క డిమాండ్‌తో తన పోరాట పంథా కొనసాగిస్తున్నాడు. తన వ్యథ సమాజంలోని అందరికీ తెలియజెప్పాలనే యత్నంలో భాగంగా వేర్వేరు ప్రాంతాల్లో రిలే నిరాహార దీక్షలు చేస్తూ చర్చనీయాంశమవుతున్నాడు. అందులో భాగంగానే శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద దీక్షకు కూర్చుకున్నాడు. మీడియాకు, అటుగా వెళ్లేవాళ్లకూ తన గోడును మొరపెట్టుకున్నాడు. తనకు తొమ్మిదున్నరేండ్లుగా తనకు జరుగుతున్న అన్యాయంపై కన్నీటి పర్యంతమయ్యాడు. మీడియాతో కొండయ్య మాట్లాడుతూ.. 2008 నుంచి మల్లేపల్లి ఐటీఐలో పనిచేస్తున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 320 మంది ఏటీఓలందర్నీ కొనసాగించాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. కానీ, మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపాల్, ప్రస్తుత డిప్యూటీ డైరెక్టర్ మాత్రం లోకల్ ఏటీఓలకు మాత్రమే రిజిస్టర్‌లో సంతకాలు చేసే అవకాశం కల్పించారని వాపోయారు. విద్యార్థులకు చదువులు చెబుతున్నా జీతాలివ్వకపోవడాన్ని ప్రశ్నిస్తూ ఎస్సీ, ఎస్టీ కమిషన్, హైకోర్టుకు వెళ్లడమే పాపమైందన్నారు. కమిషన్, హైకోర్టు విధుల్లోకి తీసుకోవాలని తీర్పు చెప్పినా ప్రిన్సిపాల్ తనపై కక్షగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు ప్రకారం ముగ్గురు నాన్‌లోకల్ ఏటీఓలను విధుల్లోకి తీసుకున్నారని చెప్పారు. కోర్టుకెళ్తావా? జీవితాంతం ఐటీఐలో ఉద్యోగం లేకుండా చేస్తానని ప్రిన్సిపాల్ బెదిరించాడని వాపోయారు. 2015 అక్టోబర్ నుంచి క్లాసులు కూడా చెప్పనీయటం లేదన్నారు. 2014 నుంచి 2023 వరకు కాంట్రాక్టు ఏటీవోల లిస్టులో తన పేరుతో బడ్జెట్ అలాట్‌మెంట్ కూడా జరుగుతున్నదని చెప్పారు. అప్పటి నుంచి న్యాయపోరాటం చేస్తున్నా, వినతిపత్రాలు ఇస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తనకు న్యాయం చేయాలనీ, తిరిగి ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు.

హైకోర్టును బుద్వేల్‌కు తరలించొద్దు: న్యాయవాదులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టును రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌కు తరలించాలన్న నిర్ణయాన్ని ప్రధాన న్యాయమూర్తి వెనక్కి తీసుకోవాలని పలువురు హైకోర్టు న్యాయవాదులు కోరారు. తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'హైకోర్టు నగరం నడిబొడ్డున ఉండాలి. ఫ్యామిలీ కోర్ట్, సివిల్ కోర్ట్, హైకోర్టుకు కేసుల నిమిత్తం నడుస్తూ కూడా న్యాయవాదులు ఆ కోర్టులకు సకాలంలో చేరుకుని తమ క్లయింట్స్‌కు న్యాయం చేయవచ్చు. అలాగే నాంపల్లి క్రిమినల్ కోర్ట్ చంచల్ గూడా జైలు కూడా చేరువలో ఉంది. ఇలా ఉంటే వాహనాలు లేని సామాన్య అడ్వకేట్స్‌కు తమ న్యాయవాద వృత్తికి ఇబ్బంది ఉండదు. అదే హైకోర్టు రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌కు తరలిస్తే ఐదు శాతమున్న కార్పొరేట్ ఆఫీస్‌లకు లాభమే తప్ప 95 శాతమున్న సామాన్య న్యాయవాదులకు ఇబ్బంది ...'అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుండ్రాతి శారదాగౌడ్, బర్ల మల్లేష్ యాదవ్, రామారావు. మామిడి వేణు మాధవ్, మల్లారెడ్డి, మణికంఠ, ప్రసాద్, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

- ఉప ముఖ్యమంత్రికి పీఆర్టీయూ తెలంగాణ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, కోశాధికారి ఎస్ చంద్రశేఖర్‌రావు కలిసి వినతిపత్రం సమర్పించారు. జీపీఎఫ్, సరెండర్ లీవులు, మెడికల్ బిల్లులు, ఇతర ఆర్థిక చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.

పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని కోరారు. మూడు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అంతకుముందు వారు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను కలిశారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

హామీల అమలుపై అయోమయంలో కాంగ్రెస్

అసంబద్ధంగా 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలు

- పత్రాల డ్రామాలు ఎక్కువ కాలం సాగవ్.. :మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని, హామీల అమలు చేతగాక అయోమయంలో పడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఏ అప్లికేషన్ లేకుండా లబ్దిదారులను ఎంపిక చేశామని చెప్పారు. తమ హయాంలో దళారీ వ్యవస్థ లేకుండా ఆన్‌లైన్ సిస్టం పెట్టామని తెలిపారు. ఇప్పుడు 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలు అసంబద్ధంగా ఉన్నాయని, కౌలు రైతులను పాస్ పుస్తకం నెంబర్లు అడుగుతున్నారని, ఉద్యమకారులను కేసుల వివరాలు అడుగుతున్నారని చెప్పారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎఫ్ఐఆర్ వివరాలు లేకుండా, రికార్డులు లేకుండా చేసి ఇప్పుడు వివరాలడగడం హాస్యాస్పదమన్నారు. పరిపాలన చేయాలని అధికారమిస్తే శ్వేతపత్రాలంటూ తప్పించుకుంటున్నారని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిలో 10 శాతమైనా చేయాలని సవాల్ విసిరారు.

తమ హయాంలో సాగులోకి తెచ్చిన భూమిని కొనసాగిస్తే చాలన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 9న రుణ మాఫీ, 4న రైతుబంధు అని కోతలు కోసిన కాంగ్రెస్ నేతలు.. ఎక్కడ అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పత్రాల పేరుతో తప్పించుకుని.. బీఆర్ఎస్‌పై తప్పు వేసే పని చేస్తున్నారని అన్నారు. అప్పుల్లేకుండా అన్నీ చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, అలా చేస్తే మీ నాయకత్వాన్ని అంగీకరిస్తామని తెలిపారు.

సర్కారు బడులకు ఉచిత విద్యుత్ అందించాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టికి టీఎస్‌జీహెచ్‌ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గృహాలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచిత సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విధానంగా ప్రకటించిందని టీఎస్‌జీహెచ్‌ఎంఏ తెలిపింది. రైతులందరికీ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నదని పేర్కొంది. అదే విధంగా గ్రామాలు, పట్టణాల్లో పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకూ ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కోరింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. సమగ్ర శిక్ష పథకంలో భాగంగా ప్రతిపాదనలు కేంద్రానికి పంపిస్తే అందులో 60 శాతం నిధులను విడతల వారీగా విడుదల చేస్తుందని తెలిపారు. మొదటి విడగా విడుదల చేసిన మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 40 శాతం నిధులను మ్యాచింగ్ గ్రాంట్ కింద విడుదల చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అప్పుడే కేంద్రం రెండో విడత నిధులను విడుదల చేస్తుందని వివరించారు.సమగ్ర శిక్షలో కాంట్రాక్టు ఉద్యోగులుగా



పనిచేస్తున్న సుమారు 22 వేల మంది నవంబర్ జీతాలు ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. వాటిని విడుదల చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సాగు నత్తనడక

- 40 లక్షల ఎకరాల్లో తగ్గిన వరి
- నాలుగైదు జిల్లాలో వరి సాగు జీరో
- జొన్న పంట వైపు రైతు మొగ్గు
- లక్ష్యం దాటిన మొక్కజొన్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యాసంగి పంటల సాగు నత్తనడకన సాగుతున్నది. అందులో వరిసాగు మరింత ఆలస్యమవుతున్నది. ఈసారి ఈశాన్య రుతుపవనాలు సకాలంలో రాకపోవడం, వర్షాలు పడకపోవడంతో దాని ప్రభావం పంటలపై పడింది. జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడంతో వరి నాట్లపై కూడా ప్రభావం పడింది. అందువల్ల యాసంగి సీజన్‌లో వరి సాగు ఆశించినంతగా పుంజుకోవడం లేదు. వరి విస్తీర్ణం దాదాపు 40.5 లక్షల ఎకరాల్లో సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. గతేడాది ఈ సమయానికి 3.37 లక్షల ఎకరాల్లో సాగైంది.ఈసారి 2.93 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. జిల్లాల వారీగా నిజామాబాద్ మాత్రం రికార్డు స్థాయిలో 1.24 లక్షల ఎకరాలో నాట్లు పడ్డాయి.

మంచిర్యాల జిల్లాలో వరిసాగు సగానికి పడిపోయింది. ఆదిలాబాద్, జగిత్యాల, ములుగు, రంగారెడ్డి జిల్లాల్లో జీరో సాగైంది. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పెరిగింది. దీని ప్రకారం దాదాపు 44 వేల ఎకరాలకు పడిపోయింది. సాగు విస్తీర్ణంలో మొత్తంగా 7.2 శాతంగా నమోదైంది. ఆహార పంటైన గోధుమ 12వేల ఎకరాల్లో వేయాలి. కానీ ఇప్పటికీ మూడువేల ఎకరాల్లో మాత్రమే సాగైంది.అక్కడక్కడ బోర్ల కింద యాసంగిలో సాగు చేస్తారు. ఈ యాసంగిలో లక్ష ఎకరాల్లో సాగు లక్ష్యంగా ఉన్నది. కానీ ఇప్పటికే 44వేల ఎకరాల్లో రికార్డు స్థాయిలో ఆ పంటను వేశారు. జొన్న పంట 43.82 శాతానికి చేరుకుంది. యాసంగిలో మొక్క జొన్న పంటను అత్యధిక మంది రైతులు సాగు చేస్తారు. గతేడాది రెండువేల ఎకరాలు కాగా, ఈసారి కూడా అంతే ఉన్నది. శనగ పంట మాత్రం 70శాతానికి పెరిగింది. వేరు శనగ గతేడాది 1.94 లక్షల ఎకరాలు సాగైతే, ప్రస్తుతం 1.80లక్షల ఎకరాల్లో పంట వేశారు. రాష్ట్రంలో పొద్దుతిరుగుడు 19 లక్షల ఎకరాల్లో సాగవుతున్నది. పొద్దుతిరుగుడు ఇప్పుడిప్పుడే సాగు చేస్తుండటంతో తొమ్మిదివేల ఎకరాలకు చేరుకుంది. వరి, ఆహార పంటలు, చిరుధాన్యాలు, నూనే గింజల సాగు, వాణిజ్య పంటలు ఆశించిన స్థాయిలో సాగు కావడం లేదని వ్యవసాయ శాఖ అందోళన వ్యక్తం చేస్తున్నది.

ఎయిడెడ్ కాలేజీలకు పూర్వవైభవం తేవాలి

- ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల అధ్యాపక సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎయిడెడ్ కాలేజీలకు పూర్వవైభవం తేవాలని తెలంగాణ ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల అధ్యాపక సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం అధ్యక్షులు ఎస్ బిక్షం, ప్రధాన కార్యదర్శి గంటా జలంధర్‌రెడ్డి కలిశారు. ఎయిడెడ్ కాలేజీలకు పూర్వవైభవం తెచ్చేందుకు తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ విషయంపై త్వరలోనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని బుర్రా వెంకటేశం హామీనిచ్చారని పేర్కొన్నారు.

నవ తెలంగాణ నిర్మాణ స్థాపనే లక్ష్యం

- ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- తెలంగాణ ప్రజాస్వామిక ఉద్యమకారుల జేఏసీ



నవతెలంగాణ- బంజారాహిల్స్

నవతెలంగాణ నిర్మాణ స్థాపనే లక్ష్యంగా తెలంగాణ ప్రజాస్వామిక ఉద్యమకారుల జేఏసీ పనిచేస్తుందని నాయకులు తీర్మానించారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'నవతెలంగాణ నిర్మాణం-సవాళ్లు' అంశంపై తెలంగాణ ప్రజాస్వామిక ఉద్యమకారుల సమాలోచన సమావేశం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ప్రజాదర్బార్ పాలన పేర్లతో ఉద్యమకారులను అణగదొక్కే ప్రయత్నం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఉద్యమకారులతో పాటు నాటి జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు సైతం స్వచ్ఛందంగా ఉద్యమానికి మద్దతు పలకడం వల్లే తెలంగాణ వచ్చిందని.. ఇప్పుడున్న మంత్రులు, ముఖ్యమంత్రుల వల్ల కాదని అన్నారు. ప్రొఫెసర్ కాశిం మాట్లాడుతూ.. రైతులు, కార్మికుల పొట్టగొడుతున్న మైనింగ్, మట్టి, ఇసుక, లిక్కర్ ఇలా అన్ని మాఫియాలనూ ప్రభుత్వం తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగాన్ని పోగొట్టాలని కోరారు. ఆస్పత్రుల్లో వసతులు లేక ప్రజలు ప్రయివేటు ఆస్పత్రులకు తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. 500 మంది విద్యార్థులున్న పాఠశాలలో ఒకే బాత్రూమ్ ఉండటం అభివృద్ధి ఎలా అవుతుందని ప్రశ్నించారు.జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు ఫారమ్‌లో ప్రభుత్వం ఉద్యమకారుల గురించి అడిగిన తీరు బాగోలేదన్నారు. నేటి సమావేశం ముగియగానే వచ్చే సంవత్సరం మొదటి వారం నుంచి ప్రతి జిల్లాలో పర్యటించి ఉద్యమకారుల కమిటీలు ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేస్తామని తెలిపారు. కమిటీ సూచించిన విధానాలను పరిగణనలోకి తీసుకొని ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోగర బేగం, నాజియ సికిందర్, రమాదేవి, కోటేశ్వరరావు, అంబ రాథోడ్, అశోక్ పోషం, దయ్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజా పాలన దరఖాస్తులలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పలు ప్రజా పాలన దరఖాస్తు సెంటర్‌లను ఎమ్మెల్యే సందర్శించారు. మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ పథకాల అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షాహిద్ భాయ్, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ చారి, జావిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పర్యావరణ పరిరక్షణ అంశంపై ప్రజల్లో అవగాహన పెంపొందించవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్ మెంట్ కౌన్సిల్ పేర్కొంది. పర్యావరణ పరిరక్షణ సంస్థ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్ మెంట్ కౌన్సిల్ ప్రతినిధుల బృందం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సభాపతిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్‌ను హైదర్ గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపే లక్ష్యంగా కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు, మాసపత్రిక సంపాదకులు సిహెచ్. రంగయ్య తీసుకువచ్చిన "ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్" అనే మాసపత్రిక సంచికను స్పీకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఉప్పు వీరాంజనేయులు, సీనియర్ ఫోటో జర్నలిస్టు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను బీజేపీ వంచిస్తోంది

- పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ ప్రస్తావనే లేదు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేస్తామని చెప్పి కనీసం పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ ప్రస్తావన తీయకుండా కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ మాదిగలను వంచిస్తున్నదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. శుక్రవారం విద్యానగర్ లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి వంగపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ పార్టీ మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 10 ఏళ్ల కావస్తున్న వర్గీకరణ అంశం ఉసేఎత్తకుండా మాదిగలను ఓటు బ్యాంక్‌గా చూస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణపై అనేక కమిటీలు కమిషన్లు వేసి ఎస్సీ వర్గీకరణ అంశం అనేది సామాజిక న్యాయ సూత్రానికి అనుకూలంగానే ఉన్నదని కాబట్టి షెడ్యూల్ కులాల్లో ఉన్నటువంటి మాదిగ, మాదిగ ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలని చెప్పినప్పటికీ తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారం కోసం అత్యధిక జనాభా అయినా మాదిగ, మాదిగ ఉపకులాల ఓట్ల కోసం ఎన్నికల సమయంలో దేశ ప్రధాని హెూదాలో ఉన్న నరేంద్ర మోడీ సాక్షాత్తు హైదరాబాద్ వచ్చి ఎస్సీ వర్గీకరణ పై కమిటీ వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ పెట్టకపోవడం వర్గీకరణ అంశాన్ని ప్రస్తావించక పోవడం ద్వారా బీజేపీ పార్టీ మళ్లీ మాదిగలను వంచిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీకి మాదిగ, మాదిగ ఉపకులాలు సామాజిక న్యాయాన్ని ఆశించే సబ్బండ కులాలు, వర్గాలు అందరు కలిసి ఓటుతోనే బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లేష్ చిలకమర్రి గణేష్, బల్గర్ హుస్సేన్, గుడ్ల మోహన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న, నాయకులు చినుముల ఎల్లయ్య మాదిగ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సారంగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా, నల్గొండ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్, నాయకులు వెంకటేష్ ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల కాంట్రాక్టు కార్మికులపై

కాంట్రాక్టర్ల శ్రమ దోపిడీని అరికట్టాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా అధికారులు, కాంట్రాక్టర్లు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆరోపించారు. శుక్రవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ రాష్ట్రస్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో నెంబర్21 తీసుకువచ్చి దాన్ని అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించడం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న జీవో నెంబర్.60 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు జీతం రూ.13,600 రావాల్సి ఉన్నప్పటికీ కేవలం రూ.11,000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లు సక్రమంగా పిఎఫ్, ఈఎస్ఐలు చెల్లించకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం పండగ, జాతీయ, ఆర్జిత సెలవులు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఏ ఒక్క ఆస్పత్రిలో అమలు కావడం లేదన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూ రాబోయే కాలంలో కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నాను నిర్వహించనున్నట్లు, అలాగే కనీస వేతనాలు అమలు చేయని కాంట్రాక్టర్లపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు వినతి పత్రాలు అందజేసి సమస్య పరిష్కారం కాకపోతే పోరాటాలు నిర్వహించనున్నట్లు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఎం.లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, కిష్టమ్మ సుధాకర్, పి.సురేష్, వినోద్ కుమార్, వెంకట రాజ్యం, టి.నరసింహారెడ్డి, దేవానంద్, జి.బాలరాజ్, రేణుక, తులసి, సకినా, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరగకపోతే చావడానికి సిద్ధం

- ఉద్యోగం మళ్లీ ఇవ్వండి
- ప్రభుత్వ ఐటీఐ అసిస్టెంట్ శిక్షణ అధికారి పెదకొండయ్య నిరసన దీక్ష
- పదేండ్ల జీత భత్యాలు చెల్లించాలంటూ ఇందిరా పార్క్ వద్ద



నవతెలంగాణ-ముషీరాబాద్

తనను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించి పదేండ్లుగా జీతం భత్యాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వ ఐటీఐ అసిస్టెంట్ శిక్షణ అధికారి పెదకొండయ్య అన్నారు. తనకు న్యాయం జరగకపోతే చావడానికైనా సిద్ధమని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ప్రభుత్వ ఐటీఐలో ఉన్నతాధికారులు ఒక పథకం ప్రకారం తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనతోపాటు శిక్షణ పొందిన నలుగురిలో ఒక్కరు రిటైర్ అవ్వగా మిగిలిన ఇద్దరినీ పర్మినెంట్ చేసి తనను మాత్రం ఎందుకు పర్మినెంట్ చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. గత పదేళ్లుగా ఇదే సమస్యపై పోరాడుతున్న ప్రభుత్వ సంస్థలు, ఉన్నతాధికారుల నుంచి సానుకూల స్పందన కరువైనది. ఉన్నతాధికారుల హామీలు, ఆయా సంస్థలు నోటీసులకే పరిమితమయ్యారే కానీ తనకు న్యాయం జరగడం లేదని వాపోయారు. వెంటనే తనకు రావాల్సిన రూ.25 లక్షల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తన ఉద్యోగం తనకు ఇచ్చి పర్మినెంట్ చేయాలని కోరారు.

ఓబీసీ కుల గణనను నిర్వహిస్తామన్న

రాహుల్ గాంధీ హామీపై హర్షం

- జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తేనే ఓబీసీలకు నిజమైన సామాజిక న్యాయం
- అఖిల భారత ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

2024 లోకసభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే దేశంలో కుల గణనను నిర్వహించాలన్న తమ పార్టీ నిర్ణయాన్ని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పునరుద్ఘాటించడంపై అఖిల భారత ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. జనాభా గణనలో కులగణన నిర్వహిస్తేనే ఓబీసీలకు నిజమైన సామాజిక న్యాయం దక్కుతుందని ఆయన తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆళ్ళ రామకృష్ణ మాట్లాడుతూ ఓబీసీలు అన్ని రంగాల్లో తీవ్రంగా నష్ట పోతున్న తెలిసి, కులగణన కోసం పెరుగుతున్న డిమాండ్‌పై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందు కు మౌనం వహిస్తుందని ప్రశ్నించారు. ఓబీసీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి, నిర్వహించక మోసానికి గురి చేసిన బీజేపీ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఓబీసీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.బ్రిటీష్ ఇండియాలో 1931లో చివరి ఓబీసీ జనాభా గణన నిర్వహించబడిం దని, జనాభాలో వారి వాటా 52 శాతంగా గుర్తించారని, యుపీఏ ప్రభుత్వ హయాంలో 2011లో సామాజిక, ఆర్థిక కుల గణనను నిర్వహించినప్పటికీ, అది తప్పులతో కూడిన డేటాగా తేల్చి బీజేపీ ప్రభుత్వం బహిరంగ పరచలేదని చెప్పారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించే విధానం 1931 జనాభా లెక్కల డేటా ఆధారంగా 1990 నుండి నేటికీ కొనసాగుతుందని, ఈ కాలం చెల్లిన డేటా ఆధారంగా ఓబీసీ జనాభా ప్రస్తుత సామాజిక, ఆర్థిక స్థితిని ఖచ్చితంగా సూచించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొ న్నారు. స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో కుల గణన జరగక ఓబీసీలు వారి జనాభాకు అనుగుణంగా ప్రయోజనాలను పొందకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతు న్నారని, ఓబీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు వెంటనే ఇవ్వాలని 2021 సంవత్సరంలో తాను సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశానని, దీనిపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా దేశంలో కుల గణన చేపట్టడం కుదరదని, అసాధ్యమని నిరాకరించడం తీవ్రమైన ఆందోళనలను పెంచిం దని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి, జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రయోజనాలు సామాజిక, ఆర్థిక అసమానతలను పరిష్కరించడంలో విజయవంతమైన విషయం ఆ రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.కుల గణన ప్రాముఖ్య తను బలపరుస్తూ సుప్రీంకోర్టు తమ నిర్ణయాన్ని అనేక మార్లు వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపో వడం ఆందోళనకరమైనదని, అధికారిక గణాంకాల విశ్వసనీయతను దెబ్బతీస్తుందన్నారు. దేశంలో సమర్థవంతమైన సంక్షేమ చర్యలు తీసుకోవడానికి జనాభా కులగణన అత్యంత అవసరమని, కుల ప్రాతిపదికన జనాభా గణనకు కట్టుబడి ఉండే పార్టీలకే ఓబీసీల మద్దతు ఉంటుందని ఆళ్ళ రామకృష్ణ వెల్లడించారు.

'మంచిర్యాల ఎమ్మెల్యే ఇబ్బందులకు గురిచేస్తున్నాడు'

డిప్యూటీ సీఎంకు ఉద్యోగ్, దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ వినతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత పది ఏళ్ళుగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తాము కట్టుకున్న ప్లాట్లలో నిర్మాణాలను సైతం తన అనుచరులతో కూల్చివేశాడని ఉద్యోగ్, దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.గోపాల్ రావు, సభ్యులు శుక్రవారం డిప్యూటీ సీఎం నివాసంలో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లు భట్టి విక్రమార్కకు శాలువా పూలమాలలతో సత్కరించి గోపాల్‌రావు, సొసైటీ సభ్యులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేసిన భూ కబ్జా పత్రాలు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సమగ్ర నివేదికను డిప్యూటీ సీఎంకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సరిహద్దుల్లోని కాప్రా రెవిన్యూ డివిజన్ పరిధిలో గల వంపుగూడా గ్రామంలోని 62 ఎకరాల భూముల్లో వేసిన వెంచర్ లో ప్లాట్స్ కొనుగోలు చేశామని తెలిపారు ఈ భూముల సర్వే నంబర్లు వరుసగా 639, 643, 644, 647, 648, 654 ఉన్నాయని వెల్లడించారు. ప్లాట్లలో తాము కట్టుకున్న నిర్మాణాలను సైతం తన అనుచరులతో కూల్చివేశాడని డిప్యూటీ సీఎంకు వివరించారు. ఈ మేరకు తమ సమస్యను విన్న డిప్యూటీ సీఎం త్వరలోనే సమస్యను పరిష్కారిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఆరు గ్యారంటీ పథకాలకు అపూర్వ స్పందన

కాంగ్రెస్ నాయకులు పులి సందీప్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు అపూర్వ స్పందన లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సందీప్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన దరఖాస్తుపై శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో ప్రభుత్వం ఏర్పడిన వారం రోజుల్లోనే రెండు పథకాలను పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన వాటిని వంద రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు ప్రాణాలిక సిద్ధం చేసి ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడం అందుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని మహిళా టీచర్స్ డేగా ప్రకటించాలి

ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సావిత్రీబాయిపూలే జన్మదినం జనవరి 3ను మహిళా టీచర్స్‌డేగా గుర్తించి, ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్య నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లకు లేఖలు రాసినట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలైనటువంటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా టీచర్స్‌గా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహాత్మాజ్యోతీ రావు పూలేతో కలిసి ఎంతోమంది అనాథలైన వితంతు మహిళలకు వివాహాలు చేసిందని, వివక్షతకు గురైన స్త్రీల ను చేరదీసి ఆశ్రమం నడిపిన వీర వనిత సావిత్రిబాయి అని అన్నారు. ఆమె జన్మదినాన్ని జనవరి 3న 193వ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. దేశ చరిత్రలోనే తొలిమహిళా ఉపాధ్యాయురాలైనటువంటి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ప్రతి జిల్లా కేంద్రంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసున్నామని చెప్పారు.

క్రీడలు యువత భవిష్యత్తుకు పునాదులు..

శ్రేష్ట ఫౌండేషన్ చైర్మెన్ విక్రమ్ గౌడ్





నవతెలంగాణ-సుల్తాన్ బజార్

క్రీడలు యువత భవిష్యత్తుకు పునాదులని శ్రేష్ట ఫౌండేషన్ చైర్మెన్, గోషామహల్ నియోజకవర్గం బీజేపీ నాయకులు మూల విక్రమ్ గౌడ్ పేర్కొన్నారు. శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఎంతో ఉత్సహంగా జరిగాయి. ఈ పోటీల్లో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన 12 టీమ్‌లు పోటీ పడగా ఫైనల్‌లో ప్రవీణ్ బ్రదర్స్, కింగ్స్ లెవెన్స్ అంబేద్కర్ నగర్, జుమ్మేరాత్బజార్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీల్లో కింగ్స్ లెవెన్స్ విజయం సాధించి ట్రోఫీ దక్కించుకుంది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన విక్రమ్ గౌడ్ హాజరై ఫైనల్‌లో విజేతగా నిలిచిన కింగ్స్ లెవెన్స్ టీమ్ కు రూ.70 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నర్సకు రూ.30 వేల నగదు బహుమతిని అందజేశారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలు క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాలతో క్రికెట్ పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అరుంధతి సేవా మండలి ప్రెసిడెంట్ మిద్యకృష్ణ, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, బాలసాయిలు, తిరుమలేష్, లక్ష్మణ్, శివకుమార్, రాజు, సురేష్‌తో పాటు 12 టీమ్ క్రీడాకారులు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ పరిధిలోని గంగానగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న వివిధ శాఖల అధికారులు తదితరులు

నవతెలంగాణ-అంబర్‌పేట



హిమాయత్ నగర్ డివిజన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన' సెంటర్లను పరిశీలించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయరెడ్డి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

22 నుంచి ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు

నవతెలంగాణ-అంబర్‌పేట:

గ్రహణంతో మొర్రి, కాలిన గాయాలతో అవయావల వంకరలను సరిచేయడం, జన్యుపర లోపంతో శరీరంపై విపరీత వెంట్రుకల పెరుగుదల నివారణకు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపును నిర్వహించనున్నారు. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపును ఏర్పాటు చేయనున్నారు. ఈ క్యాంపు కోసం నేటి నుంచి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వహకులు రాంకీ ఫౌండేషన్ చైర్మెన్ ముప్వ రాంరెడ్డి, గ్రీన్స్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు విద్యాభూషన్, డాక్టర్ గులాబీ రాణీ, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధి గద్దె భాస్కర్లు శుక్రవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మెగా ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు అమెరికాకు చెందిన వైద్యుల బృందం చే నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలోని సీతారాంబాగ్‌లోని డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్టు ఆసుపత్రిలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్ల నమోదు, మరిన్ని వివరాలకు 7816079234, 9848241640

సీపీఎస్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

అఖిలభారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య సభలో డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ వ్యవస్థ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అఖిలభారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య సభలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) డిమాండ్ చేశారు. శుక్రవారం కలకత్తాలో తొలి రోజు జరిగిన ఏఐఎస్‌జీఎఫ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితిని పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డాక్టర్ ముజీబ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కేంద్ర సంఘం కార్యదర్శి మారం జగదీశ్వర్, ఇన్‌చార్జి అధ్యక్షులు కస్తూరి వెంకట్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణి



నవతెలంగాణ-అంబర్‌పేట:

డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ చెందిన పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణి చేశారు. డీడీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చలి నుంచి కాపాడుకునేందుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ఎన్.గౌతంరావు, పి.గోవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రటరి పి.ఇంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, జాయింట్ సెక్రటరీలు డా. పుట్ట పాండురంగయ్య, డా.జి.హరిచరణ్, సభ్యులు సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా ద్వారానే విజ్ఞానం, ప్రపంచం అభివృద్ధి

ముత్తూట్ ఫైనాన్స్ గ్రూప్ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల జోనల్ మేనేజర్ జితేందర్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్యా ద్వారానే విజ్ఞానం, విజ్ఞానం ద్వారానే ప్రపంచం అభివృద్ధి చెందుతుందని ముత్తూట్ ఫైనాన్స్ గ్రూప్ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల జోనల్ మేనేజర్ జితేందర్ కుమార్, హైదరాబాద్ సీఎస్ఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ గ్రూప్ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ముత్తూట్ ఫైనాన్స్ జోనల్ కార్యాలయంలో ఉన్నత విద్యావంతులైన ఏడుగురు నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. తమ సంస్థ ద్వారా స్కాలర్ షిప్‌లు పొంది ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటు పడాలని వారు కోరారు. మెడికల్, ఇంజనీరింగ్, బీఎస్సీ, నర్సింగ్ కోర్సులు చదివే విద్యార్థులకు వారు స్కాలర్ షిప్ చెక్కులు అందజేశారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు వి.శ్రీలక్ష్మి, దీపిక, అజ్మా, కౌశిక్ సింగ్ లకు రూ.2,40,000, బీటెక్ విద్యార్థులు స్నేహిత, చరణ్, పెట్టెం ఆదర్శిణిలకు రూ.1,20,000ల స్కాలర్ షిప్ చెక్కులను వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్, ముత్తూట్ ఫైనాన్స్ సైబరాబాద్ రీజనల్ మేనేజర్ కె.వి.మురళీ, సికింద్రాబాద్ రీజనల్ మేనేజర్ గోలీ రోజా తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం చంద్రపురి కాలనీ, చంద్రపురి ఎక్స్‌టెన్షన్, కృపా విల్లాస్‌లో పర్యటించి కాలనీల్లోని నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కాలనీ వాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు భద్రయ్య, దామోదర్, మధుకర్ నాయుడు, నాగేశ్వర్ రావు సంతోష్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన గడువును నెల రోజులకు పెంచాలి

నవతెలంగాణ-కాప్రా

ప్రజా పాలన దరఖాస్తు గడువును నెల రోజులు పెంచాలని, ప్రజా పాలన సెంటర్ల దగ్గర హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేండ్ల తర్వాత ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం రావడంతో, దరఖాస్తు గడువు కొద్దిరోజుల్లో ఉండడంతో ప్రజలంతా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రజా పాలన సెంటర్ల వద్దకు భారీ ఎత్తున ప్రజలు వస్తున్నారన్నారు. దరఖాస్తు పై సరియైన అవగాహన లేక, ఎలా దరఖాస్తు చేయాలో తెలియక చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు పై అవగాహన కల్పించి, హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తు ఫారాలను ఉచితంగా పంపిణీ చేయాలని, అధిక ధరలకు దరఖాస్తులను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు అర్థమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలు ఆరు గ్యారంటీలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన' ఆరు గ్యారంటీలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కాప్రా డివిజన్ సాయిరాం నగర్ జిల్లా పరిషత్ దవాఖాన వద్ద ప్రజాపాలన దరఖాస్తులను శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల నుంచి జనవరి 6 వరకు మహాలక్ష్మి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని తెలిపారు. డీఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నాలుగు బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వికలాంగులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

వికలాంగులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అంగవైకల్యము మీ శరీరానికే గానీ మీలో ఉన్న మేధస్సుకు కాదని పేర్కొన్నారు. వికలాంగులు ఆత్మైర్య పడకుండా ముందుకు సాగవాలని, చట్టసభల్లో చట్టాలు చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వికలాంగులకు బ్లాంకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు సాయి జెన్ శేఖర్, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, మెస్ చార్జీలను విడుదల చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి



నవతెలంగాణ-కాప్రా

పెండింగ్ స్కాలర్‌షిప్, మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డికి సైనిక్ పురిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. ముఖ్యంగా విద్యార్థులకు అందజేయాల్సిన స్కాలర్‌షిప్ ఫీజు, రీయింబర్స్‌మెంట్ రూ.7,792 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. గత ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు దుప్పట్లు యూనిఫామ్స్, ట్రంకు పెట్టెలు, గ్లాస్, ప్లేట్లు ఇవ్వాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. ఉప్పల్‌లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, కాప్రా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్‌రావు, టీ.అరుణ్, కాప్రా మండల సహాయకార్యదర్శులు అనిల్, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన చరిత్రలో నిలుస్తుంది : పరమేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో చేపట్టిన ప్రజా పాలన చరిత్రలో నిలిచిపోనుందని కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికారని తెలిపారు. కాప్రా డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన వారంలోనే 6 గ్యారంటీలలో రెండింటిని అమలు చేయడం హర్షణీయమన్నారు. కొన్ని రోజుల్లోనే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని భీమా వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి రెడ్డి, గరిక సుధాకర్, డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, పాకాల రాజు, అల్లూరయ్య, శ్రీధర్‌రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, బిల్లు యాదవ్, నాగరాజ్, విట్టల్, సాయి కిరణ్ యాదవ్, లింగం, రాకేశ్ యాదవ్, శివ, పవన్, రాజు, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేసేందుకే 'ప్రజా పాలన'

- ఆరు గ్యారంటీల పథకాల ఫలాలు అర్హులందరికీ అందేలా చర్యలు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- మేడ్చల్ మండలంలో ప్రజాపాలన కార్యక్రమం పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేసేందుకే 'ప్రజాపాలన' కార్యక్రమం చేపట్టినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం జిల్లా పరిధిలోని మేడ్చల్ మండలంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మేడ్చల్ మండలంలోని 7, 23 వార్డులు, గౌడవెల్లి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా జరుగుతున్న గ్రామ సభను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన లబ్దిదారులకు ఆరు గ్యారంటీల ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారీగా పూర్తిస్థాయి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జనవరి 6వ తేదీ ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు ముందస్తుగానే సంబంధిత రిసిప్ట్ పర్చుల్ని, సిబ్బంది అందజేసిన దరఖాస్తులను పూరించి (నింపి) దరఖాస్తులు స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు. దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారంలో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. మొదటి రోజు ఎన్ని దరఖాస్తులు స్వీకరించారు..? శుక్రవారం వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులకు అవసరమైన ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు, ఫొటోలు తదితరాలు జత చేశారా..? అనే విషయాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంద మంది కంటే ఎక్కువగా ఉంటే మరో కౌంటర్ కూడా ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో సంబంధిత ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని వివరించారు. ప్రజాపాలన గ్రామసభలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎంతో జాగ్రత్తగా ఉండాలని, ఏమాత్రం పొరపాట్లు చోటు చేసుకున్నా ప్రజలకు ప్రభుత్వ పథకాలు దూరమవుతాయని, దీన్ని దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కొందరు దరఖాస్తుదారులు కొన్ని సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

సంక్షేమ పాలనతో ప్రజల మనసు గెలుస్తాం



- భవిష్యత్తు కాంగ్రెస్‌దే
- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్
- వంగేటి పర్వత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-కీసర

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే భవిష్యత్తు అని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన అందించి ప్రజల మనసు గెలుచుకుంటామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీసర బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వంగేటి పర్వత్ రెడ్డితో పాటు సుమారు 200 మంది తన అనుచరులతో కలిసి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోనే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థలు, ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.



కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం : వంగేటి పర్వత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీని గోధుమకుంట గ్రామంలో బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకుడు వంగేటి పర్వత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కీసర మండల అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కందాడి శివారా రెడ్డి, ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, గోధుమకుంట గ్రామ అధ్యక్షుడు దేవ్ కుమార్ పాల్గొన్నారు.

అయ్యప్పను దర్శించుకున్న వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ఉన్న శ్రీహరిహర నందన అయ్యప్ప స్వామిని శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా రాతితో అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించిన ఆలయ ధర్మకర్త ఆర్.మల్లారెడ్డి గురుస్వామికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్, బోడగ మధు యాదవ్, గోపాల్ యాదవ్, కిషోర్ యాదవ్, శేషు కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాగేష్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అన్ని వివరాలతో దరఖాస్తు ఇవ్వండి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజా పాలనలో ప్రజలు అన్ని వివరాలతో దరఖాస్తు ఇవ్వాలనినాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా పాలనలో భాగంగా నాగారం మున్సిపాలిటీలోని 1వ వార్డులోని ఆర్టీసీ కాలనీ కమిటీ హాల్‌లో, 4వ వార్డు ఆర్ఎల్ నగర్ కమ్యూనిటీ హాల్ దగ్గర ప్రజా పాలన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లా డుతూ.. ఆరు గ్యారంటీలను అప్లికేషన్ దరఖాస్తును అన్ని వివరాలతో నింపి అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, రాజేందర్ కుమార్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ సరితా రమేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాల్లో కౌంటర్లను పెంచాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రజా పాలన కార్యక్రమాల్లో దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు పెంచాలని సీపీఐ(ఎం) నాయకులు ఎర్రం శ్రీనివాస్, వెంకన్న ఆధ్వర్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి సమస్యలను స్వీకరిస్తుందని తెలిపారు. ఆ కేంద్రాలకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తుండడంతో ఆయా కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటు లేవన్నారు. దీంతో ప్రజలు జిరాక్స్ సెంటర్ నుంచి రూ.20 నుంచి రూ.30 చెల్లించి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలను ప్రజా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని కోరారు. కౌంటర్లు ఎక్కువ మోతాదులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. రామంతాపూర్ ఏరియాలోని టీవీ కాలనీ నుంచి లక్ష్మీనారాయణ కాలనీ వరకు గల కాలనీ ప్రజల దరఖాస్తులను రామంతాపూర్ మోడల్ స్కూల్‌లో తీసుకోవడంతో పాటు మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి తదితరులున్నారు.

ఆరు గ్యారంటీల అమలుతో భరోసా కల్పిస్తాం

- జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

పేదల శ్రేయస్సు, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. కీసర మండలం గోధుమకుంట గ్రామ పంచాయతీ కేంద్రాన్ని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యాం, ఎంపీవో వినూత్న రెడ్డి, సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, ఉప సర్పంచ్ అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

దశదిన కర్మలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సోదరుడు గుగులోత్ కిషన్ నాయక్ దశదినకర్మ కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. దశదినకర్మ కార్యక్రమాన్ని మహబూబాద్ పెద్ద తండా గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడుల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, మహమూద్, శ్యామ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ఉత్సాహంగా ప్రజలు

- కార్పొరేటర్ పల్లపు రవి



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు పథకాల ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజలు ఉత్సాహంతో దరఖాస్తులు చేసుకుంటున్నారని, ప్రతి కుటుంబం ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ పల్లపు రవి కోరారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 6వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజా పాలనలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాలను సందర్శించిన వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అభయ హస్తం పథకం ద్వారా ఆరు గ్యారంటీలను అమలు చేయబోతుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల సందర్శనలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ పంచాయతీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొలన్ అశోక్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పోచయ్య, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మండల మాజీ అధ్యక్షులు వరదారెడ్డి, సర్పంచ్ బాబుయాదవ్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మెన్ సత్యనారాయణ, ఎంపీటీసీ కుమార్,జిల్లా ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

కాపుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బండారికి సన్మానం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాప్రా కాపు కులాల అభివృద్ధికి, భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలతో కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దాసరి ప్రసాద్, కోశాధికారి నాగు, మాజీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, సూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు జీవిఎస్ రావు, నానాజీ, ఎల్.కే. నాయుడు, పులి సత్యనారాయణ, కొల్లా రామారావు, ఉంగరాల నాయుడు, జయరాం ప్రసాద్, శేషు, కొండేటి బాబు, రవికుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-బాలానగర్

రాజరాజేశ్వరి హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన పల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ విచ్చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బోయినపల్లి నుండి పెద్ద మెజార్టీ ఇచ్చి నన్ను గెలిపించిన మిమ్మల్ని ఎప్పుడూ మరువబోనని కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే కాలనీలోని రోడ్డు, డ్రయినేజీలు పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీవాసులు శ్రీనివాస్ చారి, ఆనంద్, సిరాజ్ నియర్ నాయకులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచేదే కాంగ్రెస్ పార్టీ

- **డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్**



నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో రెండవ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తు సేకరణ సెంటర్లను శుక్రవారం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత, పథకాలను ప్రజలకు వివరిస్తూ అసలైన నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ పాలనలోనే లబ్ధి జరుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్, కూడా ఇవ్వని దుస్థితిలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

ఏఐటీయూసీ విజయం కార్మికుల గెలుపు



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్

సింగరేణిలో జరిగిన కార్మిక సంఘ ఎన్నికల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని భారీ మెజారిటీతో ఏఐటీయూసీని గెలిపించి రాష్ట్ర గుర్తింపు సంఘంగా నిలబెట్టారు. ఈ విజయం కార్మికుల విజయం అని కుత్బుల్లాపూర్ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ అన్నారు. సింగరేణిలో ఏఐటీయూసీ యూనియన్ సభ్యులు గెలిసిన సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట, షాపూర్ నగర్‌లో, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైనా భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలి సంఘం ఆధ్వర్యంలో బాణసంచాలను కాల్చి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వామి, వంగాల శ్రీనివాస్‌ల, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఏఐటీయూసీ వి. హరినాథ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రపంచంలోని మెజారిటీ ప్రజలంతా ఏదో ఒక పనిచేసే కార్మికులేనని కానీ, కొంతమంది కార్పొరేట్, భూస్వాములు రాజకీయం చేస్తూ ప్రభుత్వాలను తమ చేతుల్లో ఉంచి సంపదను, శ్రమను దోచుకుంటున్నారు. కార్మికులను పేదవారిగా ఉంచే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో, కార్మికుల రాజ్యం ద్వారానే పేద ప్రజల కష్టాలు తీరుతాయని అదే నినాదంతో దేశంలో ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడేది ఏకైక సంఘం ఏఐటీయూసీ అని కార్మికుల కోసం ఎన్నో పోరాటాలను చేసిన చరిత్ర ఉందని వ్యాఖ్యానించారు. ప్రజలు చైతన్య వంతులు అయ్యారని అందుకే ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని దానికి నిదర్శనం ఈ ఎన్నికల్లో ఏఐటీయూసీ ని గెలిపించడమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చర్లపల్లి రాములు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, కె.వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు సుంకిరెడ్డి, రవి, ముసలెయ్య, యాదగిరి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను సద్వినియోగం చేసుకోండి



- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పేదలకు మెరుగైన సేవలందించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం135 డివిజన్ ఇంద్రానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఆయన, డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఏదైనా రోగం వస్తే పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారిపోయిందన్నారు. ఇది గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటికి చేరువలోనే బస్తీ దవాఖానను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్‌ఓ రఘునాథ్ స్వామి, డిప్యూటీ డీఎం హెచ్‌ఓ ఆనంద్, డాక్టర్ ప్రసన్న వైద్య సిబ్బందితో పాటు బీఆర్ఎస్ నాయకులు అనంత్, మోసిన్, ముత్యాలు, జమ్‌ధార్, రాజేష్, నరేష్,సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల దరఖాస్తుదారుల్లో అయోమయం

- **సి.పి.ఐ. మల్కాజిగిరి మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు**



నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలు అందించడంలో అధికారులు విఫలం అయ్యారని సీపీఐ మల్కాజిగిరి మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఇంటి వద్దకు వచ్చి లేదా ఆయా సంబంధిత కమిటీ హాల్ వార్డు ఆఫీసుల్లో దరఖాస్తు ఫారాలు అందిస్తారని తెలిపారు. కానీ అలా ఇవ్వకపోగా అందుకు విరుద్ధంగా దరఖాస్తు ఫారాలు లేవని మీసేవ నెట్ షాపుల్లో దరఖాస్తు ఫారాలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు చెప్పన్నారన్నారు. ఇది అదనుగా మీసేవ ఇంటర్నెట్ షాపుల్లో అధిక ధరలు వసూలు చేస్తూ దరఖాస్తు ఫారాలు ఇస్తున్నారని మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఫారాలను సంబంధిత కేంద్రాలలో మాత్రమే తీసుకోవాలని జిరాక్స్ ఫారాలను అనుమతించడం కుదరదు అంటున్నారని తెలిపారు. ఒకవేళ దరఖాస్తు ఫారాలు లేనిచో ఎప్పుడు ఇస్తారో స్పష్టంగా తెలపాలని కానీ దరఖాస్తు దారులను అయోమయానికి గురిచేసి విధానం సరైంది కాదని నాగరాజు ఆరోపించారు. మీసేవ ఇంటర్నెట్ కేంద్రాల్లో ఫారాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ఈ విధంగా ప్రోత్సహించడం ఎంతవరకు సరైందని నాగరాజు ఆరోపించారు.

అబ్బుర పరిచిన వికలాంగుల క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

గత రెండురోజులుగా ఎల్‌బి స్టేడియంలో 28.12.2023 నుంచి 30.12.2023 వరకు నిర్వహిస్తు న్న హాప్ కప్ క్రికెట్ టోర్నమెంట్ 2023 నిన్న తెలంగాణ రాష్ట్రం గవర్నర్ తమిళిసై శుక్రవారం ప్రారంభించారు. వికలాంగుల మహిళలకు, పురుషులకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎస్.వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరికి చెందిన vikalangulam క్రికెట్ ఆడటం జరిగిందన్నారు. పోటీలో పాల్గొన్న నాకు మేమెంతో ప్రధానం చేశారు ఐసీసీఎల్ ముఖ్య నిర్వాహకులు సంగీత్, సిల్వర్ సర్వేశ్, యాదవ్ చుక్క, ఆనంద్ చేతుల మీదుగా ఈ మెమొంటో ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్.శంకర్ నాయక్, అర్.కృష్ణ నాయక్, దేవేందర్ నాయక్, ఎస్. అంజయ్య, రజిత, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. రేపు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాల్గొని, విజేతలకు బహుమతులు ఇవ్వనున్నారు. కాంగ్రెస్ నాయకులు హనుమత్ రావు పాల్గొన్నారు.



అల్వాల్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయ కురాలు భవిత 'తల్లి' ఇటీవల కన్ను మూశారు. సమాచారం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం నిర్వహించిన మృతురాలి దశదిన కర్మకు హాజరయ్యారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన, మృతురాలి కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.
నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కానుకలను పంపిణీ చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదర, సోదరీమణులకు అందిస్తున్నటువంటి క్రిస్మస్ కానుకలను సూరారం 129 డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదర, సోదరీమణులకు కానుకలను పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా సూరారం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని, 24 గంటలు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. క్రైస్తవుల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించి వారి హక్కులను కాపాడుతాం' అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజీవ్ గాంధీ నగర్ ప్రెసిడెంట్ దొడ్ల శ్రీనివాస్, విజయ్, శౌర్య, పాస్టర్, ఆనంద్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యను అందించాలి



- **కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యను అందిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు అన్నారు. శుక్రవారం ప్రగతి నగర్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్‌లను పరిశీలించి వారినీ అభినందించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కృషి, పట్టుదలతో అనుకున్న గమ్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, సుశీల్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దొరల పాలన పోయి కాంగ్రెస్ ప్రజల పాలన వచ్చింది



- **మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల దొరల పాలన పోయి ప్రజా సంక్షేమాన్ని కోరే కాంగ్రెస్ పార్టీ ప్రజలపాలన వచ్చిందని మాజీ కౌన్సిలర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని శ్రీ సాయి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల వద్దకే అధికారులను పంపించడం ఆనందనీయమని తెలిపారు. కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా ఇస్తున్నారని ప్రజలు ఉపయోగించుకొని 6 గ్యారంటీలను ప్రతి పేదవాడికి అందే విధంగా చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, దున్నేవారికే భూమి అని దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని సుబ్బండ జాతులకు, కుల మతాలకు మేలు చేసే పార్టీ అని అన్నారు. దేశ ప్రజలు ఏఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జోడో యాత్ర వలన ఈ దేశం మాది అనే భావన ప్రతి ఒక్కరిలో కలిగిందని అన్నారు. ప్రజాపాలన కేంద్రంలో ప్రజలకు మేలైన సేవలు దించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కేంద్రంలో ప్రజాపాలన కేంద్ర ఇన్‌చార్జి గజేంద్ర బాబు కాంగ్రెస్ నాయకురాళ్లు మంగ, సులోచన, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో పద్మా నగర్ ఫేస్- 2 రింగ్ రోడ్డు వద్ద దేవరకొండ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెన్నెల కృష్ణ, గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం జరిగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పద్మ నగర్ మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి బలవన్మరణం



నవతెలంగాణ-బాలానగర్

ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర డిగ్లూరు మండలానికి చెందిన సోమనాథ్ (28), అశ్వినిలకు ఆరు నెలల కిందట వివాహమైంది. దంపతులిద్దరూ జీవనోపాధి కోసం నగరానికి వచ్చి బాలానగర్ వినాయకనగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. సోమనాథ్ అమీర్ పేటలో ఓ స్విగ్గీ ఫుడ్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు భార్య అశ్విని సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లింది. అదే సమయంలో ఇంటికి సమీపంలోని సెలూన్ వద్దకు వచ్చిన సోమ నాథ్ అక్కడే కొద్దిసేపు గడిపాడు. సెలూన్ సిబ్బందితో నవ్వుతూ సరదాగా కబుర్లు చెప్పి తాగునీటి క్యాన్ తీసుకొని ఇంటికెళ్లాడు. భార్య సాయంకాల సమయంలో తిరిగి ఇంటికొచ్చి తలుపు కొడితే ఎంతకీ భర్త తలుపు తీయకపోవడంతో బలవంతంగా తలుపు తోసి చూడగా సోమనాథ్ వంటగదిలో ఫ్యాన్ సీలింగ్ హుక్కుకు నైలాన్ తాడుతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. మరో గదిలో బండలపై చాక్‌పీస్‌తో 'బై బై అశ్విని.. సారీ' అనే అక్షరాలు రాసి ఉన్నాయి. పక్కనే మరాఠీలో రాసిన సూసైడ్ నోట్ ఉండగా.. అందులో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేకపోతు న్నానని నన్ను క్షమించాలని లెటర్‌లో రాసినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల గురించి తనకేమీ తెలియదంటూ భార్య అశ్విని కన్నీరుమున్నీరుగా విలపించింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అభ్యర్థుల ఖర్చుల వివరాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను రీకన్సిలేషన్ చేసి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పిస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు నియమించబడిన కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాష్ మీనా, నాగ్వీ బలాసాహెబ్ బాపురావు అన్నారు. శుక్రవారం వారు జిల్లా సహకార అధికారి, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఆర్.శ్రీనివాస మూర్తితో కలిసి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలించారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని వారు నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన డిసెంబర్ 3వ తేదీ వరకు అయిన ఫైనల్ ఖర్చు వివరాలను 30 రోజుల్లో సమర్పించాలని, వాటిని పరిశీలించి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. అభ్యర్థులు తమ పూర్తి తుది ఖర్చుల వివరాలను అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లు నాగేశ్వరరావు, శ్రీనివాస్ రాజు, ఆంజనేయులు, రామచంద్ర, రవి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయండి

- **నెహ్రూ నగర్ వాసుల వినతి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్ నెహ్రూ నగర్, జిషాన్ ప్రధాన రహదారి తో పాటు, వెనుక వీధిలో విద్యుత్ స్తంభాలు పాక్షికంగా దెబ్బ తినడంతో పాటు స్తంభానికి స్తంభానికి చాలా దూరం ఉండడంతో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్ సాబేర్ పి.లక్ష్మణ్ చారి, స్థానికులతో కలిసి శుక్రవారం ఐడీపీఎల్ సమీపంలో గల ప్రాగ విద్యుత్ సబ్ స్టేషన్‌లో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు గత కొన్ని ఏండ్ల క్రితం వేసినయని కొన్ని వీధుల్లో విద్యుత్ స్తంభాలు పగుళ్లు చెంది ప్రమాద భరితంగా మారాయని తెలిపారు. కొన్ని వీధుల్లో వైర్లు వేలాడుతుండడంతో ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకొ స్తుందని ఆందోళన చెందుతున్నామన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సుమారు తమ నెహ్రూ నగర్ ప్రాంతంలో 30కి పైగా కొత్త విద్యుత్ స్తంభాల తోపాటు ఎల్ఈడి లైటింగ్ సిస్టం అమర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ ఆదిల్, కోశాధికారి మొహమ్మద్ ఆలంగిర్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగించుకోవాలి



- **కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాల్లో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత తో కలిసి పర్యటించి అక్కడి ఏర్పాట్లను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా దరఖాస్తు ఫార్మ్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలనీ అన్నారు. ఆల్విన్ కాలని డివిజన్ శంశిగూడ వార్డ్ కార్యాలయం, పీజేఆర్ నగర్, ద్వారక నగర్, వెంకటేశ్వర నగర్, ఆర్.పి కాలనీ,ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ డివిజన్లలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనమే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానం అని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడాలో వార్డ్ కార్యాలయం,పీజేఆర్ నగర్ నందు ఏరాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంలో ప్రజలకి ఉన్న అపోహల గురించి వివరించారు. నేటి నుంచి జనవరి 6 వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రజల నుంచి మహాలక్ష్మి,అభయ హస్తం,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడ లో గల మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారా యణ శాస్త్రి ఆధ్వర్యంలో మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామికి, సవర్ణ సవాహన పూర్వక నవగ్రహ దేవాలయం శ్రీవారికి సువర్ణ పుష్పార్చన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచంలోనే అరుదైన ఈ స్వామి వారి ఆలయం అభివృద్ధి పరచడానికి భూ సేకరణకు ప్రయత్నాలు ముమ్మరం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అందరూ భాగస్వాములై, ఒక్కొక్కరి పేరున నూట పదకొండు రూపాయలు చొప్పున విరాళాలు అందించాలని కోరారు. చిలకలగూడ చౌరస్తా, బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ నిరంతరం కొనసాగుతుందని, దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్న ప్రసాద విరాళాలు అంద చేయి భక్తులు, ఆలయ కార్యాలయంలో తనను సంప్రదించాలని ఆయన కోరారు.



ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తామని 140 డివిజన్ ప్రెసిడెంట్ జీడి సంపత్ గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి సాయిబాబా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలో భాగంగా 6 గ్యారెంటీ స్కీం లను అమలు చేసే దిశగా ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ క్రమంలో డివిజన్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రాలని సందర్శించారు వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం పేరుతో రైతు భరోసా, మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి చేయూత వంటి పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. నవతెలంగాణ-మల్కాజిగిరి



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు అన్నపూర్ణమ్మ భర్త జగన్ మోహన్‌రావు మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నరసింహా గౌడ్, అన్నపూర్ణ, స్వప్న రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ పార్టీ
సభ్యత్వానికి బలదేవరెడ్డి రాజీనామా



నవతెలంగాణ - తుర్కయంజాల్

అబ్దుల్లాపూర్‌మెట్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందాల బలదేవరెడ్డి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డికి అందజేసినట్లు పేర్కొన్నారు. పార్టీలో గతకొంత కాలంగా క్రియాశీలంగా పనిచేశానని, పార్టీలో తనకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు.



సమస్యలను వెలికితీసేందుకు
ముందుంటుంది 'నవతెలంగాణ'

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెలికితీసేందుకు 'నవతెలంగాణ దిన పత్రిక' ఎప్పుడూ ముందుంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ యువ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్‌తో కలిసి నవతెలంగాణ దిన పత్రిక - 2024 నూతన క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి, కార్మిక, కర్షకుల సమస్యలను నవతెలంగాణ దిన పత్రిక వెలికి తీసి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాదర్ సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్, నర్సింగ్, తోట అరవింద్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ మ్యాథ్స్
ఒలంపియాడ్ టాపర్స్‌కు సన్మానం



నవతెలంగాణ - చైతన్యపురి

విద్యార్థులు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని గణితంలో అద్భుతాలు సృష్టించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ టాపర్లకు నిర్వహించిన అభినందన సభకు చైర్మన్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాపర్లకు అభినందనలు తెలిపి నగదు, సర్టిఫికెట్లను అందజేశారు. తర్వాత ఆయన మాట్లాడుతూ రామానుజన్ చేసిన సేవలు ఎంతో ఆదర్శనీయమని, గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని అందించినటువంటి మహనీయుడని గుర్తు చేశారు. చిన్న తనం నుండి గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచుకొని, వాటిలో అద్భుతం సృష్టించారని తెలిపారు. ప్రథమ బహుమతి రక్షిత్ సాయి, కార్తిక, గౌతమ్, ఏ చౌదరి, త్రినాద్ రావులకు 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి క్రితిక, విజయ, మణిదీప్, యశస్విని, పునిందులకు మూడువేల రూపాయలు, తృతీయ బహుమతి సాయి చరణ్, శివ గణేష్, చరిత కుమార్, సింధుజ, రోహిత్‌లకు 3000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

2024 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఆలోచన కార్యాలయం దిల్ సుఖ్ నగర్‌లో కొలను శివారెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వాస్తు జ్యోతిష్య, మైసూరు దత్త పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బ్రహ్మశ్రీ వావిలాల దామోదర్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వావిలాల దామోదర్ శర్మ మాట్లాడుతూ 2024 సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో భగవంతుని కృప ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ సంవత్సరం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. రాజకీయ రంగంలో కొన్ని మార్పులు, చేర్పులు జరుగుతాయని అన్నారు. ఈ ఆవిష్కరణలో కొలను శివారెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొలను నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఆలోచన వ్యవస్థాపకులు జన్నేపల్లి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బోగా చంద్రయ్య, కాలనీ కల్చరల్ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, జోర్కా రాము, దుబ్బ స్వామి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో జీహెచ్ఎంసీ ద్వారా మంజూరైన రూ.30 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేట బానోతు సుజాతా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే..పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తీగల అమర్నాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మమతా మల్లేష్ గౌడ్,రాంచందర్‌నాయక్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉద్యమకారుల సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో పాటు ప్రత్యేకంగా ఉద్యమకారుల అభ్యున్నతికి తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపెల్లి వీరేశ్ కుమార్, జిల్లా సీనియర్ ఉద్యమకారులు అంతటి ధనంజయ్య గౌడ్, బుర్ర జంగం గౌడ్, ఎం.డి.అక్బర్, నల్లా జగన్, నక్క జంగయ్య గౌడ్, అందేకర్ బాబులాల్, బంగారు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడి నిందితుడికి
20 ఏండ్ల జైలు శిక్ష



నవతెలంగాణ - హయత్ నగర్

లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా ఏడాదిన్నరలో 20 ఏండ్ల జైలు శిక్ష తోపాటు రూ.25వేలు జరిమానా విధించింది. ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ తెలిపిన వివరాల ప్రకారం..రాఘవేంద్ర నగర్ కాలనీ, జిల్లెల గూడ, మీర్ పేటలో మహ్మద్ సమీరా, సల్మాన్ ఖాన్ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి స్వస్థలం బీహార్ రాష్ట్రం. బతుకు దేరువు కోసం వారితో పాటుగా తాజే బుల్ ఖాన్‌ను వెంటతెచ్చుకున్నారు. సల్మాన్ ఖాన్ చికెన్ దుకాణం నడుపుతున్నాడు. 29 మార్చి 2022 నాడు ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై తాజేబుల్ ఖాన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధిత కుటుంబీకులు అప్పట్లో మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేస్తే, అరెస్ట్ చేశారు. పొక్సో చట్టం ద్వారా ఈ కేసును నమోదు చేసుకొని, వేగవంతంగా దర్యాప్తు చేశారు. దీంతో ఏడాదిన్నరలోనే ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా నిందితుడికి 20 సంవత్సరాల జైల్ శిక్ష తో పాటు, రూ.25వేలు జరిమానా విధించింది. అనంతరం ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన పోలీసులను అభినందించారు.

6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం



పీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని పీసీసీ మెంబర్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణానగర్ వార్డు కార్యాలయం, సౌభాగ్యపురం కాలనీ సంక్షేమ భవనం పార్క్, మార్గదర్శి కాలనీ సంక్షేమ సంఘ భవనం, హరిపురీ కాలనీ కమిటీ హాల్స్(పార్క్)లలో శుక్రవారం గ్యారెంటీల పథకాల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో సమీక్షించి.. లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒకరు దరఖాస్తులు చేసుకున్నేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రావ్ రాష్ట్ర రమేష్ నేత, శివ, కల్యాణ్ యాదవ్, నగేష్, రమేష్, రఘు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, రేణుక, జయశ్రీ, సంతోష, మమత, రమాదేవి, స్వరూప, కవిత, మాధవి, లావణ్య, రాజు నాయక్, అక్రమ్, సలిం, ప్రేమ్, భాస్కర్, పింటు, శ్రీధర్, జాంహాగిర్, శ్రీకాంత్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

అధికారులే
స్వయంగా సమస్యలు పరిష్కరించాలి



చీఫ్ జనరల్ మేనేజర్ ఆనంద్

నవతెలంగాణ-తుర్కయంజాల్

అధికారులే స్వయంగా వినియోగదారుల వద్దకే వెళ్లి, విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని చీఫ్ జనరల్ మేనేజర్, ఆర్ఆర్‌జోన్ ఆనంద్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లక్ష్మీ నగర్, ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో దెబ్బతిన్న, వంగిపోయిన, తుప్పు పట్టిన స్తంభాలను, అపరిశుభ్రమైన ట్రాన్స్ఫార్మర్లను ఇంకా సరిగ్గా పని చేయని ఏబీ స్విచ్‌లను గుర్తించినట్లు తెలిపారు. స్థానికులను సంప్రదించి, వారి బిల్లులో పేరు మార్పిడి సంబంధించిన వివరాలను, ఇతర సమస్యలను నమోదు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఆయన వెంట ఎస్ఈ. పీ కరుణాకర్ బాబు, డీఈ పి. యాదగిరి, ఏడీఈఎమ్. వినోద్ రెడ్డి ఉన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో మేయర్ పారిజాత



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణంలో వెలిసిన శ్రీ ఉప్పలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు శుక్రవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. జ్యోతి, మేనేజర్ నగేష్, అర్.ఓ. చంద్రశేఖర్ రెడ్డి, ఏ.ఈ.వినీల్, టి.పి.ఓ.లాలప్ప, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 20వ డివిజన్‌లోని ఉద్యోగ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డితో కలిసి మేయర్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కో ఆపరేటివ్ బ్యాంక్‌గా 'విశాఖపట్నం'

- విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ప్రసాద్

నవతెలంగాణ- నాగోల్



మల్టీస్టేట్ బ్యాంకుగా భారతదేశంలోని 50 బ్రాంచీలతో ఉత్తమ కో ఆపరేటివ్ బ్యాంకుగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మన్ననలు పొందిందని విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నాగోలు డివిజన్‌లోని విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ నాగోల్ బ్రాంచ్ మేనేజర్ సంజయ్ కుమార్ అండి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బ్యాంకు డైరెక్టర్లు జె.వి సత్యనారాయణ, పి .నారాయణ, జోనల్ మేనేజర్ పి .ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకరికోసం అందరూ, అందరీ కోసం ఒక్కరు అనే సహకార స్ఫూర్తితో సామాన్య ప్రజల సాధికారతకు సహకార బ్యాంకులు ఎంతో కృషి చేస్తాయన్నారు. 108 సంవత్సరాల చరిత్ర కలిగిన విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ సహకార స్ఫూర్తితో, బ్యాంకు సభ్యుల సహకారంతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగోలు శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులు అమరవల్లి. గోవిందరావు, సిహెచ్. వెంకట రామకృష్ణమూర్తి బొడ్డుపల్లి కృష్ణ, వెంకట నాగలక్ష్మి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగిగా, నటుడిగా
సేవలందించిన మధుసూదన్ రావు

- జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ కాబిరాజ్ సేథ్య

నవతెలంగాణ- నాగోల్

జియోలాజికల్ సర్వే ఇండియాలో 32 సంవత్సరాలుగా మధుసూదన్‌రావు ఒక ఉద్యోగి గానే కాకుండా నటుడిగా సేవలందించారని జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ అండ్ పి అండ్ ఏ కాబిరాజ్ సేథ్య అన్నారు. మధుసూదన్ రావు పదవీ విరమణ సభను జీఎస్ఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుసూదన్ రావు ఒక ఉద్యోగిగా, జీఎస్ఆర్‌సీలో నటుడిగా సేవలు అందించారని కొనియాడారు. రిక్రియేషన్ క్లబ్ ద్వారా ఎన్నో నాటికలు ప్రదర్శించారని గుర్తు చేశారు. ముఖ్యంగా మాస్టర్ ఐఖ పరివార్ అను నాటకంలో జీఎస్ఐ ఉద్యోగులందరినీ నవ్వించారని చెప్పారు. ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. అనంతరం జీఎస్ఐఎస్ టీ ఎస్ సీ రీజినల్ సెక్రటరీ, సౌతేర్న్ రీజియన్ మధిర సత్యనారాయణలతో కలిసి మధుసూదన్ రావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా జీఎస్ఐఎస్‌సీఎస్‌టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజియన్ సెక్రటరీ మధిర సత్యనారాయణ, సంఘం నాయకులు జె రాజశేఖర్, కె సునీల్ కుమార్, జానకి రావు, జి. మల్లేష్, ఎం. రవీందర్, బి. జయమ్మ అంజలి, యాదవ్, ఉద్యోగులు, కళాకారులు పాల్గొన్నారు.



గ్యాస్ దుకాణం వద్ద బారులు తీరిన జనం



నవతెలంగాణ-హయత్‌నగర్
గ్యాస్ సబ్సిడీ కోసం కేవైసీ ఏర్పాటు చేసుకోవడం కోసం హయత్ నగర్ లో భాగ్యలత వద్ద ఉన్న హెచ్ పీ గ్యాస్ దుకాణం వద్ద శుక్రవారం బారులు తీరిన జనం

హైదరాబాద్ జిల్లాలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్త గ్యారెంటీల దరఖాస్తులను ప్రజలు నుంచి అధికారులు స్వీకరించారు. రెండు రోజు కూడా ప్రజలు తరలివచ్చారు.



Zone wise Praja Palana GHMC		29.12.2023			Cumulative		
S.no	Zone	No of households covered today	No of Abhayahastam applications received today	No of other applications received today	No of households covered Till Date	No of Abhayahastam applications received Till Date	No of other applications received Till Today
1	LB Nagar	66212	41639	8243	123507	69393	11921
2	Charminar	72020	76379	10774	126075	115416	16256
3	Khairathabad	57741	48656	8453	100001	77532	11949
4	Kukatpally	77924	58723	6016	122600	95188	8908
5	Serilingampally	41654	27526	7062	62673	43713	10429
6	Secunderabad	67391	53589	8130	109490	86902	11584
7	Sec-Cantt.	24000	6515	112	24000	10282	378
	Grand Total	407042	313226	48802	668746	498428	71325

5 ఏండ్లు కరువొచ్చినా... నో ప్రాబ్లమ్



- 100 శాతం మురుగు శుద్ధిగా జలమండలి అడుగులు
- ఓఆర్ ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 2 ప్రారంభం
- వినియోగంలోకి వచ్చిన కోకాపేట, దుర్గం చెరువు ఎస్టీపీలు
- కలుషిత నీరు, లీకేజీలు అరికట్టేందుకు కొత్త యంత్రం
- జలమండలి ఖాతాలో 5 అవార్డులు

జలమండలి ఇయర్ రౌండప్ 2023

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో వరుసగా అయిదేండ్లు కరవు వచ్చినా.. తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేకుండా సుంకిశాల వంటి ప్రాజెక్టు రూపొందించి శరవేగంగా పూర్తి చేసేందుకు అడుగులు వేస్తోంది జలమండలి. కోటికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి సరఫరాతో పాటు మురుగు నీటి నిర్వహణ బాధ్యతల్ని జలమండలి నిర్వర్తిస్తుంది. పెరుగు తున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సేవలను అందించడానికి తన పరిధిని మరింత విస్తరిం చుకుంటూ జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు లోపలి మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలకు సైతం తాగునీరు అందిస్తుంది. ఇక మురుగు శుద్ధి నిర్వహణలోనూ అధునాతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చు కుంటూ సమర్థ సేవల్ని అందిస్తోంది.

అధునాతన టెక్నాలజీతో ఎస్టీపీల నిర్మాణం

నగరంలో రోజూ ఉత్పన్నమయ్యే మురుగును వందశాతం శుద్ధి చేయాలనే లక్ష్యంతో అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్తగా 31 ఎస్టీపీలను నిర్మిస్తోంది. తక్కువ ధరకే వినియోగదారులకు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవల్ని అందిస్తోంది. మానవ రహిత మురుగు శుద్ధి, మ్యాన్ హెూల్ క్లీనింగ్‌లో యంత్రాల వాడకం, మ్యాన్ హెూల్ వ్యర్థాల తరలింపునకు సిల్ట్ కార్టింగ్ వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఔటర్ ప్రజల దాహార్తి తీర్చడానికి ఓఆర్ఆర్ ప్రాజెక్టు

జీహెచ్ఎంసీ అవతల, ఔటర్ రింగు రోడ్డు లోపలి ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసేందుకు ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 1 ద్వారా రూ. 613 కోట్ల వ్యయంతో కొత్తగా 164 రిజర్వాయర్లు నిర్మించడంతో పాటు 1571 కిలో మీటర్ల మేర పైపు లైన్ నెట్ వర్క్ వేశారు. 4.36 లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందారు. ఇక ఓఆర్ ఆర్ ఫేజ్ - 2 ప్రాజెక్టును మొత్తం రూ.1200 కోట్ల వ్యయంతో చేపట్టగా కొత్తగా 73 సర్వీసు రిజర్వాయర్లు (138 మిలియన్ లీటర్ల సామర్థ్యం), 2988 కిలో మీటర్ల మేర నూతన పైపు లైను నెట్ వర్క్ ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే మొత్తం 3.6 లక్షల కుటుంబాలు, 25 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది.

తాగునీటి సరఫరాలో ఐఎస్ఓ ధ్రువపత్రం

హైదరాబాద్ మహానగర వాసులకు తాగునీటి సరఫరాలో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలకు జలమండలికి ఐఎస్ వో-9001:2015 ధ్రువ పత్రం మరోసారి లభించింది. ఈ ధ్రువీకరణను మరో 3 ఏండ్లు పొడిగిస్తున్నట్టు జియోటెక్ గ్లోబల్ సర్టిఫికెట్ ప్రయివేటు లిమిటెడ్ ప్రతినిధులు తెలియజేశారు.

మురుగునీటి నిర్వహణలో

మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ, పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, సిబ్బంది ఆరోగ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలకు గానూ పారిశుధ్య నిర్వహణలో జలమండలి అంబర్ పేట్ ఎస్టీపీకి ఐఎస్వో ధ్రువపత్రం లభించింది. క్వాలిటీ మేనేజ్ మెంట్ - ఐఎస్వో 9001-2015, ఎన్విరాన్ మెంటల్ మేనేజ్ మెంట్ సిస్టం - ఐఎస్వో14001-2015, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్ మెంట్ - ఐఎస్వో 45001-2018 అనే 3 విభాగాల్లో ధ్రువపత్రం వచ్చింది.

అందుబాటులోకి వచ్చిన రెండు ఎస్టీపీలు

హైదరాబాద్‌లో మురుగు నీటి శుద్ధి కోసం చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టుల్లో భాగంగా నిర్మించిన ఎస్టీపీల్లో రెండు ప్రారంభమయ్యాయి. కోకాపేట్ లో 15 ఎంఎల్డీల సామర్థ్యం, రూ.41 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎస్టీపీని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఇక దుర్గం చెరువు ఎస్టీపీని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి ప్రారంభించారు. 7 ఎంఎల్డీల సామర్థ్యం, రూ. 35.11 కోట్ల వ్యయంతో ఈ నిర్మితమైంది.

వంద శాతం మురుగు శుద్ధి దిశగా అడుగులు

హైదరాబాద్ మహా నగరంలో రోజూ ఉత్పన్నమయ్యే మురగు నీటిని వంద శాతం శుద్ధి చేయడం కోసం రూ.3866 కోట్ల వ్యయంతో 1259.5 ఎంఎల్డీల సామర్థ్యం గల కొత్తగా 31 మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మిస్తోంది.

1) ప్యాకేజీ-1లో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1230.21 కోట్లతో 8 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 402.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.

2) ప్యాకేజీ-2లో రాజేంద్రనగర్, ఎల్బీ నగర్ సర్కిల్ ప్రాతాల్లో రూ.1355.33 కోట్లతో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ 480.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.

3) ప్యాకేజీ-3లో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ ప్రాంతాల్లో రూ.1280.87 కోట్ల వ్యయంతో 17 ఎస్టీపీలను ఏర్పాటు చేసి, ఇక్కడ 376.5 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు. ఈ ఎస్టీపీలన్నీ అందు బాటులోకి వస్తే రోజూ ఉత్పన్నమయ్యే మురుగును వంద శాతం శుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్ దక్షిణాసియాలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది.

వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలు ప్రారంభం

మ్యాన్ హెూల్ శుభ్రం చేసిన తర్వాత అందులో నుంచి తీసిన వ్యర్థాలు (సిల్ట్) ఎప్పటికప్పుడు అక్కడి నుంచి తొలగించేందుకు మొత్తం 162 కొత్త వాహనాల్ని వాహనాలను తీసుకువచ్చింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన 162 మందిని అధికారులు ఎంపిక చేశారు. జలమండలి పరిధిలో ఉన్న 162 సెక్షన్లలో.. సెక్షన్ కు ఒకటి చొప్పున వీటిని కేటాయించనున్నారు.

కలుషిత నీరు కనిపెట్టేందుకు..

కలుషిత నీరు, లీకేజీలు అరికట్టడానికి జలమండలి క్విక్ ఇన్స్పెక్షన్ వాటర్ పొల్యూషన్ సిస్టం (క్యూఐడబ్ల్యూపీఎస్) అనే యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొ చ్చింది. పైప్ ఇన్ స్పెక్షన్ కెమెరా సిస్టం ద్వారా కలుషిత నీటి సరఫరా, లీకేజీలను త్వరగా గుర్తించవచ్చు. యంత్రం పైపునకు ఉన్న కెమెరాను సమస్య గుర్తించిన పైపు లైన్ / మ్యాన్ హెూల్ లోకి పంపిస్తారు. రిమోట్ తో కూడా ఆపరేట్ చేయ వచ్చు. వీడియో రికార్డు చేయడానికి అందులో మెమొరీ కార్డు సౌకర్యం సైతం ఉంది.

నాణ్యత యాప్

నగరంలో సరఫరా చేస్తున్న మంచినీటి నాణ్యతపై నమ్మకం కల్పించడానికి, వినియోగదారుల భాగస్వామ్యంతో నీటి సరఫరా, క్వాలిటీని ఎప్పటికప్పుడు పరీక్షించడం కోసం " నాణ్యత " పేరుతో జలమండలి ప్రత్యేకంగా యాప్ రూపొం దించింది. జలమండలి పరిధిలోని ఆయా సర్కిళ్లలో దాదాపు 12 వేల మంది జలమిత్ర వినియోగదారులను ఏర్పాటు చేసి వారి నుంచి నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. జలమండలి ఈ ఏడాది మొత్తం 5 అవార్డులను తన ఖాతాలో వేసుకుంది.





ప్రజాపాలన భేష్

- అర్హులందరూ సద్వినియోగించుకోవాలి
- ప్రతీ కేంద్రం వద్ద తాగునీటి సరఫరా
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్-2) ఎం.స్వామీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన భేష్‌గా ఉందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్-2) ఎం.స్వామీ తెలిపారు. గురువారం నుంచి ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుకు దరఖాస్తు స్వీకరణ బాలానగర్ మండల్, కూకట్‌పల్లి డివిజన్ 121 వార్డులో ఏర్పాటు చేసిన కేంద్రంలో జరుగుతుండగా డైరెక్టర్ (ఆపరేషన్-2) ఎం.స్వామీ శుక్రవారం పరిశీలించారు. ఫారుల తీసుకోవడానికి, సమర్పించడానికి కేంద్రానికి పెద్దఎత్తున ప్రజలు తరలివ చ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ స్వామీ వారితో మాట్లాడారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఉంద న్నారు. దరఖాస్తులను పరిశీలించిన స్వామీ అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు దారులు ముఖ్యంగా రశీదును తీసుకోవాలని కోరారు. గురువారం ప్రారం భమైన కార్యక్రమం ఆది, సోమవారం సెలవుదినాన్ని మినహాయించుకుని వచ్చే నెల 6వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడున్న సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు, సలహాలను అందించారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రతీ కేంద్రం వద్ద జలమండలి నేతృత్వంలో ఉచితంగా తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. మంచినీటిని అందించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించినట్టు తెలిపారు.





అభయ హస్త గ్యారెంటీల దరఖాస్తులను సమర్పించేందుకు క్యూ కట్టిన ప్రజలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | డిసెంబర్ 30 2023 | www.navatelangana.com

ఆరు గ్యారంటీలపై అవగాహన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నూతన ప్రభుత్వం ప్రారంభించిన ఆరు గ్యారెంటీ స్కీములపై ప్రజా పాలనలో ప్రజలకు, దరఖాస్తుదారులకు జూబ్లీహిల్స్ సీనియర్ నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పులి రామ్, జలగం సతీష్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గం, యూసఫ్ గూడా డివిజన్, వెంకటగిరిలో అన్ని సెంటర్లలో బీజేపీ నాయకులు ప్రజలకు సహాయ సహకారాలు అందించారు.

సీఎం స్పందించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయించాలి

- సీనియర్ ప్రొఫెసర్స్ పదోన్నతుల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి
- ఓయూ జేఏసీ అధ్యక్షుడు ప్రొ.మనోహర్

నవతెలంగాణ-ఓయూ

సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉస్మానియా విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్స్ పదోన్నతుల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఓయూ జేఏసీ అధ్యక్షుడు ప్రొ.మనోహర్ కోరారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి మెయిల్‌కు రెండు పేజీల లెటర్స్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి పొందిన ఓయూ వీసీ కూడా అనర్హుడేనని, ఆయన తనకు ఉన్న వీసీ పదవితో జీవీఓలో ఈ అంశంపై ఏర్పాటు చేసిన కమిటీని ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. దీనితో లోతుగా ఆ అంశంపై సమగ్ర విచారణ కు సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని జేఏసీ కోరింది. ఇప్పుడు ఉన్న కమిటీతో వాస్తవాలు, నిజానిజాలు బయట పడే అవకాశం అంతంత మాత్రమే ఉంటున్నారు. ఇది యూనివర్సిటీ చరిత్రలోనే ఒక మాయని మచ్చ అన్నారు.

బహుజనులకు న్యాయం జరిగేలా చూడండి

- ప్రధాన న్యాయమూర్తికి ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ అడ్వకేట్స్ ఆఫ్ తెలంగాణ విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారా హిల్స్

న్యాయాన్ని దర్మాన్ని కాపాడాల్సిన న్యాయ వ్యవస్థలో 93 శాతానికి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయా వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని దేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్‌కు ఫోరం ఫర్ ఎస్సీ ఎస్టీ బీసీ అడ్వకేట్ ఆఫ్ తెలంగాణ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ న్యాయమూర్తి, వ్యవ స్థాపక అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ,బీసీ అడ్వకేట్స్ఆఫ్ తెలంగాణ నిమ్మ నారాయణ, ఫోరం ప్రతినిధులు గాలి వినోద్, భీమారావు మాట్లాడుతూ 75 సంవత్సరాలలో నేటి వరకు ఒక్కరు కూడా హైకోర్టు జనరల్ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పదవులు ఎస్సీ ఎస్టీలకు దక్కలేదన్నారు. గత ప్రభుత్వం నామ మాత్రంగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని అడ్వకేట్ జనరల్‌గా నియమించిందన్నారు. ఇటు న్యాయ మూర్తుల నియామకాలలో అటు న్యాయవిభాగ నియామకాలలో ఎస్సీ, బీసీలు వివక్షకు గురవుతున్నారన్నారు. ఏ సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రి ఉంటే ఆ వర్గానికి చెందిన వ్యక్తులకే న్యాయ వ్యవస్థలో అవకాశాలు ఇస్తున్నడం వివక్ష ఏ స్థాయిలో జరుగుతుందో స్పష్టమవుతుందన్నారు. ప్రజా పాలన అంది స్తామని అధికారం చేపుచుకున్న కాంగ్రెస్ సైతం హైకోర్టు న్యాయ మూర్తుల నియామకాలకు పంపిన జాబి తాలో బలహీన వర్గాలకు చెందిన వారి పేర్లు లేకపోవడం విస్మయాన్ని కలిగించిందన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన వారి పేర్లతో కూడిన జాబితాను పంపే విధంగా నియామక ప్రక్రియను నిలుపుదల చేయాలని ప్రధాన న్యాయమూర్తిని విజ్ఞప్తి చేశారు. ఈ డాక్టర్ రవికుమార్ దున్న, అంబేద్కర్,శివ అన్నపూర్ణ, సుమిత్ర,వర్మల ధూపాటి, ప్రవీణ్,జైరి రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా అభయ హస్తం గ్యారంటీల
దరఖాస్తుల స్వీకరణ





- దరఖాస్తులు నింపడంలో సందేహాలు నివృత్తి చేసే నాథుడు కరువు?
- రేషన్ కార్డుల కోసం జోరుగా దరఖాస్తులు
- దరఖాస్తుల కొరత.. మీ సేవల వద్ద సర్టిఫికెట్స్ కోసం బారులు తీరిన ప్రజలు

నవతెలంగాణ-ఓయూ

గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రారంభించిన ఆరు గ్యారెంటీలకు సం బంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెల్సిందే. దీనిలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని 6వార్డుల్లో 20%ంట ర్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గురువారం ఒక్కరోజే ఈ డివిజన్ నుంచి సుమారుగా 5,438 దరఖాస్తులు అందినట్లు తెలియజేశారు.పలు సమస్యలకు దరఖాస్తులు, దీనిలో ప్రధానంగా నూతన రేషన్‌కార్డుల కోసం 1242 దరఖాస్తులు స్వీకరించారు. సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సూదర్శన్‌తో పాటూ ప్రత్యేకంగా నియమితులైన అధికారులు, వివిధ విభాగాల అధికారులు పలు సెంటర్ల వద్ద ప్రత్యేకంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు రానున్న రోజుల్లో దరఖాస్తుల సంఖ్య పెరిగేందుకు అవకాశాలు ఉండడంతో అధికా రులు అందుకు తగ్గట్టు సన్నద్ధం కావాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

దరఖాస్తు ఫామ్స్ కొరత..గత్యంతరం లేక బయట కొనుగోలు చేస్తున్న ఆశావహులు

ఇక దరఖాస్తుల ఫారాలు వార్డుల వారీగా జీహెచ్‌ఎంసీ సిబ్బంది పంపిణీ చేస్తున్నప్పటికీ కొన్ని నివాసాలకు అందక పోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికారులు మాత్రం అందరికి ఇంటి వద్దకు వచ్చి మా ఉద్యోగులు,సిబ్బంది ఫామ్స్ ఇస్తారని, బయట డబ్బులు పెట్టి ఫామ్స్ కొనుగోలు చేయరాదని సూచిస్తున్నారు. ఆశావహులు గత్యంతరం లేక జిరాక్స్ సెంటర్స్ ,మీ సేవల వద్ద దరఖాస్తులు కొనుగోలు చేస్తున్నారు.

దరఖాస్తు నింపడంలో వెనక్కు ముందుకు..సందేహాలతో సతమతం

కొంతమంది నిరక్షరాస్యులు ఈ దరఖాస్తులను నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ అంశాలపై ఎలా నింపాలో అర్థం కాక తికమక పడుతున్నారు. పొరపాటు తప్పుగా నింపినా , తప్పులు దొర్లిన ఎలాంటి ఇబ్బందులు వస్తాయో ? అసలు తప్పులు ఇలా దొర్లితే ఫామ్స్ తిరస్కరిస్తారో అన్న అనుమానంలో ఉన్నారు. ఫామ్స్ నింపడంలో వెనక్కి ముందుకి సతమ తమవుతున్నారు. కేవలం నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా పలు అంశాలపై దరఖాస్తు నింపడం ఒకొక్క దరఖాస్తుదారుడు కొన్ని ప్రత్యేక సమస్యలతో ఇబ్బంది పడుతూ, అనేక సందే హాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికోసం సందేహాలు నివృత్తి చేసేందుకు సెంటర్స్ వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు అండగా భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా అధికా రులపై ఉందని అంటున్నారు. ఇక ప్రజాప్రతినిధులు వచ్చి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప సెంటర్స్ వద్దకు వస్తున్న ఆశావహుల ఇబ్బందులను పట్టించుకో వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక కొంతమంది ఉద్యోగులకు కూడా ఇంకా ఈ గ్యారెంటీల పై పూర్తిస్థాయిలో అవగాహన లేక కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మరోక వైపు వివిధ సర్టిఫికెట్స్ కోసం కూడా ఆశావహులు గత 3 రోజుల నుండి బారులు తీరడం గమనార్హం.

విభిన్న సంస్కృతుల్లో ఒకే ఒక్క విధానం అంటే ఎలా?



- జేఏసీ ఆఫ్ సెక్యులర్ డెమోక్రటిక్ ఫోరం

నవతెలంగాణ-బంజారాహిల్స్

సనాతన ధర్మం కులం,మతం పేరుతో కేంద్ర ప్రభుత్వం మతత్వాన్ని పెంచుతున్నదని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆఫ్ సెక్యులర్ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రిటైర్డ్ జస్టిస్ చంద్రకు మార్, కేంద్ర మాజీ సమాచార హక్కు కమిషనర్ మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ రావు, సాగరదేశం, తెలంగాణ విరల్లు తదిత రులు మాట్లాడారు.హిందుత్వం పేరుతో ఎన్నికల సమీప్తం డ టంతో రామ మందిరం పేరుమీద బీజేపీ ప్రభుత్వం వివేషాన్ని సృష్టిస్తుందన్నారు. కేంద్రం వైఖరితో భారతదేశ అభివృద్ధి వంద సంవత్సరాలు వెనక్కి నెట్టివేయబడిందన్నారు. ప్రజాస్వామికవాదులందరూ ఏకతాటి పైకి వచ్చి ఆందోళనలు చేయాలన్నారు. మణిపూర్ ఘటనే ఉదాహరణగా నిలుస్తుందని 75 సంవత్సరాల ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంట్లో మెజార్టీ సభ్యులను బయటకు పంపి నల్ల చట్టాలను రూపొంది స్తుం డ టంతో రా. సుప్రీం కోర్టు న్యాయమూర్తికి సంబంధం లేకుండా ఎన్నిక ల కమిషన్ పనిచేస్తుందని, ప్రజాస్వామికవాదులందరూ ఏకతా టి పైకి వచ్చి వచ్చేఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు కోరారు.

మహిళా ఉద్యోగుల కోసం రూమ్ ఏర్పాటు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ పరిపాలన భవనంలో మహిళా ఉద్యోగుల కోసం రూమ్ ఏర్పాటు చేసిన లంచ్ రూమ్‌ను ను శుక్రవారం ఓయూ వీసీ ప్రొ.రవీందర్ ప్రారంభించారు. ఈ కార్యక మంలో రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మి నారాయణ, ఉద్యోగ సంఘాల నాయకులు జ్ఞానేశ్వర్, నాగరాజార్జు, శివ శంకర్, అక్బర్ బేగ్ , భీమయ్య విజయ్ కుమార్, పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాలను పర్యవేక్షించిన గద్దర్ వెన్నెల

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజా పాలన కార్యక్రమాల కేంద్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గద్దర్ వెన్నెల పర్యవేక్షించారు.ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన 6 సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ సెంటర్లను అమలు జరుగుతున్న తీరును వివిధ కేంద్రాలలో ఆమె పరిశీలించారు. మారేడుపల్లిలోని మల్టీపుల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కేం ద్రంలో లబ్ధిదారులు దాఖలు చేసిన దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను అందజేశారు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు అమలు జరు గుతున్నాయని, అనతి కాలంలోనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కార్యాచరణ చేపట్టడం విశేషమన్నారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, అధికారంలో వచ్చిన రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్ 500కు, మహిళలకు గృహలక్ష్మి పథకం కింద రూ.2500లు, గృహలక్ష్మి స్కీమ్ ఇంటి నిర్మాణానికి దరఖాస్తులు చేసుకుంటున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తిగా చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నంది కంటి రవి, నాగేష్ యాదవ్, 150వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబురావు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాదిగలకు అధిక ప్రాధాన్యం కల్పించండి



- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర సాధన కోసం సర్వస్వం ధార పోసిన మాదిగ జాతి గత పది ఏండ్లుగా కేసీఆర్ పాల నలో అన్ని రంగాల్లో అణగారిపోయిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అన్ని రంగాల పదవుల నియామకాల్లో అత్యంత ప్రాధాన్యం కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల లో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాదిగలు త్రమను,త్యాగాలను ఉపయోగించుకున్న కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాదిగలను అన్నిరంగాల్లో అణచివేసి అవమానపరిచారన్నారు. ముఖ్యంగా విద్యారంగ పదవుల నియామకాల్లో మాదిగలకు కేసీఆర్ గుండుసున్నాను మిగిల్చాడన్నారు. టీఎస్‌పీఎస్సీలో, ఉన్నత విద్యామండలిలో, వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్ పదవుల నియామకాల్లో అలాగే ప్రవేశ పరీక్షల సెట్స్ కన్వీనర్లలో, మాదిగలకు ఒక్క అవకాశం కూడా కేసీఆర్ ఇవ్వలేదన్నారు. ఓసీలు, బీసీలు ఎస్సీలలో మాలలకు కూడా చైర్మెన్‌లు అయ్యారే కానీ మాదిగలకు అవకాశం రాలేదన్నారు. ఈ సారి మాదిగలకు అవ కాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీలో ప్రాతినిధ్యం ఇవ్వాలని, వైస్ ఛాన్సలర్ పదవులు, రిజిస్ట్రార్ పదవులు ప్రవేశ పరీక్షల కన్వీనర్లలో, యూనివర్సిటీ పాలక మండళ్లలో ప్రాతినిధ్యంకల్పించాలన్నారు. వివిధవిద్యారంగ పదవుల నియామకాల్లో తగిన అవకాశాలు కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి బైరపోగు శివకుమార్ మాదిగ,సీనియర్ నాయకుడు వీరపాకుల పరశురాం మాదిగ, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్యూల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి అదిత్య మాదిగ,ఉపాధ్యక్షులు మామిడి ప్రశాంత్ మాదిగ, ఈదుల రాజేష్,ప్రదీప్ మాదిగ, టింకు, రమేందర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన సెంటర్లు పరిశీలన



- నిజమైన ప్రజాపాలన అంటే ఇదే
- హబ్సిగూడ డివిజన్ జనరల్-సెక్రటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా)

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ప్రజలు అభివృద్ధికి దూరంగా, స్వేచ్ఛ లేకుండా ఉన్నారని, హబ్సిగూడ డివిజన్ జనరల్-సెక్రటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా) అన్నారు. పాలకులు ప్రజా సమస్యలు పట్టిం చుకోలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే తెలంగాణకు, విముక్తి కలిగిందన్నారు. శుక్రవారం వారు హబ్సిగూడ పరిధిలో ప్రజాపాలన సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్, ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, హబ్సిగూడ డివిజన్ జాయింట్ సెక్రటరీ రామ,హబ్సిగూడ మహిళా ఉపాధ్యక్షురాలు, విజయ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్ మెమోరియల్ కప్ కైవసం చేసుకున్న ఎన్‌సీ మక్తటీం



నవతెలంగాణ-బంజారాహిల్స్

దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే పి.జనార్దనరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఈద్గా గ్రౌండ్ ఎమ్మెస్ మక్తలో ఈనెల 26 నుంచి 28 వరకు పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ మెమోరియల్ కప్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో జంట నగరాల నుండి 50 టీములు పాల్గొనగా ఎన్.సి.సి మక్త టీం మొద టగా విజయం సాధించినట్లు తెలిపింది. పి.జె.ఆర్ ఫౌండేషన్ తరుపున వారికి 25 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్లకు సయ్యద్ బ్రదర్స్ టీం నిలవగా వారికి పదివేల రూపాయలతో పాటు ట్రోఫీని ఖైరతాబాద్ నియోజకవర్గం కార్పొరేటర్, పీజేఆర్ ఫౌండే షన్ చైర్మెన్ పి.విజయారెడ్డి అందజేశారు. వివిధ విభాగాలలో ఇతర క్రీడాకా రులకు బహుమతులను అందజేశారు.

మెట్రో రైలు ప్రయాణికులకు గోల్డ్ సిక్కా కంపెనీ తీపి కబురు



- అమీర్‌పేట మెట్రో స్టేషన్‌లో మొదటి గోల్డ్ ఏటీఎం ప్రారంభం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

గోల్డ్ సిక్కా కంపెనీ ఆధ్వర్యంలో మెట్రో రైల్ ప్రయాణికులకు గోల్డ్ ఏటీఎం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు శుక్రవారం కంపెనీ సీఈఓ తరుజ్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అమీర్‌పేట్ మెట్రోస్టేషన్‌లో, ప్రయాణికుల సౌకర్యార్థం మొదటి గోల్డ్ ఏటీఎంను శుక్రవారం ప్రారంభోత్సవం చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కొత్త వెర్షన్ ఏటీఎం ఫీచర్స్‌ని తెలిపారు. కొత్త వెర్షన్ నుంచి కొనుగోలుదారులు వీలుని బట్టి వారు గోల్డ్, సిల్వర్ కోయిన్స్‌ని కొనుగోలు చేసుకోవచ్చని, ఈ ఏటీఎం ద్వారాగోల్డ్, 10- సిల్వర్ కాయిన్లు వారు డెబిట్, క్రెడిట్ కార్డ్ ద్వారా కానీ, యూపీఐ ద్వారా కానీ కొనుగోలు చేయవచ్చన్నారు. కంపెనీ వారు ఫ్లాష్ ప్రకారం త్వరలోనే రూ.2000 నుంచి రూ.3000 ఏటీఎంలను దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. కంపెనీకి రష్యా, అమె రికా, ఇతర దేశాల నుండి ఆర్డర్లు వస్తున్నాయని, అదే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలను అను గుణంగా అవసరాన్ని బట్టి విదేశీ మాన్యుఫ్యాక్చర్లతో బైయర్స్ చేసుకుంటున్నట్లు తెలిపారు. వైజాగ్‌లోని ఇండ్రస్ట్రీ వరల్డ్ బర్సన్ ఏ సంస్థతో మొదటి ఏటీఎంకు అగ్రిమెంట్ జరిగిందన్నారు.

ఈ సందర్భంగా అంబికా బర్సన్, ఫణి ప్రతాప్ మాట్లాడుతూ సంస్థ తన రిసోర్సెస్ ఎక్కువగా రీసెర్చ్ అండ్ డెవల ప్మెంట్ మీద వ్యధ పెట్టినట్లు తెలియజేశారు. డా.ప్రదీప్ మాట్ల డుతూ గోల్డ్ సిక్కాతో అను బంధం గర్వ కారణమని, ఇక రాబోయే ఏటీఎంలతో మరి న్ని ఫీచర్స్ వస్తాయని తెలిపారు. ఏటీఎం ద్వారానే వీఆర్ టెక్నాలజీ ద్వారా కొనుగోలు దారులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. షీలా మాట్లాడుతూ, ఈ ఏటీఎం వారికి బాగా నచ్చిందని, వైజాగ్‌లో ఈ బ్రాంచ్‌ను త్వరలో ప్రారంభం అవుతుందని తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తు గడువు పెంచాలి

- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కంపల్లి శ్రీనివాస్ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

ప్రజల వద్దకు పాలనతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తు గడువు నెల రోజు లు పెంచాలని అదే విధంగా దరఖాస్తుపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజాపాలన సెంటర్ల దగ్గర హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం ఆ ఏందె సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం రావడంతో, దరఖాస్తు గడువు కొద్ది రోజుల్లో ఉండడంతో ప్రజలంతా ఆందోళన చెందుతూ ప్రజాపాలన సెంటర్ల వద్దకు భారీ ఎత్తున వస్తున్నారన్నారు. దీంతో దరఖాస్తుపై సరియైన అవగాహన లేక ఎలా దరఖాస్తు చేయాలో తెలియక చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. దరఖాస్తుపై అవగాహన కల్పించి, హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లాల్‌బజార్‌లో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పికెట్, లాల్‌బజార్ మహంకాళి దేవాలయం వద్ద, వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంపు, ఆయుష్మాన్ భారత్, ఆధార్ కార్డు నమోదు, ఉజ్వల బీమా, సురక్ష బీమా ప్రభుత్వ స్కీమ్‌ల వంటి కార్యక్రమాలను అందు బా టులోఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ వాసులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి ముద్ర పథకం ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులు పాల్గొని వారి అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో నామి నేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ నాగేష్ నరసింహ బీజేపీ నేతలు కార్యకర్తలు యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు అధికారులు అంగన్వాడీ కార్య కర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజు ప్రజా పాలన కేంద్రాల పరిశీలన

- జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్


జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 పరిధిలోని అన్ని ప్రజా పాలన కేంద్రాలను డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పని చేస్తున్న అధికారులను లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పనిచేయాలని, ఆధార్ కార్డులో చిన్న చిన్న పొరపాట్లు ఉన్న అందరి అప్లికేషన్లు తీసుకోవాలని, రేషన్ కార్డ్ లేకున్నా అందరి అప్లీలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటి రెండు రోజులు సర్కిల్ 19 పరిధిలోని అన్ని కేంద్రాల నుండి 18637 దరఖాస్తులు వచ్చాయని, ఎక్కువ శాతం రేషన్ కార్డు లేనివారే ఉన్నారన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని కేంద్రాలలో దరఖాస్తు ఫారాలు ఉచితంగానే పంపిణీ చేస్తున్నా మని ప్రజలకు సూచించారు. తొందరపడి జిరాక్స్ సెంటర్లలో డబ్బులు వృథా చేసుకోవద్దని అన్నారు. రేపు ఒక్కరోజు శనివారం అర్జీలు తీసుకుంటామని, 31 ఆదివారం 1 సోమవారం సెలవులు ప్రకటించినందున లబ్ధిదారులు త్వరగా అర్జీలు ఇవ్వాలని కోరారు. తిరిగి మంగళవారం రెండవ తారీకు నుండి ఆరో తారీకు వరకు అర్జీలు సేకరిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రతి కేంద్రంలో ఉన్న అధికారిని కలిసి విన్నవించుకోవాలని కోరారు.

వెంకటేశంకు శుభాకాంక్షలు తెలిపిన చనగాని దయాకర్

నవతెలంగాణ-ఓయూ

విద్యాశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం ఐఏఎస్‌ని చనగాని దయాకర్ తన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నీతి నిజాయితీ గల అధికారులను ముఖ్యమంత్రి నియమించడం పట్ల ప్రజలకు గొప్ప విశ్వాసం ఏర్ప డుతుందని (ఓయూ) టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ (ఓయూ) టీపీసీసీ అధికార ప్రతినిధి ఆశాభావం వ్యక్తం చేశారు. తన ఆలోచన తో ఓయూ వేదికగా సివిల్ సర్వీసెస్ అకాడమీ ఏర్పాటు చేయడంతో నిరుపేద విద్యార్థులు కూడా ఐఏఎస్, ఐపీఎస్ లు తయారు అవుతారు అన్నారు.గత ప్రభుత్వం సమర్థవంతమైన అధికారులను విస్మరించిందని అన్నారు.

డ్రగ్ సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫిల్మ్ నగర్ పీఎస్ పరిధిలోని మూన్‌షైన్ పబ్ వద్ద రూ. లక్ష 20 వేల రూపాయల విలువ గల రూ. 18గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్, వెస్ట్‌జోన్‌టీమ్ హైదరాబాద్ సిటీతో పాటు ఫిల్మ్ నగర్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఎండీఎంఏ డ్రగ్స్‌ను ఇతర రాష్ట్రాల నుండి హైదరాబాద్ నగరానికి తీసుకొస్తుండగా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కర్నాటక రాష్ట్ర నల్లరాహళ్లికి చెందిన శివ రాంపూర్ బాబుకిరణ్ (26) క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనోపాధి సాగిస్తున్నాడు. అతని ఆదాయం అతని కుటుంబాన్ని నడిపించడానికి సరిపోదని భావించిన బాబు కిరణ్ డ్రగ్స్‌కు బాని సయ్యాడు. బెంగళూరులో ఆటో డ్రైవర్ ఎం.దినకరన్‌తో సన్నిహిత స్నేహం కొనసాగిస్తున్న బాబు హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ ను అమ్మడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. నిందితుడు బాబు కిరణ్ దినకరన్ నుండి ఎండీఎంఏ డ్రగ్-6 వేలకు గ్రాము కొనుగోలు చేసి పబ్బుల వద్ద ప్యాసింగ్‌లో అమ్మేవాడని, సమాచారం తెలుసుకున్న వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ సీఐ ఎండీ. ఖలీల్ పాషాకు ఫిల్మ్‌నగర్ రామకృష్ణ పక్కా సమాచారం అందించడంతో నిందితుని శివరాంపూర్ బాబు కిరణ్ (26) పట్టుకున్నారు. అనంతరం అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించినట్టు తెలిపారు.



పని విధానమే కారణం...

కరోనా సమయం నుండి చాలా సంస్థలు ఉద్యోగులకు ఇంటి నుండి పని చేసే అవకాశం కల్పించాయి. అయితే కరోనా తర్వాత కూడా ఇదే సదుపాయాన్ని కొన్ని సంస్థలు కొనసాగించాయి. అయితే మరికొందరు వారంలో కొన్ని రోజులు ఇంటి నుండి పని చేసి కొన్ని రోజులు ఆఫీస్‌కి వెళ్ళే విధంగా ఉద్యోగులకు అవకాశమిచ్చారు. దీని వల్ల సంస్థ ఉత్పాదన పెంచుతూనే మహిళా ఉద్యోగులకు తమ వర్క్ లైఫ్‌ను బ్యాలన్స్ చేసుకునేందుకు కొంత వెసులుబాటు దొరికింది. ఈ పని విధానాన్ని ఈ ఏడాది చాలా సంస్థలు అమలు చేశాయి. ఈ పద్ధతిని హైబ్రీడ్ పని విధానం అంటున్నారు. అయితే ఈ పద్ధతి వల్ల మహిళలకు ఇంట్లోనే ఉండి పని చేస్తున్నామనే కాస్త ఆనందం దొరికినా కొన్ని విషయాల్లో మాత్రం భార్యాభర్తల మధ్య విభేదాలకు ఇది కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. రేపటితో ఈ ఏడాది ముగియబోతున్నది. ఈ సందర్భంగా ఈ పని విధానం జంటల మధ్య బంధాన్ని ఎలా కనుమరుగు చేస్తుందో తెలుసుకుందాం...

సాధారణంగా మహిళలకు ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఇంటి పనులు, ఆఫీస్ పనులతోనే సమయం సరిపోతుంటుంది. అలాంటప్పుడు జంటలు ఒకరితో ఒకరు గడపడానికి తగిన సమయం కూడా దొరకదు. కానీ ఇంటి నుండి పని విధానంలో ఈ లోటు కాస్త తగ్గిందనే చెప్పుకోవాలి. ఇందులో భాగంగా వారంలో సగం రోజులైనా ఇద్దరూ ఇంట్లోనే కలిసి పని చేసే అవకాశం దొరుకుతుంది. దీంతో ప్రయాణ సమయం వృథా కాకుండా... ఆ సమయం ఇద్దరూ కలిసి గడపడానికి వెచ్చించవచ్చు. అయితే కొన్ని జంటలు ఇలా మిగుల్చుకోవాల్సిన సమయాన్ని కూడా పనికి కేటాయిస్తున్నట్టు, ఇంట్లో ఉన్నా ఈ అదనపు పని వేళల వల్లే ఇద్దరి మధ్య పొరపచ్చాలొస్తున్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఈ భేదాభిప్రాయాలు క్రమంగా ఇద్దరి అనుబంధాన్ని దూరం చేస్తున్నాయని వారంటున్నారు. ఇకపై ఇలా జరగకుండా ఉండాలంటే వేళకు పని ముగించుకోవడం, భాగస్వామికి తగిన సమయం కేటాయించేలా ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి అంటున్నారు.



వ్యక్తిగత సమయం

దాంపత్య బంధం దృఢమవ్వాలంటే ఇద్దరూ కలిసి సమయం గడపడం ఎంత ముఖ్యమో ఎవరికి వారు కాస్త వ్యక్తిగత సమయం కేటాయించుకోవడమూ అంతే ముఖ్యం. అయితే హైబ్రిడ్ వర్కింగ్ కారణంగా చాలా జంటలకు ఈ సమయమే కరువవుతున్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఈ పని విధానంలో భాగంగా ఇద్దరూ కలిసి ఇంట్లో దగ్గరగా పని చేసుకోవడం వల్ల. దొరికిన ఆ కాస్త సమయం కలిసి గడపడానికి వెచ్చించడం లేదంటే ఆ సమయంలో ఇంటి బాధ్యతలు నిర్వర్తించడంతోనే సరిపోతుందని, ఈ బిజీ లైఫ్‌స్టైల్ ఇద్దరిలో మానసిక ఒత్తిళ్లకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. మరికొంతమంది తమ భాగస్వామి వ్యక్తిగతంగా వారి పనుల్లో నిమగ్నమైనా దాన్ని నెగెటివ్ భావనతో చూడడం, వారిపై అనుమాన వ్యక్తిగతంగా వారి పనుల్లో నిమగ్నమైనా దాన్ని నెగెటివ్ భావనతో చూడడం, వారిపై అనుమాన పడడంతోనూ ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలొస్తున్నాయంటున్నారు. అనుబంధంలో చిచ్చుపెట్టే ఈ సమస్యను అధిగమించాలంటే ఒకరినొకరు అర్థం చేసుకోవడం, నమ్మడం, ఎవరికి వారు కాస్త వ్యక్తిగత సమయం కేటాయించుకోవడం దాన్ని గౌరవించడం వంటి అంశాలన్నీ కీలకమే.

అదనపు పనులు వద్దు

హైబ్రిడ్ వర్కింగ్‌లో భాగంగా కొన్ని రోజులు ఇంటి నుంచి పని చేసినంత మాత్రాన అటు ఆఫీస్ పనులు, ఇటు ఇంటి బాధ్యతలు ఏమాత్రం తగ్గవు. కాకపోతే ఆఫీస్‌కెళ్లేందుకు వెచ్చించే ప్రయాణ సమయం మాత్రం ఇక్కడ కలిసొస్తుంది. అయితే ఈ సమయాన్నీ అదనపు పనులకు కేటాయించడం వల్ల వర్క్ లైఫ్ బ్యాలన్స్ అదుపు తప్పుతుంది. ఇదే మానసిక ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ వంటి సమస్యలకు దారి తీస్తుంది. పోనీ ఈ మానసిక సమస్యల్ని భాగస్వామితో పంచుకుందామంటే కొంత మంది ఈ విషయంలోనూ ఆసక్తి చూపకపోవడం, వాళ్ల పరిస్థితి విన్నా అండగా నిలబడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇద్దరి మధ్య సఖ్యత కొరవడుతుంది. ఇదే అనుబంధాన్ని బీటలు వారేలా చేస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఇద్దరూ ఇంటి నుంచి పని చేసినా, ఆఫీస్‌కెళ్లినా ప్రతి పనినీ కలిసి పంచుకోవడం, ఒకరి మానసిక సమస్యల్ని మరొకరు పంచుకోవడం అర్థం చేసుకోవడం వల్ల మనకంటూ భాగస్వామి తోడున్నారన్న భరోసా ఉంటుంది. ఈ మద్దతే ఇద్దరి మధ్య అన్యోన్యతను పెంచుతుంది.



డిజిటల్ డీటాక్స్ అవసరం

ఇంట్లోనే ఉన్నా ఈ రోజుల్లో కొందరు ఫోన్లు, వాట్సప్‌లలోనే మాట్లాడుకోవడం, సందేశాలు పంపుకోవడం వంటివి చేస్తున్నారు. ఇక వర్క్ ఫ్రం హోం పని విధానంలో బిజీగా ఉన్న భర్యా భర్తల్లో చాలా మంది ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నారంట. దీని వల్ల ఇద్దరూ కలిసి ఏకాంతంగా గడిపే సమయం కూడా కనుమరుగవుతున్నట్టు నిపుణులు చెబుతున్నారు. అది అప్పటికప్పుడు అనుబంధపై ప్రతికూల ప్రభావం చూపకపోయినా రోజులు గడిచే కొద్దీ జంటల మధ్య అన్యోన్యతను దెబ్బ తీస్తుందంటు న్నారు. ఇలా జరగకూడదంటే జంటలు రోజులో కాసేపు డిజిటల్ డీటాక్స్ పాటించడం తప్పనిసరి అని చెబుతున్నారు. అలాగే మొబైల్స్, ల్యాప్‌టాప్స్ వంటి వాటిని దూరం పెట్టి ఇద్దరూ కలిసి సమయం కేటాయించడమే దీని ముఖ్యోద్దేశం. మీరు ఆఫీస్‌కి వెళ్లినా, ఇంటి నుంచి పని చేసినా ఈ అలవాటును రోజూ కొనసాగిస్తే అనుబంధాన్ని దృఢం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.

ఆమెకే సాధ్యమట!

సమాజం ఎన్నో మార్పులు సంతరించుకుంటోంది. నిరంతరం చెందుతున్న అభివృద్ధితో పాటు మన జీవనశైలీ మారిపోతోంది. ఈ క్రమంలోనే మహిళలు ఇంటా బయటా తామేంటో నిరూపించుకుంటున్నారు. వీళ్ళేం చేయగలరు అనే నిర్లక్ష్యపు మాట నుంచి వాళ్ళు మాత్రమే చేయ గలరనేంతగా మార్పు వచ్చింది. అన్ని రంగాల్లోనూ ధైర్యంగా నెగ్గుకురావడం మహిళలకు వెన్నతో పెట్టిన విద్య అని ఓ పరిశోధన రుజువు చేసింది. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...

ఒకేసారి వేర్వేరు పనులు చేయ డమే మల్టీ టాస్కింగ్. ప్రస్తుత ప్రపంచంలో ముందడుగు వేయాలంటే పోటీపడక తప్పదు. ఉరుకుల పరుగుల జీవితంలో మల్టీ టాస్కింగ్‌లో నిష్ణాతులు అయితే కానీ ముందుకు సాగలేని పరిస్థితి. ఇక మహిళల జీవితంలో అయితే ఈ మల్టీ టాస్కింగ్ తప్పనిసరిగా మారిపోయింది. ఒక పక్క వంట పని చూసుకోవాలి, మరోపక్క పిల్లల్ని బడికి సిద్ధం చేయాలి, ఇంకో పక్క ఇంటికి వచ్చే వారికి సమాధానం చెప్పుకోవాలి. ఇవి మాత్రమే కాకుండా వారూ ఉద్యోగాలు చేస్తుంటే.. ఇక ఆ హడావుడి గురించి మాటల్లో చెప్పలేం. మొత్తానికి ఇంట్లోనే ఉండే గృహిణులైనా, ఆఫీసుల్లో పనిచేస్తున్న ఉద్యో గినులైనా... మల్టీ టాస్కింగ్ మాత్రం తప్పనిసరిగా మారిపోయింది.

ఈ మల్టీటాస్కింగ్ చేయడంలో మగవారికీ, ఆడవారికీ మధ్య ఏమన్నా తేడా ఉందేమో అన్న అనుమానం వచ్చింది రష్యాకు చెందిన కొందరు పరిశోధకులకి. తమ అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు గాను 140 మందిని ఎంచు కున్నారు. వీరిలో 69 మంది మగవారు కాగా, 71 మంది ఆడవారు. వీరిలో 20 నుంచి 65 ఏండ్లలోపు వయసు కలిగిన వారు ఉన్నారు. వీరందరికీ కూడా ఒకేసారి వేర్వేరు పనులు అప్పగించారు. ఉదాహరణకు ఒక చేత్తో వేర్వేరు ఆకారాలలో ఉన్న వస్తువులను వేరు చేస్తూ, మరో చేత్తో వేరు వేరు అంకెలని వరుసక్రమంలో ఉంచమన్నారు.

ఈ మల్టీటాస్కింగ్ చేస్తున్న సమయంలో అభ్యర్థుల మెదడు ఎలా పని చేస్తోందో తెలుసుకొనేందుకు ఎమ్మారై పరీక్షలు కూడా చేసి చూశారు. దీంతో మల్టీటాస్కింగ్ చేసే సమయంలో మగ వారి మెదడు ఆడవారి మెదడుకంటే ఎక్కువ శక్తిని వినియో గించుకోవడాన్ని గమనించారు. అలాగే వేర్వేరు పనులు ఒకేసారి చేయాల్సి వచ్చినప్పుడు, వారి మెదడు లోని వేర్వేరు భాగాలన్నీ కలసి పని చేయాల్సి వచ్చిందట. కానీ ఆడవారిలో మెదళ్ల మాత్రం ఎలాంటి హడావుడీ లేకుండా అతి తక్కువ సమయంలో, అతి తక్కువ శక్తిని ఉపయోగిస్తూ... వేర్వేరు పనులను ప్రశాంతంగా నిర్వహించేశాయి. 50 ఏండ్లు దాటిన తర్వాతగానీ ఆడవారిలో మల్టీటాస్కింగ్ సామర్థ్యంలో తగ్గు దల కనిపించడం లేదని వారు ఈ పరిశోధనతో తేల్చారు.

ఆడవారిలో కనిపించిన ఈ ప్రత్యేకతకి కారణం ఏమిటన్నది మాత్రం పరిశోధకులకు ఇంకా అంతుపట్ట లేదు. బహుశా ఇంటిని చక్కదిద్దుకునే ప్రయత్నంలో ఆడ వారికి అప్రయత్నం గానే ఈ నైపుణ్యం వచ్చి ఉంటుంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే మనో నిబ్బరంతోనే ఇది సాధ్యపడి ఉంటుంది. కానీ ఒకేసారి ఇన్నేసి పనులు చేస్తున్నారు కదా అని.. వారితో వీలైనంత చాకిరీ చేయించుకోవడమే బాధ కలిగించే విషయం.



మార్గదర్శకాలు రూపొందించండి

- రాష్ట్రపతి పరిశీలనకు బిల్లులు పంపడంపై సుప్రీంను కోరిన కేరళ

న్యూఢిల్లీ : రాష్ట్ర శాసన సభ ఆమోదించి పంపించిన బిల్లులను గవర్నర్ ఎంతకాలంలో ఆమోదిం చాలనే అంశానికి సంబంధించి మార్గదర్శకాలను రూపొందించాల్సిందిగా కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. గవర్నర్ ఎంతకాలం తన వద్ద బిల్లులను రిజర్వ్ చేయవచ్చునో, రాష్ట్రపతి పరిశీలనకు ఎంతకాలంలో పంపించాలో, ఎంతకాలంలో అసెంబ్లీకి తిప్పి పంపాలి అనే అంశాలపై స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. అత్యున్నత న్యాయస్థానంలో గతంలో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌కు సవరణ చేయడం ద్వారా ఈ అంశాలను తాజాగా కేరళ ప్రభుత్వం లేవనెత్తింది. రాజ్యాంగంలోని 200వ అధికరణంలోని మొదటి నిబంధనలో ఉన్న సాధ్యమైనంత త్వరగా అనే పదబంధాన్ని, గవర్నర్‌కు సమర్పించిన బిల్లుల పరిష్కారానికి వర్తించే టైమ్‌లైన్ అంశంలో కూడా సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కేరళ కోరింది. కేరళ ప్రభుత్వం పంపించిన ఎనిమిది బిల్లులను రెండేళ్లపాటు పరిశీలించకుండా వాటిని ఎందుకు రిజర్వ్ చేశారని నవంబర్ 20న సుప్రీంకోర్టు గవర్నర్‌ను ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అనంతరం ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపించారని కోర్టు దృష్టికి కేరళ ప్రభుత్వం తీసుకొచ్చింది. తమ పరిశీలన కోసం పంపిన బిల్లులపై గవర్నర్ ఏళ్ల తరబడి నిష్క్రియాపరంగా వ్యవహరించారని, రాజ్యాంగం ప్రకారం తనకు సమర్పించిన అధికారాలను, విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారని కేరళ ప్రభుత్వం తరపున సికె శశి తాజా పిటిషన్‌లో పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను మరింత ఆలస్యం చేయకుండా పరిష్కరించేలా గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు. ఆర్టికల్ 200 ప్రకారం సాధ్యమైనంత త్వరగా బిల్లులను ఆమోదించకుండా, గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో ఉంచడం వల్ల అనేక రాష్ట్రాలు ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. క్రిస్మస్ సెలవుల అనంతరం సుప్రీంకోర్టు ఈ కేసును పరిగణనలోకి తీసుకునే అవకాశముంది.

హైదరాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి ఐదో ర్యాంకు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్




పాస్ పోర్టుల జారీలో దేశంలోనే హైదరాబాద్ రీజినల్ పాస్ పోర్ట్ కార్యాలయం ఐదో ర్యాంకును సాధించింది. 2023 సంవత్సరంలో 7.85 లక్షల మందికి పైగా పాస్ పోర్టులను జారీ చేసింది. గతేడాది 6,43,157, 2022లో 4,28,246, 2019లో 5,32,785 పాస్ పోర్టులను జారీ చేసిన సంగతి తెలిసిందే. పాస్ పోర్టులకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొత్తం 1.5 కోట్ల మంది పాస్ పోర్టులు అందుకున్నారు. ఐదు పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు, 14 పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ సేవా కేంద్రాలతో కలిపి హైదరాబాద్ రీజినల్ పాస్ పోర్టు కార్యాలయం రోజుకు సరాసరిగా 4 వేల పాస్ పోర్టులను జారీ చేస్తున్నది. సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు విచారణ అపాయింట్‌మెంట్ సిస్టమ్‌ను ఆధునీకరించడంతో అనేక చర్యలను తీసుకున్నట్టు రీజినల్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ట్రంప్‌పై మరో రాష్ట్రం వేటు..

వాషింగ్టన్ : అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై మరో రాష్ట్రం వేటు వేసింది. 'మైన్' ప్రైమరీ బ్యాలెట్ పోరు నుంచి ట్రంప్ పేరును తొలగిస్తున్నట్లు ఆ రాష్ట్ర సెక్రటరీ గురువారం వెల్లడించారు. అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి పేరును బ్యాలెట్ నుంచి ఓ ఎన్నికల అధికారి తొలగించడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 14వ సవరణలోని సెక్షన్ 3 ప్రకారం.. ట్రంప్‌ను పోటీకి అనర్హుడని ప్రకటిస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఈ నెల ప్రారంభంలో తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుని సవాలు చేస్తూ రిపబ్లికన్ పార్టీ అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత.. మైన్ రాష్ట్రంలో ట్రంప్ అభ్యర్థిత్వాన్ని కొందరు సవాల్ చేశారు.

సబ్సిడీలకు తూట్లు...



(మొదటిపేజి తరువాయి)

ఆరోపణలు చేసే మోడీ సర్కారు.. ఈ విషయంలో మాత్రం మిన్నకుండినట్లు వ్యవహరించింది. యూపీఏ, ఎన్డీఏ పాలనాకాలం 2004-24 కాలంలో చేసిన లోతైన విశ్లేషణలో పలు అంశాలు వెల్లడయ్యాయి. తాజా బడ్జెట్ ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ వాస్తవ మూలధన వ్యయం దాని మొత్తం వ్యయంలో 18.6 శాతంగా ఉంది. ఇది గత 20 ఏండ్లలోనే అత్యధికం. 2020-21 మహమ్మారి సంవత్సరం నుంచి ఇది పెరుగుతోంది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2014-15 నుంచి మొత్తం ప్రభుత్వ వ్యయంలో సబ్సిడీల వాటా క్షీణిస్తోంది.

మూలధన పెట్టుబడులపై దృష్టి సారించటం కారణంగా దాని ప్రభావం సబ్సిడీల వాటాపై పడుతుంది. 2023-24లో మొత్తం వ్యయంలో మూలధన వ్యయం వాటా 22.2 శాతంగా ఉంది. ఇది 2014-15లో 11.8 శాతంగా ఉంది. 2018-19 ముగిసే నాటికి ఇది 13.3 శాతానికి పెరిగింది. ఇక రెండో సారి మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూలధన వ్యయాన్ని అమాంతం పెంచుతూ.. సబ్సిడీలకు కత్తెరలు వేస్తోంది. ఇది యూపీఏ దశాబ్ద కాలంలో జరిగిన దానికి భిన్నంగా వ్యవహరించింది. యూపీఏ-1 అధికారం చేపట్టిన 2004-05లో మొత్తం వ్యయంలో 17.2 శాతం మూలధన వ్యయాన్ని కలిగి ఉంది. ఇది 2008-09 నాటికి 10.8 శాతానికి పడిపోయింది. 2013-14లో యూపీఏ-2 పాలన ముగిసే సమయానికి మూలధన వ్యయం 12 శాతంగా ఉంది. మోడీ హయాంలో 2023-24 నాటికి గణనీయంగా 18.6 శాతానికి పెరిగింది.

సబ్సిడీల వాటా ఇలా..

మొత్తం వ్యయంలో సబ్సిడీల వాటా చూస్తే మోడీ పాలనలో తగ్గిపోయింది. యూపీఏ పాలన పర్వాలేదనిపించింది. ఈ వాటా 2004-05లో తొమ్మిది శాతం నుంచి 2008-09లో 14.4 శాతానికి పెరిగింది. యూపీఏ-2 పాలన ముగిసేనాటికి 2013-14లో సబ్సిడీల వాటా 16.3 శాతానికి పెరగటం విశేషం. దీనికి విరుద్ధంగా.. మోడీ ప్రభుత్వ హయాంలో(మహమ్మారి ప్రభావిత కాలాన్ని మినహాయిస్తే) సబ్సిడీల వ్యయం వాటా తగ్గింది. 2014-15 ముగింపు నాటికి ఇది 15.3 శాతానికి పడిపోయింది.

ఎన్డీఏ-1 పాలన ముగిసే నాటికి 2018-19లో 9.6 శాతానికి క్రమంగా పడిపోయింది. 2023-24లో ఏకంగా తొమ్మిది శాతానికి పడిపోవటం గమనార్హం. పదేళ్ల మోడీ పాలనలో దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలలో ఏ మాత్రమూ మార్పు రాలేదనీ, వారి ఆర్థిక పరిస్థితులు ఆశించినంతగా లేవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మోడీ ప్రభుత్వం తాను చేసే వ్యయంలో మూలధన పెట్టుబడుల (క్యాపెక్స్) పైనే అధికంగా దృష్టి సారిస్తుందని అంటున్నారు. కార్పొరేట్లకు భారీగా ప్రోత్సాహకాలు, సహజ వనరులను అప్పనంగా కట్టబెడుతూ.. మరోవైపు వృథా ఖర్చులను తగ్గించాలన్న ప్రభుత్వ మాటలు నీటి మూటేలేననీ.. పదేళ్ల మోడీ పాలనలోని బడ్జెట్ విశ్లేషణ ఈ విషయాన్ని స్పష్టం చేస్తుందని విశ్లేషకులు అంటున్నారు. సబ్సిడీలకు కోతలు పెట్టి పేద, మధ్య తరగతి ప్రజలపై పెను భారాలను మోపిన మోడీ ప్రభుత్వాన్ని ఎవరూ మర్చిపోరని నిపుణులు విమర్శిస్తున్నారు.

హమాస్ వద్ద ఉన్న ముగ్గురు బందీల కాల్చివేత

- ఇజ్రాయిల్ సైన్యం తీరుపై విమర్శలు

గాజా : హమాస్ బంధించిన ఇజ్రాయిల్‌కు చెందిన ముగ్గురు తమకు సహాయం అందించాలంటూ తెల్ల జెండా ఊపుతున్నా పట్టించుకోకుండా ఇజ్రాయిల్ సైన్యం కాల్చివేసింది. సొంత ప్రజలనే కాల్చివేసిన ఇజ్రాయిల్ సైన్యం దుశ్చర్యపై తీవ్ర విమర్శలు రావడంతో తాజాగా వివరణనిచ్చింది. ఉత్తర గాజాలోని షిజాయాప్రాంతంలో ఈ నెల 15న జరిగిన ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు ఇజ్రాయిల్ సైన్యం పేర్కొంది. 'బిస్లమక్ బ్రిగేడ్ 17వ బెటాలియన్‌కు చెందిన సైనికుడు హమాస్ సభ్యులుగా భ్రమించి ముగ్గురిని కాల్చివేశాడు. ఆ కాల్పుల్లో తొలుత ఇద్దరు మరణించగా.. మూడో వ్యక్తి సమీప భవనంలోకి పారిపోయాడు. వెంటనే కాల్పులు ఆపాలని అక్కడే ఉన్న కమాండర్ సైనికులను ఆదేశించాడు. ఆ వ్యక్తి ఎవరనేది గుర్తించాలని చెప్పాడు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఆ భవనం నుంచి 'సహాయం చేయండి. వారు నాపై కాల్పులు జరుపుతున్నారు' అని హిబ్రూ భాషలో అరుపులు వినిపించాయి. కాల్పులు నిలిపేయాలని కమాండర్ మరోసారి ఆదేశాలు జారీ చేశాడు. ఆ తర్వాత మూడో వ్యక్తి భవనం నుంచి బయటకు వచ్చి, సైన్యం దిశగా వచ్చే ప్రయత్నం చేశాడు. పక్కన ట్యాంక్ నుంచి చప్పుడు వస్తుండటంతో కమాండర్ ఆదేశాలు సైనికులకు వినిపించలేదు. దాంతో అక్కడున్న ఇద్దరు సైనికులు ఆ మూడో బందీపై కాల్పులు జరిపారని' ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ దర్యాప్తు తెలిపింది. ఆ ముగ్గురు బందీల ఒంటిపై చొక్కాలు లేవని, బలగాలకు దగ్గరగా వస్తున్నప్పుడు వారిలో ఒకరు తెల్ల జెండాను ఊపారని, బలగాలకు వారు సరిగా కనిపించకపోవడమే కాల్పులకు దారితీసిందని పేర్కొంది.

దక్షిణ గాజాపై దాడులు ఉధృతం

ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులను ఉధృతం చేసింది. ఇప్పటికే గాజా జనాభాలో 85 శాతం (సుమారు 23 లక్షలు) మంది నిరాశ్రయులయ్యారు. దక్షిణ గాజాపై వైమానిక, భూతల దాడులను తీవ్రతరం చేసినట్లు శుక్రవారం



ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) తెలిపింది. దీంతో నివాసాలను వీడిన వేలాది మంది పాలస్తీనియన్లు రఫా సరిహద్దుకు చేరుకున్నారని, ఈ ప్రాంతమంతా రద్దీగా మారిందని ఐక్యరాజ్యసమితి (యుఎన్) తెలిపింది.

స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 1.20కి ఇజ్రాయిల్ డమాస్కస్ సమీపంలోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులు జరిపిందని సిరియాకి చెందిన సనా న్యూస్ ఏజన్సీ తెలిపింది. డమాస్కస్ విమానాశ్రయంపై దాడి జరిగిందని బ్రిటన్‌కి చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ నివేదిక తెలిపింది. ఇటీవల దాడుల కారణంగా రెండు నెలల పాటు విమానాశ్రయంలో నిలిచిపోయిన సేవలు గురువారం తిరిగి ప్రారంభమయ్యాయని, అదే రోజు దాడి జరిగిందని పేర్కొంది. డమాస్కస్ గ్రామీణ ప్రాంతంలోని సిరియన్ ఎయిర్ డిఫెన్స్ శిబిరం, దక్షిణ ప్రావిన్స్ ఆఫ్ స్వీడియాలోని సైనిక శిబిరాలపై దాడులు జరిగినట్లు తెలిపింది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు గాయపడినట్లు ప్రకటించింది.

ఇంటర్ పరీక్షల ఫీజు గడువు 3 వరకు పొడిగింపు

(మొదటిపేజి తరువాయి)

సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 4,45,990 మంది, ఒకేషనల్‌లో 54,500 మంది కలిపి 5,00,490 మంది విద్యార్థులుంటే, 4,77,906 మంది ఫీజు చెల్లించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 4,27,712 మంది, ఒకేషనల్ విభాగంలో 49,633 మంది కలిపి మొత్తం 4,77,345 మంది విద్యార్థులకుగాను 4,43,209 మంది విద్యార్థులు ఫీజు కట్టారని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రయివేటు విద్యార్థులతో కలిపి 10,59,233 మంది విద్యార్థులుంటే, 9,77,040 మంది విద్యార్థులు ఫీజు చెల్లించారని వివరించారు. ఇంకా 82,193 మంది ఫీజు కట్టలేదని తెలిపారు. ఆ విద్యార్థులంతా ఆలస్య రుసుంతో ఫీజు చెల్లించే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

కోవిడ్‌లో రూ. 40 వేల కోట్ల స్కామ్

(మొదటిపేజి తరువాయి)

తీసుకున్న ధరతో రెండు పడకలను కొనుగోలు చేయవచ్చును. ఒక పడకకు రోజుకు రూ 20 వేల అద్దె చెల్లించారు. రూ 20 వేలతో సెలైన్ స్టాండ్లు ఉన్న రెండు మంచాలు కొనుగోలు చేయవచ్చు' అని యత్నాల్ తెలిపారు. దేశంలో కరోనా విజృంభణ సమయంలో అంటే 2019 జులై నుంచి 2021 జులై వరకూ కర్నాటక ముఖ్యమంత్రిగా యడ్యూరప్ప పదవిలో ఉన్నారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యే యత్నాల్ చేసిన ఆరోపణలపై ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. కోవిడ్ సమయంలో భారీ అవినీతి జరిగిందనడానికి యత్నాల్ వ్యాఖ్యలే రుజువులు అని అన్నారు. అలాగే, యడ్యూరప్ప ప్రభుత్వం రూ. 4 వేల కోట్ల స్కామ్‌కు పాల్పడిందని కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే ఆరోపించిన విషయాన్ని సిద్ధరామయ్య గుర్తు చేశారు.

బొగ్గు బ్లాకుల వేలంపై ఏం చేశారు?

(మొదటిపేజి తరువాయి)

పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత రాకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలనీ, కార్మికుల రక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా ఒడిశా నైని బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభించాలని చెప్పారు. వచ్చే వేసవి నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందనీ, రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాల్లో బొగ్గు బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సింగరేణి ఉపరితల భూగర్భగనులు, నూతన ప్రాజెక్టులు, సింగరేణి థర్మల్ ప్రాజెక్టు, సోలార్ ప్రాజెక్టులు, మిషనరీ వినియోగం, బొగ్గు మార్కెటింగ్, రవాణా సహా అన్ని అంశాలను అడిగి తెలుసుకున్నారు. సంస్థ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ కల్పన, కార్మిక సంక్షేమం, సీఎస్ఆర్ నిధుల కేటాయింపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అధికారులు ఆయనకు వివరించారు.తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వేలం పెట్టిన బొగ్గు బ్లాకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాన్ని నివారించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర నిర్ణయాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయనీ, వాటినీ పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. సింగరేణి విస్తరణలో భాగంగా బొగ్గు మైనింగ్‌తో పాటు ఇతర ఖనిజాన్వేషణకు రూపొందించిన ప్రణాళికలు ఏమున్నాయని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు పురోగతిని సమీక్షించారు. ఈ విషయంలో సింగరేణి ఏం చేసిందని అడిగారు. అనేక ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు చెప్పలేకపోవడంతో మంత్రి కొంత అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. గత ప్రభుత్వ నిర్ణయాలు, సాధించిన అభివృద్ధి, దాపురించిన నష్టాలనూ అడిగారు. కారుణ్య నియామకాల కోసం జరుగుతున్న మెడికల్ బోర్డు ప్రక్రియను మరింత సులభతరం ఎందుకు చేయకూడదని ప్రశ్నించారు. దీనిపై అధ్యయనం చేసి, రిపోర్టు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సింగరేణి సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్, డైరెక్టర్లు ఎన్ బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), డీ సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎన్‌వీకే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జీ వెంకటేశ్వర్‌రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) జీ ఆల్విన్, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎమ్ సురేష్‌తో పాటు వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

పేసర్ల పరేషాన్

32 ఏండ్లు. పదికిపైగా పర్యటనలు. వైట్‌బాల్ ఫార్మాట్‌లో విజయం దక్కినా.. టెస్టు సమరంలో మాత్రం సఫారీ సవాల్ అలాగే మిగిలిపోయింది. విదేశీ గడ్డపై టీమ్ ఇండియాకు గొప్ప రికార్డులు ఏమీ లేవు. ఆధునిక క్రికెట్‌లో గంగూలీ, ధోని, కోహ్లి సారథ్యంలో భారత్ అనితర సాధ్య విజయాలు సాధించింది. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్ గడ్డపై టెస్టు సిరీస్ విజయాలు అందుకుంది. కానీ దక్షిణాఫ్రికాలోనే భారత్‌కు టెస్టు సిరీస్ విజయం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలింది. గత రెండు పర్యటనల్లో ఆ విజయానికి చేరువైనా.. ఈసారి కొట్టడం ఖాయమనే భావన కనిపించింది. సెంచూరియన్ టెస్టులో భారత బ్యాటర్ల వైఫల్యం సుస్పష్టం. కానీ టెస్టు విజయాలు సాధించేందుకు పరుగుల వేట సాగించే బ్యాటర్ల కంటే.. వికెట్ల వేట సాగించే బౌలర్లే కీలకం. కీలక దక్షిణాఫ్రికా పర్యటనలో ఇప్పుడు టీమ్ ఇండియా పేసర్ల పరేషాన్ ఎదుర్కొంటుంది.



- బ్యాటింగ్ వైఫల్యం నిజమే కానీ..
- బౌలర్ల చెత్త ప్రదర్శనే ఓటమికి కారణం

సఫారీ గడ్డపై కలగానే టెస్టు సిరీస్

నవతెలంగాణ క్రీడావిభాగం

టెస్టు మ్యాచ్‌లో విజయం తేల్చేది నాణ్యమైన పేసర్లు. ఓ ఎండ్ నుంచి బౌలర్‌ను మార్చినప్పుడు..బంతి అందుకున్న కొత్త బౌలర్ సత్తా, సామర్థ్యం మ్యాచ్ ఫలితాన్ని శాసించగలదు. సహజంగానే బ్యాటర్లు కాస్త బలహీన బౌలర్‌ను టార్గెట్ చేస్తారు. నాణ్యమైన బౌలర్ నుంచి బంతి మారగానే.. చెత్త బౌలర్‌కు చుక్కలు చూపిస్తారు. ఆ ఓవర్లో అలవోకగా పరుగులు పిండుకుని.. నాణ్యమైన బౌలర్ ఓవర్లో ఒత్తిడికి గురికాకుండా ఉంటారు. భారత్, దక్షిణాఫ్రికా టెస్టులో టీమ్ ఇండియానే ఇందుకు చక్కటి ఉదహరణ.

సెంచూరియన్ టెస్టులో టీమ్ ఇండియా సీనియర్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్‌లు 69.4 ఓవర్లలో 201 పరుగులకు ఏడు వికెట్లు పడగొట్టారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేసింది. ఈ స్కోరుకు ముగ్గురు ప్రధాన బౌలర్ల ప్రదర్శన మ్యాచ్‌ను లెవల్ చేసింది. కానీ జట్టులోని మరో ఇద్దరు అనుభవం లేని పేసర్లు శార్దుల్ ఠాకూర్, ప్రసిద్ కృష్ణలు 39 ఓవర్లలోనే 194 పరుగులు సమర్పించుకున్నారు. ఇక్కడే దక్షిణాఫ్రికాకు టీమ్ ఇండియా మ్యాచ్‌ను చేజార్చుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ లైనప్ ప్రదర్శన దారుణం. కానీ బ్యాటింగ్ వైఫల్యం కంటే బౌలర్ల లయ తప్పిన బౌలింగే భారత్‌కు ఓటమిని మిగిల్చింది. పిచ్ నుంచి మంచి పేస్, బౌన్స్ లభించినా మన బౌలర్లకు పెద్దగా రాణించలేదు. దక్షిణాఫ్రికాలో గత ఐదు పర్యటనల్లో భారత్ కనీసం నాలుగు సార్లు ఓ టెస్టు మ్యాచ్‌లోనైనా విజయం సాధించగలిగింది. అందుకు ప్రధాన కారణం, నాణ్యమైన బౌలర్లు జట్టులో ఉండటమే. సఫారీ పేస్ విభాగం అదనపు బలాన్ని మన పేస్ దళం సమం చేయటంతోనే అది సాధ్యపడింది. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించటం లేదు. బ్యాటర్లపై బుమ్రా, సిరాజ్, అశ్విన్ పెంచిన ఒత్తిడిని.. శార్దుల్ ఠాకూర్, ప్రసిద్ కృష్ణలు తొలగిస్తున్నారు. ఇది సఫారీ బ్యాటర్లకు వరంగా మారింది. బ్యాటింగ్ లైనప్‌కు సైతం సెంచూరియన్ ఓటమిలో బాధ్యత ఉంటుంది. కానీ పేస్‌కు గొప్పగా సహకరించే పిచ్‌లపై అద్భుత ప్రదర్శన చేయాల్సిన బాధ్యత పేస్ విభాగానిదే. భారత పేసర్లు సెంచూరియన్‌లో ఈ అంశంలో వంద శాతం విఫలమయ్యారు.

స్వర్ణయుగం ముగిసిందా?

భారత పేస్ విభాగంలో స్వర్ణయుగం ముగిసిందా అనే అనుమానం మొదలైంది. మహ్మద్ షమి, ఇషాంత్ శర్మ, ఉమేశ్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రాలతో కూడిన పేస్ దళం టెస్టుల్లో భారత్‌కు అసమాన విజయాలు అందించింది. 2018-2021 సమయంలో భారత పేస్ విభాగం వరల్డ్ నం.1 పేస్ బృందంగా కితాబు అందుకుంది. ఈ నలుగురు పేసర్లలో మహ్మద్ సిరాజ్ మినహా ఎవరూ బీసీసీఐ వ్యవస్థ నుంచి తయారైన పేసర్ కాదు. ఓ పేసర్‌ను రాష్ట్ర క్రికెట్ సంఘం పట్టించుకోలేదు. మహ్మద్ షమి ఆసీస్‌తో ఆరంగ్రేట సిరీస్‌లోనే ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నారు. ఉమేశ్ యాదవ్ 100 వికెట్లు కూల్చినా.. చెత్త సగటు సాధించిన పేసర్‌గా విమర్శలు ఎదుర్కొన్నాడు. మహ్మద్ సిరాజ్ ప్రతిభను గుర్తించిన బోర్డు.. అతడిని రంజీ ట్రోఫీ, దేశవాళీ టోర్నీలు సహా భారత్-ఏ తరఫున ఆడించింది. సిరాజ్ అంశంలోనే బీసీసీఐ వ్యవస్థలు కలిసి పని చేశాయి. బుమ్రా సహజసిద్ధ ప్రతిభావంతుడు. ఒక్కసారి వెలుగులోకి వచ్చాక.. అతడు వెనుదిరగాల్సిన అవసరం రాలేదు. షమి, ఉమేశ్, ఇషాంత్‌లు కఠోర సాధనతో ప్రపంచ శ్రేణి హోదా దక్కించుకున్నారు. ఈ నలుగురు పేసర్లు ఏకకాలంలో సూపర్ ఫామ్‌లో ఉండటం అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లికి వరంగా మారింది. స్పిన్నర్లు జడేజా, అశ్విన్‌లు సైతం జట్టులో ఉన్నారు. దీంతో ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెరుగుతూనే ఉండేది. ఫలితంగా క్రమం తప్పకుండా వికెట్ల జాతర సాగేది. ఇషాంత్, ఉమేశ్ జాతీయ జట్టుకు దూరం కాగా.. షమి గాయంతో సఫారీ సిరీస్‌కు దూరమయ్యాడు. బుమ్రా, సిరాజ్ ఫామ్‌లో ఉన్నప్పటికీ.. మరో ఎండ్ నుంచి సహకారం దక్కటం లేదు. దీంతో భారత పేస్ దళం స్వర్ణ యుగం ముగిసిందనే వాదన వినిపిస్తోంది.



గతి తప్పిన మేనేజ్‌మెంట్!

కరోనా మహమ్మారితో బీసీసీఐ టాలెంట్ మేనేజ్‌మెంట్ గతి తప్పింది. బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో గాయాలకు గురైన క్రికెటర్లకు రిహాబిలిటేషన్ సెంటర్ సేవలు అందిస్తున్నారు. కానీ ప్రతిభావంతులైన దేశవాళీ క్రికెటర్లకు ప్రతిభకు సాన పట్టడం లేదు. ఈ సమయంలో భారత్-ఏ విదేశీ పర్యటనలు సైతం తగ్గిపోయాయి. ఆ ప్రతికూల ప్రభావం ఇప్పుడు సఫారీ సిరీస్‌లో కనిపిస్తుంది. ప్రసిద్ కృష్ణ అరంగ్రేట మ్యాచ్‌లో తేలిపోయాడు. తొలి టెస్టులో మెరవాలని లేదు. కానీ కనీస ప్రభావం చూపకపోవటం ఆలోచించాల్సిన విషయమే. ఇక శార్దుల్ ఠాకూర్ గత ఐదు టెస్టులో ఏకంగా 56 స్ట్రయిక్ రేట్‌తో కొనసాగుతున్నాడు. పేస్‌కు అనుకూలమైన పిచ్‌లపై ఠాకూర్ సగటున పది ఓవర్లకు ఓ వికెట్ పడగొడుతున్నాడు. ప్రసిద్ కృష్ణ ఫస్ట్ క్లాస్ అనుభవం సైతం అంతంతే. ఇక తొలి టెస్టులో రెండో రోజు లంచ్ విరామం అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ వ్యూహాలు సైతం విమర్శలకు అవకాశం కల్పించాయి. పసలేని బంతులు సంధిస్తున్న ప్రసిద్, శార్దుల్‌లకు రోహిత్ బంతి అందించాడు. ఓ వైపు పరుగుల వరద పారుతుండగా.. మరో ఎండ్‌లో వికెట్ల వేట సాగించినా ఫలితం లేకుండా పోయింది.

ముందుంది కఠిన పరీక్ష

న్యూఇయర్‌లో కేప్‌టౌన్ టెస్టు తర్వాత భారత్ స్వదేశంలో మరో సవాల్‌కు సిద్ధం కానుంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టులు ఆడనుంది. భారత్‌లో స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలు వికెట్ల వేట చూసుకుంటారు. అయినా, పేస్ విభాగం కాస్తో కూస్తో బలంగానే ఉండాలి. మహ్మద్ షమి ఫిట్‌నెస్ సాధిస్తే పెద్ద సమస్య ఉండదు. బుమ్రా, సిరాజ్, షమి త్రయం అదరగొడుతుంది. కానీ పేస్ విభాగంలో తరం మార్పిడిలో ఉన్న టీమ్ ఇండియా.. ప్రత్యామ్నాయాలను సైతం వెతుక్కోవాల్సి ఉంది. అందుబాటులో ఉన్న బ్యాకప్ పేసర్లకు భారత్-ఏ సిరీస్ తరఫున ఎక్కువగా అవకాశాలు ఇవ్వాలి. భారత సీనియర్ జట్టు నెట్స్‌లో తరచుగా బంతులు వేసేందుకు ఏర్పాట్లు చేయాలి. ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా టెస్టు క్రికెట్‌లో బంతి అందిస్తే.. సెంచూరియన్ ఫలితాలే పునరావృతం అవుతాయి.

సిరీస్ ఆసీస్ వశం

- రెండో టెస్టులో పాక్ ఓటమి



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియాలో పాకిస్థాన్ పర్యటనకు 28 సంవత్సరాలు. ఒక్క డ్రా లేదు, ఒక్క విజయం లేదు. వరుసగా 16 టెస్టుల్లో పరాజయాలు. ఇదీ పాక్ జట్టుకు కంగారూ గడ్డపై ఎదురైన ట్రాక్ రికార్డు. తాజాగా ఆసీస్‌తో మెల్‌బోర్న్ టెస్టులో పాకిస్థాన్ ఓటమి చెందింది. నాలుగు రోజుల్లోనే ముగిసిన టెస్టులో ఆస్ట్రేలియా 79 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. 317 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 67.2 ఓవర్లలోనే 237 పరుగులు చేసింది. షాన్ మసూద్ (60, 71 బంతుల్లో 7 ఫోర్లు), ఆఘా సల్మాన్ (50, 70 బంతుల్లో 6 ఫోర్లు), బాబర్ ఆజామ్ (41, 79 బంతుల్లో 4 ఫోర్లు) మెరిసినా.. ఆసీస్ పేసర్ల ధాటికి పాక్ నిలువలేదు. కెప్టెన్ పాట్ కమిన్స్ (5/49) ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగగా.. మిచెల్ స్టార్క్ (4/55) నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (4), ఇమామ్ ఉల్ హాక్ (12) విఫలమైనా.. మిడిల్ ఆర్డర్‌లో మసూద్, బాబర్, షకీల్ (24), మహ్మద్ రిజ్వాన్ (35)లు మెరిశారు. కానీ ఆ తర్వాత లోయర్ ఆర్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఆమర్ జమల్ (0), అఫ్రీది (0), హమ్జా (0)లు చేతులెత్తేశారు. దీంతో పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 237 పరుగులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా వరుస ఇన్నింగ్స్‌ల్లో 318, 262 పరుగులు చేయగా.. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 264 పరుగులే చేసింది. మూడు మ్యాచుల టెస్టు సిరీస్‌లో ఆసీస్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. పది వికెట్ల ప్రదర్శన చేసిన పాట్ కమిన్స్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు సాధించాడు. ఆసీస్, పాక్ మూడో.. డెవిడ్ వార్నర్ వీడ్కోలు టెస్టు జనవరి 3 నుంచి సిడ్నీలో ఆరంభం కానుంది.

టెస్టు జట్టులోకి అవేశ్ ఖాన్

- మహ్మద్ షమి స్థానంలో ఎంపిక



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికాతో రెండో టెస్టుకు యువ పేసర్ అవేశ్ ఖాన్ ఎంపికయ్యాడు. సీనియర్ పేసర్ మహ్మద్ షమి గాయంతో సఫారీ పర్యటనకు దూరం కాగా.. అతడి స్థానంలో అవేశ్ ఖాన్‌ను జట్టులోకి తీసుకుంటూ సీనియర్ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. భారత్-ఏ జట్టు తరఫున సఫారీ టూర్‌లో ఉన్న అవేశ్ ఖాన్ నాలుగు రోజుల మ్యాచ్‌లో ఇప్పటికే ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టెస్టు జనవరి 2 నుంచి కేప్‌టౌన్‌లో ఆరంభం కానుంది.

ఆ ఇద్దరు కావాలి : రెండో టెస్టులో టీమ్ ఇండియా తుది జట్టులో రెండు మార్పులను సూచించారు సునీల్ గవాస్కర్. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, పేసర్ ముకేశ్ కుమార్‌లను జట్టులోకి తీసుకోవాలని సన్నీ ఓ టెలివిజన్ షోలో తెలిపాడు. రోహిత్‌సేన అంతర్గత ప్రాక్టీస్ మ్యాచులతో ఉపయోగం లేదని, దానికంటే ఇంట్లో విశ్రాంతి తీసుకుని నుంచి నేరుగా మ్యాచ్ బరిలోకి దిగటం మేలని వ్యాఖ్యానించారు.

నవచిత్రం

భావోద్వేగభరితంగా బుజ్జికొండవే..




సారా, శ్రద్ధా శ్రీనాథ్, వెంకటేష్

వెంకటేష్ నటిస్తున్న తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఊహించని థ్రిల్స్‌తోపాటు ఇంటెన్స్ యాక్షన్, మంచి భావోద్వేగాలను కూడా ఉన్నాయి. తండ్రీకూతుళ్ల బంధం సినిమాకు మెయిన్ ఎసెట్.

ఇటీవల విడుదలైన రెండవ సింగిల్ హీరో కుటుంబంలోని ఆనందాన్ని చూపించింది. తాజాగా విడుదలైన మూడో సింగిల్ 'బుజ్జి కొండవే' తండ్రీకూతుళ్ల అనుబంధానికి సంబంధించిన మరో షేడ్ ప్రజెంట్ చేస్తోంది. ఈ సిస్యువేషన్‌కి తగినట్లు సంతోష్ నారాయణన్ అద్భుతమైన ట్యూన్‌ని అందించారు. రామజోగయ్య శాస్త్రి తన అద్భుతమైన లిరిక్స్ సన్నివేశాన్ని మనసుని హత్తుకునేలా చెప్పారు. ఎస్పీ చరణ్ తన మ్యాజికల్ వాయిస్‌తో భావోద్వేగాలకు మరింత లోతును జోడించారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13 ఈ సినిమా అన్ని దక్షిణ భారతీయ భాషలతోపాటు హిందీలోనూ విడుదల కానుంది.

నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రానికి సహ నిర్మాత: కిషోర్ తాళ్లూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం.

సందేశమూ ఉన్న సినిమా



ఆకాష్

సింగర్ సునీత తనయుడు ఆకాష్ 'సర్కారు నౌకరి' సినిమాతో హీరోగా పరిచయవుతున్నారు. భావన హీరోయిన్. ఈ చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న థియేటర్స్‌లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ శుక్రవారం మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాల సమాహారం..

'నాకు యాక్టింగ్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. చిరంజీవి సినిమాలు ఎక్కువగా చూస్తుండేవాడిని. అలాగే డ్యాన్స్ క్లాసులకు వెళ్లాను. ఉత్తేజ్ మయూఖ ఇన్ స్టిట్యూట్‌లో రెండున్నర నెలలు యాక్టింగ్ కోర్సు చేశాను. నాకు, అమ్మకు కలిపి దర్శకుడు శేఖర్ ఈ కథ చెప్పారు. కథ వినగానే నాకు బాగా నచ్చింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు కండోమ్స్ వాడకం, ఎయిడ్స్ మీద అవగాహన కల్పించే క్రమంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఎలాంటి సంఘర్షణ ఎదుర్కొన్నాడు?, తన లక్ష్యాన్ని ఎలా చేరుకున్నాడు?, ఇందుకు అతనిలో ఉన్న మరో బలమైన కారణం ఏంటి అనేది ఈ సినిమా కథాంశం. ఈ కథలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్, మెసేజ్ అన్నీ ఉన్నాయి. అలాగే నా క్యారెక్టర్‌లో ఉద్యోగ ధర్మం, ప్రజల్ని చైతన్య చేయాలనే లక్ష్యం ఉంటాయి. అదే టైమ్‌లో నా ఉద్యోగం పట్ల నా మిత్రులు, నా భార్య ఎలా రియాక్ట్ అయ్యారు అనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మన సొసైటీలో ఒక టైమ్‌లో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్‌కి ఫిక్షన్ కలిపి ఈ సినిమా చేశాం. ఇందులో నా క్యారెక్టర్‌లో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. దర్శకేంద్రుడి చేతుల మీదుగా నేను హీరోగా లాంచ్ అవడాన్ని నా లైఫ్ లో మర్చిపోలేను. టీజర్ లాంచ్‌లో అమ్మ కన్నీళ్లు పెట్టుకుంది. నేను రాఘవేంద్రరావు, తనికెళ్ల భరణి లాంటి పెద్ద వాళ్లతో కలిసి పనిచేస్తున్నాను అనే ఫీలింగ్ అమ్మకు, నాకు ఎంతో గర్వంగా అనిపించింది. నటుడిగా నిరూపించుకోవాలని ఉంది. ఇకపై కమర్షియల్ సినిమాల్లోనూ నటించాలని ఉంది'.

ఫ్యాన్స్‌కి సంక్రాంతి గిఫ్ట్



ప్రభాస్

రాబోయే సంక్రాంతి ప్రభాస్ ఫ్యాన్స్‌కు రెట్టింపు సంతోషాన్ని తీసుకు రాబోతోంది. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఫస్ట్ లుక్, టైటిల్‌ను సంక్రాంతి పండుగ సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.

ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటిదాకా చూడని ఒక కొత్త లుక్‌లో, క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. ప్రభాస్‌తో చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించి నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్డేట్‌ను షేర్ చేసింది. డైనోసార్ డార్లింగ్‌గా ఎలా మారాడో తెలుసుకునేందుకు రెడీగా ఉండండి. సంక్రాంతి కానుకగా టైటిల్, ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేస్తున్నాం అంటూ ఈ సంస్థ ట్వీట్ చేసింది. 'భలే భలే మగాడివోయ్, మహానుభావుడు, ప్రతి రోజు పండగే' వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చిన డైరెక్టర్ మారుతి ప్రభాస్‌ను సరికొత్తగా సిల్వర్ స్క్రీన్ పై ప్రెజెంట్ చేస్తాడనే నమ్మకం ప్రతి ఒక్కరిలోనూ ఉంది. పైగా ఇటీవల రిలీజైన 'సలార్' దేశ వ్యాప్తంగా సంచలన విజయం సాధించింది. రికార్డ్ స్థాయి కలెక్షన్లతో దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందనే దీమాని చిత్ర బృందం వ్యక్తం చేస్తోంది.

ఈ సినిమాను టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే రైట్



కౌశల్, లీషా ఎక్లైర్స్

మణి దీప్ ఎంటర్టైన్మెంట్ పతాకం పై కౌశల్ మంద, లీషా ఎక్లైర్స్ హీరో, హీరోయిన్లుగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'రైట్'. మలయాళంలో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో విడుదలై విజయవంతమైన 'మెమోరీస్' చిత్రాన్ని తెలుగులో నిర్మాతలు లుకలాపు మధు, మహంకాళి దివాకర్ సంయుక్తంగా రీమేక్ చేశారు. నేడు (శుక్రవారం) ఈ సినిమా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్, ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర బృందం నిర్వహించింది.

ముఖ్య అతిథిగా హాజరైన మంచు మనోజ్ మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా తప్పకుండా హిట్ కొడుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'రీమేక్ రైట్స్ తీసుకున్న తరువాత మొదటి సిట్టింగ్‌లోనే ఈ సినిమా నాతోనే చేస్తానని దర్శకులు శంకర్ చెప్పారు. కరోనా సమయంలో ఎన్నో ఒడిదుడుకులను దాటుకుని షూటింగ్ పూర్తి చేశాం. ప్రతీ ఒక్కరికీ ఈ సినిమా నచ్చుతుంది' అని కౌశల్ అన్నారు. 'ఈ కథకు కౌశల్ మాత్రమే సరిపోతారని ఎంచుకున్నాం. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా కథను మరింత ఆసక్తికరంగా తయారు చేసి, పూర్తి చేశామని నిర్మాతలు మహంకాళీ దివాకర్, మధు తెలిపారు. 'అన్ని వర్గాల ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే చిత్రమిది. కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని దర్శకుడు శంకర్ అన్నారు.

కొత్త ఎలిమెంట్‌తో ప్లాంట్ మ్యాన్



చంద్రశేఖర్, సోనాలి పాణిగ్రాహి

ఇటీవలి కాలంలో కుటుంబ కథా చిత్రాలు, కామెడీ ఎంటర్‌టైనర్స్ కరువై పోయాయి. ఆ లోటును భర్తీ చేస్తూ 'ప్లాంట్ మ్యాన్' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోంది.

'కాలింగ్ బెల్, రాక్షసి' వంటి హర్రర్ మూవీస్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్ ఇప్పుడు నిర్మాతగా డి.ఎం.యూనివర్సల్ స్టూడియోస్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి కొత్త దర్శకులకు అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో కె.సంతోష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకి పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణ చేశారు.

తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ పొందింది. జనవరి 5న ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ, 'సినిమా చాలా బాగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసి ఎంజాయ్ చేసే విధంగా సినిమా ఉంటుంది. ఇప్పటివరకు ఏ సినిమాలో కనిపించని ఓ కొత్త ఎలిమెంట్ ఈ సినిమాలో ఉంది. అది సినిమా చూస్తేనే తెలుస్తుంది. జనవరి 5న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా విజయం సాధించి, అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

చంద్రశేఖర్, సోనాలి పాణిగ్రాహి, అశోక్ వర్ధన్, యాదం రాజు, అప్పారావు, బేబీ ప్రేక్షిత, అక్కం బాలరాజు, చలపతిరావు, తడివేలు, బాలరాజ్, లక్ష్మీకిరణ్, శేఖర్, వీరభద్రం, శ్రీకుమారి, మురళీకృష్ణ, వాణిశ్రీ, బిందు, సరస్వతి, జగపతి నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: వినోద్ యాజమాన్య, సంగీతం: ఆనంద బాలాజీ, ఎడిటింగ్: ఎస్.కె.చలం, మాటలు: సాయికృష్ణ వెలిశెట్టి, పన్నారాయల్, పాటలు: ఈశ్వర్ హేమకాంత్, సింగర్స్: కుమార వాగ్దేవి, రోహిత్ శ్రీనివాసన్.

14 డేస్ లవ్ రిలీజ్‌కి రెడీ



మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని

హరిబాబు దాసరి నిర్మాతగా, అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో సుప్రియ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగరాజు బోడెం దర్శకత్వంలో రూపొందిన యూత్ ఫుల్, కుటుంబ కథా చిత్రం '14 డేస్ లవ్'. మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో రాజా రవీంద్ర, సనా సునూర్, అంజలి ఐడ్రీమ్, రాజా శ్రీధర్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. కుటుంబ విలువల్ని కాపాడే ప్రయత్నంలో ఓ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి?, వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అనే కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువలున్న ఈ చిత్రం జనవరి 5న విడుదలకు సిద్ధంగా ఉంది అని చిత్ర బృందం తెలిపింది.

సింగిల్ క్యారెక్టర్.. సింగిల్ షాట్



హన్సిక

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్స దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం '105 మినిట్స్'. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ పతాకాలపై బొమ్మ కె శివ నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్ర మోషన్ పోస్టర్ దర్శకుడు అజయ్ భూపతి రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలో కూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సిఫైడ్ లుక్‌తో కనిపిస్తుంది. శ్యాం సి యస్ సంగీతాన్ని అందించారు. రిలీజ్ అయిన మోషన్ పోస్టర్ మూవీ పైన అంచనాలను పెంచేస్తోంది. హీరోయిన్ ఓరియంటెడ్ రోల్ అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయడం హన్సికకి ఇదే మొదటిసారి.

మాంక్, పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఈ సినిమా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.